ఆంధ్రజ్యోతి

పేజీలు: 16 + 20 | సంపుటి: 58 | సంచిక: 265 | వెల: రూ. 5.00



మంగళవారం | 9-1-2018

శ్రీహేవళంబినామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంతరుతువు, పుష్యమాసం, బహుళపక్షం; తిథి: అష్టమి సా. 4.15 వరకు తదుపరి నవమి; నక్షత్రం: చిత్త తె. 3.05 వరకు తదుపరి స్వాతి; వర్జ్యం: ఉ. 10.13-11.54; దుర్ముహూర్తం: ఉ. 9.04-9.48, రా. 10.09-11.00; అమృతఘడియలు: రా. 8.19-10.01; రాహుకాలం: మ. 3.00-4.30; సూర్యోదయం: 6.52; సూర్యాస్తమయం: 5.54 | విజయవాడ సిటీ

Vijayawada | Hyderabad | Mahaboobnagar | Visakhapatnam | Tirupathi | Anantapur | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Kakinada | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad | Bangalore and Chennai

ప్రవాస

నేడు ప్రవాస భారతీయుల దినోత్సవం

అమ్మ కడుపులోంచి బిడ్డ పేగు బంధం తెంచుకుని బయటికొచ్చినంత మాత్రాన తల్లీబిడ్డల అనుబంధం తెగిపోదు! మాతృభూమిని వీడినా.. పుట్టిన గడ్డతో ప్రవాసులకు ఉండే అనుబంధమూ అంతే! అలాంటి అనుబంధాలు, ప్రవాసులకు సంబంధించిన ఆసక్తికర కథనాలతో నేటి నుంచి ప్రతి మంగళవారం 'ప్రవాస' పేజీ 'ఆంధ్రజ్యోతి' పాఠకులకు ప్రత్యేకం.

(ప్రతి మంగళవారం ఇస్తున్న 'అనేక' ఇకపై బుధవారం వస్తుంది.)



ఈపీఎస్ కనీస పెన్షన్ 7,500?

- తక్షణం రూ.5,000కు పెంపు!
- సూత్రప్రాయంగా కేంద్రం ఓకే
- 60 లక్షల మందికి ప్రయోజనం
- పోగుపడ్డ సొమ్ము 3 లక్షల కోట్లు
- ప్రస్తుత కనీస పింఛను 1,000

న్యూఢిల్లీ, జనవరి 8: ప్రభుత్వరంగ సంస్థల్లో, ప్రైవేటు కంపెనీల్లో జీవితకాలం శ్రమించి జీవిత చరమాంకానికి చేరుకున్న వృద్ధులకు గొప్ప శుభ వార్త. ఉద్యోగుల పెన్షన్ పథకం(ఈపీఎస్-1995) పథకం కింద కనీస పెన్షన్‌ను నెలకు రూ.7,500కు పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం సుముఖంగా ఉంది. నిర్ణయం తీసుకొనే వరకూ తాత్కాలిక ఉపశమనం కింద కనీస పెన్షన్‌ను రూ.5,000 చేయాలని యోచిస్తోంది. ఈ మేరకు కార్మిక శాఖ నుంచి హామీ వచ్చిందని అఖిల భారత ఈపీఎస్-95 పెన్షనర్ల సంఘర్షణ సమితి వెల్లడించింది. ప్రస్తుతం ఈపీఎస్-95 పథకం కింద నమోదైన రిటైర్డ్

మిగతా 16వ పేజీలో...

భారత ఆర్థిక వ్యవస్థ ఆందోళనకరం

- వినియోగదార్ల విశ్వాసం పడిపోయింది
- నల్లధనం ఎంత వచ్చిందో తెలియదు
- ఆశించిన ఫలితాలివ్వని మేకిన్ ఇండియా
- న్యూయార్క్ టైమ్స్ కథనం

12



10

అడ్డంకులు తొలిగాయి

'పద్మావతి'కి సెన్సార్ ఓకే

'గే' సెక్షన్‌పై పునరాలోచన

- 377 ను విస్తృత ధర్మాసనానికి నివేదించిన సుప్రీంకోర్టు
- హోమోలకు కూడా సమానత్వపు హక్కుంది
- వారు భయంతో జీవించరాదన్న సీజే

16

క్యాట్‌లో రాణించిన మహిళలు

టాప్-20లో ఇద్దరికి చోటు



2

రాజధానికి రుణం ఇవ్వొద్దు!

- భూసేకరణతో ప్రజలు నష్టపోయారు
- ప్రపంచ బ్యాంకుకు కెనడా ఎన్జీవో ఫిర్యాదు
- అభ్యంతరాలు ఉంటే మరో సంస్థ నుంచి రుణం
- వరల్డ్ బ్యాంకుతో కేంద్రం

ఎన్నాళ్లీ షాకులు?

కరెంటు చార్జీలు ఎందుకు తగ్గించరు?

- విద్యుత్ రంగంలో గణనీయ మార్పులు
- తెలుగు రాష్ట్రాల్లో మిగులు 'వెలుగులు'
- ఉత్పత్తి సంస్థల మధ్య పోటా పోటీ
- సగానికి పడిపోయిన కొనుగోలు ధర
- సౌర, పవన విద్యుత్ మరింత చౌక
- పెరిగిన బిల్లు వసూళ్లు, తగ్గిన నష్టాలు
- వినియోగదారులపై మాత్రం తగ్గని భారం

కరెంటు లెక్కలు-1



"ఖర్చు ఎంతైనా ఫర్వాలేదు! దుర్భిణీ వేసి వెతకండి! కరెంటు ఎక్కడున్నా కొనండి!" అంటూ యూనిట్ విద్యుత్తును 12 రూపాయల వరకూ కొన్న రోజులవి!

...'అబ్బా ఉక్కపోత' అంటూ అల్లల్లాడుతూ... కరెంటు రాకకోసం పల్లెలన్నీ కళ్లు కాయలు కాసేలా చూసిన చీకటి రోజులవి!

...కళ్లముందే పంటలు ఎండి పోతున్నా... బోర్లలో నీళ్లు నిండుగానే ఉన్నా... కరెంటులేక మోటార్లు తిరగని కరువు రోజులవి!

...'మీకు కరెంటు ఇవ్వలేం. వారానికి మూడు రోజులు తలుపులు మూసేయండి' అంటూ చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు 'పవర్ హాలిడే' ప్రకటించడంతో వాటి యజమానులు, కార్మికులు అలమటించిన ఆకలి రోజులవి!

...ఆ చీకట్లు, ఆకళ్లు, ఎదురుచూపులన్నీ పోయాయి! ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల్లో మిగులు వెలుగుల పూలు పూస్తున్నాయి! థర్మల్ మాత్రమే కాదు.. సౌర విద్యుత్, పవన విద్యుత్ వంటి సంప్రదాయేతర 'శక్తులూ' దీవిస్తున్నాయి. కరెంటు కారుచౌకగా మారింది. కానీ... కరెంటు చార్జీలు మాత్రం తగ్గడంలేదు. వినియోగదారులకు ఊరట దక్కడంలేదు! 'మిగులు' ఆనందం విద్యుత్ సంస్థలకేనా? సామాన్యులకు లేదా? ఎందుకిలా జరుగుతోంది? కరెంటు లెక్కలను విప్పి చెప్పే ప్రత్యేక కథనాలు... నేటి నుంచి!

5

మిగులు అంటూ.. కొంటున్నారెందుకు?

- ఉన్న విద్యుత్‌ను తక్కువ ధరకు అమ్మి బయట నుంచి అధిక ధరకు కొంటారా?
- పరిమితికి మించి సంప్రదాయేతరంగా సేకరణ
- మీ తీరు వల్ల రూ.400 కోట్ల నష్టం
- గ్రిడ్‌పైనా పెను ప్రభావం
- విద్యుత్ సంస్థలను నిలదీసిన ఏపీఈఆర్‌సీ

5

భారం వేయట్లేదు



- రెండేళ్లు చార్జీలు పెంచలేదు
- విద్యుత్ చార్జీలు తగ్గొచ్చు
- ముఖ్యమంత్రి హామీ నెరవేరుతుందని ఆశిద్దాం
- ప్రజాభిప్రాయాన్ని మీడియా వెల్లడించాలి
- ఏపీఈఆర్‌సీ చైర్మన్ జస్టిస్ భవానీ ప్రసాద్
- విద్యుత్ సౌధలో ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి సమావేశం



బాబు ఆలోచనలు భేష్

- వ్యవసాయానికి సాంకేతికత జోడిద్దాం
- ఏపీలో 85 శాతం మందికి బీమా భేష్
- అభివృద్ధిలో ప్రపంచానికే ఆదర్శమవనున్న ఆంధ్రప్రదేశ్!
- సీఎం చంద్రబాబుకు బిల్‌గేట్స్ లేఖ

అమరావతి, జనవరి 8 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయం-పౌష్టికాహారం, ఆరోగ్య అంశాలను సమ్మిళితం చేసి ప్రణాళిక రూపొందించాలన్న ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన భేష్ అని మైక్రోసాఫ్ట్ సంస్థ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ కితాబిచ్చారు. నవంబరులో విశాఖపట్నంలో నిర్వహించిన అగ్రిటెక్ సమ్మిట్-2017కు హాజరైన గేట్స్.. అమెరికా వెళ్లాక చంద్రబాబుకు ఒక లేఖ రాశారు. ఏపీలో 85శాతం మందికి ఆరోగ్య బీమా కవరేజి ఉండటం ప్రశంసనీయమని కొనియాడారు. వ్యవసాయ రంగానికి సాంకేతికత జోడించడం, భూసార పరీక్షల మ్యాపింగ్, విలువ జోడింపు చెయిన్ల ఏర్పాటు తదితర అంశాలపై కలిసి పనిచేద్దామని ఆ లేఖలో పేర్కొన్నారు. ప్రపంచంలో ఉన్న అత్యుత్తమ విధానాలను ఏపీకి అందించేందుకు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధిలో ఏపీ మిగతా ప్రపంచానికి ఆదర్శంగా ఉండేలా రూపుదిద్దుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



సోమవారం పోలవరం ప్రాజెక్టు వద్ద ఎగువ కాఫర్ డ్యాం జెట్ గ్రౌటింగ్ పనులను ప్రారంభిస్తున్న సీఎం చంద్రబాబు

త్వరలో చార్జీలు తగ్గిస్తాం

- మలి విడత విద్యుత్ సంస్కరణలు చేపడతాం
- వ్యవసాయ యాంత్రీకరణకు మరో 10% రాయితీ
- తల్లిదండ్రులతో పిల్లలు కలిసి ఉండాలి
- ఉమ్మడి కుటుంబాలకు అదనపు ప్రోత్సాహకాలు
- పశ్చిమ గోదావరి జిల్లా జన్మభూమిలో సీఎం
- జన్మభూమికి హాజరైన ఎన్‌ఆర్‌ఐ మహిళలు

తాడేపల్లిగూడెం, జనవరి 8 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో మలివిడత విద్యుత్ సంస్కరణలు ప్రారంభించి, రాబోయే రోజుల్లో విద్యుత్ చార్జీలు తగ్గించనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. కాంగ్రెస్ పదేళ్ల పాలనలో విద్యుత్తు రంగంతోపాటు వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని విమర్శించారు. సంక్షోభంలో

మిగతా 5వ పేజీలో...

పోల'వరం' సాకారం!

- అడ్డంకులు తొలగుతున్నాయి
- శరవేగంగా పనులు పూర్తి చేస్తాం
- నిధుల కొరత రాదని ఆశిస్తున్నాం
- ప్రాజెక్టులకు 50 వేల కోట్లు ఖర్చు
- వాటిని జూన్‌కి పూర్తి చేస్తాం: సీఎం

14

'సెట్' అయ్యాయి..!



'సెట్స్' షెడ్యూల్‌ను విడుదల చేస్తున్న మంత్రి గంటా

ఏప్రిల్ 22 నుంచి ఏపీ ఎంసెట్


- మెడికల్ స్ట్రీమ్ ప్రవేశపరీక్ష 26న.. మళ్లీ జేఎన్‌టీయూ-కేదే బాధ్యత
- ఏప్రిల్ 19న ఎడ్‌సెట్, లాసెట్.. మే 2న ఐసెట్, 3న ఈసెట్, 4న పీఈసెట్
- మే 10-12 తేదీల్లో పీజీఈసెట్.. అన్ని పరీక్షలూ ఆన్‌లైన్‌లోనే: గంటా

2











ప్రత్యంగిరా కాళి.. అధర్వణ భద్రకాళి



కాళీదేవి ధరించిన రూపాలలో 'ప్రత్యంగిరా భద్రకాళి' రూపం ప్రసిద్ధమైనది. సింహముఖంతో ప్రకాశించే కాళీ స్వరూపమే 'ప్రత్యంగిరా కాళి'. సహజంగా కాళీదేవి స్త్రీ శక్తి స్వరూపిణిగా మానవ ముఖంతో, నాలుకను బయటకు చాచి ఉంటుంది. అలాగే.. ఆ తల్లి స్త్రీ శరీరంతో, ఇతర జంతువుల ముఖములతో అనేక రూపాలను ధరించినట్లుగా కాళీపటలంలో, కాళీ తంత్ర గ్రంథాలలో కనిపిస్తున్నది. పులిముఖంతో వ్యాఘ్రముఖిగా, ఏనుగు ముఖంతో గజముఖిగా, పిల్లిముఖంతో బిడాలముఖిగా, వరాహాముఖంతో వరాహాముఖిగా, గుర్రపుముఖంతో అశ్వముఖిగా సింహముఖంతో సింహముఖిగా మొదలైన అనేక రూపాలను ధరించింది. విశేషించి సింహముఖం కలిగిన కాళీదేవిని ప్రత్యంగిరా కాళిగా వర్ణించారు. ప్రత్యంగిరా తంత్రంలో ఆమెను అధర్వణ భద్రకాళి అని అన్నారు. ప్రత్యంగిరాదేవిని ఆరాధించడం అత్యంత ప్రాచీన కాలం నుండి వస్తున్నది. ఆ తల్లి ఆరాధనతో ఎటువంటి బాధలు, కష్టాలు అయినా తొలగిపోతాయి. శత్రుబాధను నివారించడం మాత్రమే కాక ఎంతటి వంశానుగత శాపాలను అయినా సరే పోగొడుతుంది. ప్రత్యంగిరా భద్రకాళి ఆరాధన దక్షిణ దేశంలో.. ప్రత్యేకించి తమిళనాడులో ప్రసిద్ధి. ఈ దేవతకు మంగళవారం రాహుకాలంలో విశేష పూజలు, అభిషేకాలు చేసే ఆచారం కనిపిస్తున్నది. అమావాస్య వేళ పూజిస్తే మరింత శీఘ్రంగా అనుగ్రహిస్తుందని ప్రజల విశ్వాసం.

-మాతా రమ్యానందభారతి

Paramjyothi పరంజ్యోతి

విశాఖలో 'స్కిల్' వర్సిటీ

- ఉపాధ్యాయ విద్య సహా 4 వర్సిటీల ఏర్పాటు
- 100 డిగ్రీ కాలేజీల్లో నాలుగేళ్ల బీఈడీ ప్రోగ్రామ్: మంత్రి గంటా

అమరావతి, జనవరి 8(ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం విశాఖలో నడుస్తున్న స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీగా మలిచేందుకు కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ ఆమోదం తెలిపినట్టు రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు దీనికి సంబంధించి మార్గదర్శకాలను రూపొందించాల్సిందిగా ఉన్నత విద్యా మండలిని ఆదేశించామన్నారు. ప్రస్తుతం జిల్లాల్లో, విశ్వవిద్యాలయాల్లో ఉన్న స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు అన్నీ ఈ వర్సిటీ అధీనంలో పనిచేస్తాయన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయ విద్యలో నాణ్యతా ప్రమాణాలు పెంచేందుకు నాలుగేళ్ల సమీకృత బీఈడీ ప్రోగ్రామ్‌ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. 2018-19 విద్యా సంవత్సరం నుంచి తరగతులు మొదలవుతాయన్నారు. నాక్ ఏ గ్రేడ్ ఉన్న కాలేజీలు 100 ఉన్నాయని, వీటికే ప్రోగ్రామ్ నిర్వహించేందుకు అనుమతిస్తామని చెప్పారు.

14 వర్సిటీల్లో 1385 అధ్యాపక పోస్టుల భర్తీ

అమరావతి, జనవరి 8 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని 14 విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 1385 అధ్యాపక పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని ఆయా యూనివర్సిటీలను ఆదేశించామని మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. అవి నోటిఫికేషన్లు జారీచేశాయని చెప్పారు. 100 ప్రొఫెసర్ , 175 అసోసియేట్ ప్రొఫెసర్, 1110 అసిస్టెంట్ ప్రొఫెసర్.. మొత్తం 1385 పోస్టులను భర్తీ చేస్తామని చెప్పారు.

వ.సం.	యూనివర్సిటీ	ప్రొఫెసర్స్	అసోసియేట్ ప్రొఫెసర్స్	అసిస్టెంట్ ప్రొఫెసర్స్	మొత్తం
1	ఆంధ్రా	22	28	341	391
2	శ్రీ వెంకటేశ్వర	10	17	174	201
3	ఆచార్య నాగార్జున	13	4	80	97
4	శ్రీ కష్ణదేవరాయ	3	3	112	118
5	ద్రవిడ	1	4	13	18
6	శ్రీ పద్మావతి మహిళ	0	2	27	29
7	జేఎన్‌టీయూ-కె	1	6	34	41
8	జేఎన్‌టీయూ-ఎ	10	17	131	158
9	డా. బి.ఆర్.అంబేడ్కర్	5	10	33	48
10	ఆదికవి నన్నయ్య	5	10	24	39
11	కష్ణా	6	14	20	40
12	విక్రమ సంహపురి	15	28	33	76
13	రాయలసీమ	7	14	40	61
14	యోగి వేమన	2	18	48	68
	మొత్తం	100	175	1110	1385

'సెట్' అయ్యాయి..!

- అన్ని పరీక్షలూ ఆన్‌లైన్‌లోనే: గంటా

అమరావతి, జనవరి 8 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో వివిధ వృత్తి విద్యా కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే ఉమ్మడి ప్రవేశ పరీక్షల (సెట్స్) షెడ్యూల్‌ను రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రి గంటా శ్రీనివాసరావు విడుదల చేశారు. సోమవారం తాడేపల్లిలోని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఏపీ ఎంసెట్-2018 ఇంజనీరింగ్ స్ట్రీమ్ ఏప్రిల్ 22 నుంచి 25 వరకు జరుగనుంది. మెడికల్ స్ట్రీమ్ పరీక్ష ఏప్రిల్ 26న నిర్వహిస్తారు. ఎంసెట్ నిర్వహణ బాధ్యతను ఈసారి కూడా జేఎన్‌టీయూ-కాకినాడకే అప్పగించారు. ఎడ్‌సెట్ ఏప్రిల్ 19న, లాసెట్ ఏప్రిల్ 19న, ఐసెట్ మే 2న, ఈసెట్ మే 3న, ఎఈసెట్ మే 4న, పీజీఈసెట్ మే 10 నుంచి 12 వరకు నిర్వహించనున్నట్లు మంత్రి విలేకరులకు తెలిపారు. అన్ని సెట్స్‌ను ఆన్‌లైన్‌లో నిర్వహిస్తామని, ఫలితాలను వారం రోజుల్లోపే విడుదల చేస్తామని చెప్పారు. గత మూడేళ్లుగా ఎంసెట్‌ను అడ్వాన్స్‌డ్‌గా నిర్వహించడం వల్ల సుమారు 30 వేల నుంచి 40 వేల వరకు అడ్మిషన్లు పెరిగాయన్నారు. ఇతర రాష్ట్రాలకు వెళ్లే మన విద్యార్థుల సంఖ్య తగ్గిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆదిత్యనాథ్ దాస్, మండలి చైర్మన్ విజయరాజు, వైస్ చైర్మన్ పి.నరసింహారావు, కార్యదర్శి వరదరాజన్, సాంకేతిక విద్య ప్రధాన కమిషనర్ పాండా దాస్, ఉన్నత విద్యా మండలి ప్రత్యేక అధికారి కె. రఘునాథ్ పాల్గొన్నారు.

ఆ అభ్యర్థులూ టెట్ రాయొచ్చు

2016-18 బ్యాచ్ బీఎడ్, డీఎడ్ అభ్యర్థులకు కూడా 'టెట్' రాసే అవకాశం కల్పించాలని నిర్ణయించినట్లు గంటా తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు డిగ్రీలో 40% మార్కులున్నా టెట్‌కు అనుమతించే విషయమై పరిశీలన జరుగుతోందని, బీటెక్ తర్వాత బీఈడీ చేసిన అభ్యర్థులకూ టెట్ రాసే అవకాశం కల్పించే విషయమై ఆలోచిస్తున్నామన్నారు. వర్సిటీల్లో అక్రమాలపై కమిటీల నివేదికలను పరిశీలించి తగిన చర్యలు తీసుకునేందుకు వీలుగా కమిటీని నియమించినట్లు తెలిపారు.



'సెట్స్' షెడ్యూల్‌ను విడుదల చేస్తున్న మంత్రి గంటా

సెట్స్ షెడ్యూల్ ఇలా..

సెట్ పేరు	పరీక్ష తేదీ	పరీక్ష సమయం	పరీక్ష నిర్వహించే వర్సిటీ	కన్వీనర్
ఏపీ ఎడ్‌సెట్	04/19/18	ఉ.11 నుంచి ఒంటి గంట వరకు	ఎస్వీయూ (తిరుపతి)	ప్రొ. టి.కుమారస్వామి
ఏపీ లాసెట్	04/19/18	సా.3 నుంచి 4.30 గంటలు	ఎస్కెయూ (అనంతపురం)	ప్రొ.జ్యోతివిజయకుమార్
ఏపీ ఎంసెట్ (ఇంజనీరింగ్)	22.04.2018-25.04.2018	ఉ.9.30 నుంచి 12.30 గం. మరియు సా.2.30 నుంచి 5.30 గం. వరకు	జేఎన్‌టీయూకె (కాకినాడ)	ప్రొ. సి.హెచ్. సాయిబాబు
ఏపీ ఎంసెట్ (బైపీసీ)	04/26/18	ఉ.9.30 నుంచి 12.30 గం. మరియు సా.2.30 నుంచి 5.30 గం. వరకు	జేఎన్‌టీయూఎ(అనంతపురం)	ప్రొ.సి.హెచ్.సాయిబాబు
ఏపీ ఐసెట్	05/02/18	ఉ.10 నుంచి 12.30 గం. మరియు సా.2.30 నుంచి 5 గం.	ఎస్వీయూ (తిరుపతి)	ప్రొ. బి.సుధీర్
ఏపీ ఈసెట్	05/03/18	ఉ.10 నుంచి ఒంటి గంట వరకు	జేఎన్‌టీయూఎ(అనంతపురం)	ప్రొ. పి.ఆర్.భానుమూర్తి
ఏపీ పీజీఈసెట్	10.05.2018-12.05.2018	ఉ.10 నుంచి 12 గం.మరియు సా.2 నుంచి 4 గం. వరకు	ఆంధ్రా (విశాఖపట్నం)	ప్రొ. పి.ఎస్. అవధాని
ఏపీ పీఈసెట్	05/04/18	ఉ.9 గంటల నుంచి ..	ఆచార్యనాగార్జున(గుంటూరు)	ప్రొ.పి.ఎస్.ఎస్.పాల్ కుమార్

లోకం తీరు



తన ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని మోదీ గారు మీకు ట్వీట్ చేశారు సార్!!

ఉష్ణోగ్రతలు

కేంద్రం	కనిష్ఠం	గరిష్ఠం
హైదరాబాద్	14.0	27.7
అనంతపురం	14.4	30.0
విశాఖపట్నం	14.2	27.4
చిత్తూరు	14.6	29.4
కడప	16.0	32.0
గుంటూరు	17.0	30.0
రాజమండ్రి	17.0	31.0
కర్నూలు	17.2	30.7
నెల్లూరు	20.0	29.2
విజయవాడ	21.2	29.5

కొనసాగుతున్న చలి

విశాఖపట్నం, జనవరి 8 (ఆంధ్రజ్యోతి): ఒడిశా, ఛత్తీస్‌గఢ్, విదర్భలో కొనసాగుతున్న చలి తీవ్రత తెలుగు రాష్ట్రాలపై ప్రభావం చూపుతోంది. ఉత్తరాది నుంచి మధ్యభారతం మీదుగా కొనసాగుతున్న గాలులతో చలి వాతావరణం కొనసాగుతుంది. తెలంగాణలో పలుచోట్ల, ఏజెన్సీలో పగలు కూడా చలి ఎక్కువగా వుండడంతో ప్రజలు గజగజలాడుతున్నారు. రాత్రి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మూడు నుంచి ఐదు డిగ్రీలు తక్కువగా నమోదయ్యాయి. విశాఖ ఏజెన్సీలోని లంబసింగిలో 4, ఆదిలాబాద్‌లో ఎనిమిది డిగ్రీలు నమోదైంది. కాగా మధ్యభారతంలో చలి తీవ్రత కొనసాగుతున్నందున తెలుగు రాష్ట్రాల్లో ఆ ప్రభావం వుంటుందని వాతావరణ నిపుణుడొకరు తెలిపారు.


గాడ్సే మద్దతుదారు యోగి!



యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్.. మహాత్మాగాంధీని హత్య చేసిన నాథూరామ్ గాడ్సే మద్దతుదారు. ఆయన నుంచి మేం హిందుత్వం గురించి పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం లేదు. యూపీలో యోగి ఆటవికపాలన సాగిస్తున్నారు. అలాంటి వ్యక్తి మా దగ్గర నుంచి నేర్చుకోవాల్సిందే చాలా ఉంది. ఈసారి కర్ణాటకకు వచ్చినప్పుడు ఆయన తప్పకుండా ఇందిర క్యాంటీన్, రేషన్ దుకాణాలను సందర్శించాలి. యూపీలో ఆకలి చావులను అరికట్టేందుకు ఇది ఉపయోగపడుతుంది.

- సిద్దరామయ్య, కర్ణాటక ముఖ్యమంత్రి

అవినీతిపరులను గెలిపించొద్దు!



రాష్ట్రాన్ని అడ్డగోలుగా విభజించి కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అన్యాయం చేసింది. రూ.16 వేల కోట్ల లోటు బడ్జెట్‌తో పరిపాలన ప్రారంభించిన సీఎం చంద్రబాబు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారు. కేంద్రం సహకారంతో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నారు. రైతులకు రుణమాఫీ చేసిన ఘనత ఆయనదే. ప్రతిపక్ష నాయకుడు జగన్ రాష్ట్రంలో 43 వేల కోట్లు ప్రజాధనాన్ని లూటీ చేశారు. ఇది చాలదన్నట్టు మరింత దోచుకోవడానికి ముఖ్యమంత్రి కావడానికి ప్రయత్నిస్తున్నారు. అవినీతిపరులను ఎన్నికల్లో గెలిపించొద్దు.

- గరివిడి మండలం జన్మభూమి సభలో అశోక్‌గజపతిరాజు

రాత్రిళ్లు విధులతో స్త్రీలలో కేన్సర్!

బీజింగ్, జనవరి 8: రాత్రివేళల్లో విధులు చేస్తే ఊబకాయం, మధుమేహం, హార్మోన్ల అసమతుల్యత లాంటి ఆరోగ్య సమస్యలు వస్తాయని తెలుసు. అయితే, మహిళలు రాత్రి పూట పనిచేస్తే వారిలో రొమ్ము, చర్మ కేన్సర్లు కూడా వచ్చే ప్రమాదం ఉందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఆ ప్రమాదం 19శాతం ఎక్కువగా ఉందని తెలిపారు. రాత్రివేళ విధులు, కేన్సర్ల మధ్య సంబంధాన్ని తెలుసుకునేందుకు చైనాలోని సిచువాన్ యూనివర్సిటీ పరిశోధకులు.. ఉత్తర అమెరికా, ఐరోపా, ఆస్ట్రేలియా, ఆసియాలోని 1,14,628 కేన్సర్ కేసులను, 39,09,152 మందిని పరీక్షించారు. వారి పరిశోధనల్లో రాత్రిళ్లు విధుల వల్ల స్త్రీలలో చర్మకేన్సర్ వచ్చే ముప్పు 41శాతం, రొమ్ము కేన్సర్ 32 శాతం, జీర్ణాశయ కేన్సర్ 18 శాతం ఎక్కువగా ఉన్నట్లు తేలిందట. ఖండాలను బట్టి పోల్చి చూస్తే రాత్రి పని వల్ల వచ్చే రొమ్ము కేన్సర్ కేవలం ఉత్తర అమెరికా, ఐరోపా దేశాల్లోనే గుర్తించినట్లు శాస్త్రవేత్తలు వెల్లడించారు. ఈ దేశాల్లోని మహిళల్లో సెక్స్ హార్మోన్ స్థాయిలు ఎక్కువగా ఉండటం వల్లే రొమ్ము కేన్సర్ ప్రమాదం ఎక్కువగా ఉందని వివరించారు.

మేం చెప్పినా అమలు చేయరా?!

- ఏపీకి సుప్రీం కోర్టు ధిక్కరణ నోటీసు
- ఉద్యోగుల వయోపరిమితి అమలుపై పిటిషన్లు

న్యూఢిల్లీ, జనవరి 8(ఆంధ్రజ్యోతి): తమ తీర్పును అమలు చేయనందుకు ఏపీ ప్రభుత్వానికి సుప్రీం కోర్టు.. కోర్టు ధిక్కరణ నోటీసులను జారీ చేసింది. ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్‌మెంట్ వయసును రాష్ట్ర ప్రభుత్వం 60 ఏళ్లకు పెంచింది. వివిధ ప్రభుత్వ రంగ సంస్థలకు మాత్రం వర్తింపచేయలేదు. దీంతో రిటైరైన ప్రభుత్వ రంగ ఉద్యోగులు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. దీంతో రాష్ట్ర విభజన చట్టంలోని షెడ్యూల్ 9, 10లో పేర్కొన్న సంస్థల నుంచి జూన్ 2, 2014 తర్వాత రిటైరైన వారిలో 60 ఏళ్లు నిండని వాళ్లను తిరిగి సర్వీసులోకి తీసుకోవాలని ఆదేశించింది. ఆ తీర్పును రాష్ట్ర విద్యుత్ సంస్థలు అమలు చేయడం లేదని ఆ సంస్థల ఉద్యోగులు తాజాగా సుప్రీం కోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్‌ను దాఖలు చేశారు. సోమవారం ఆ కేసుపై విచారణ చేపట్టిన ధర్మాసనం రాష్ట్ర విద్యుత్ శాఖ ముఖ్యకార్యదర్శి, విద్యుత్ సంస్థల ఎండీలకు నోటీసులు జారీ చేసింది. తమ తీర్పును ఎందుకు అమలు చేయడం లేదో 4 వారాల్లో సమాధానం ఇవ్వాలని ఆదేశించింది.

కోడి పందేలపై సుప్రీంలో పిటిషన్

- హైకోర్టు తీర్పుపై స్టే ఇవ్వండి!

న్యూఢిల్లీ, జనవరి 8(ఆంధ్రజ్యోతి): ఏపీలో కోడిపందేలను నిర్వహించరాదంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే విధించాలని కోరుతూ.. సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలైంది. బీజేపీ నేత రఘురామకృష్ణరాజు సోమవారం ఈ పిటిషన్ వేశారు. కోడి పందేలు నిషేధించడమే కాకుండా కోళ్లను సీజ్ చేయాలని 2016 డిసెంబరులో హైకోర్టు తీర్పు ఇచ్చింది. దీన్ని సవాల్ చేస్తూ 2017 జనవరి 6న రఘురామకృష్ణరాజు సుప్రీంలో పిటిషన్ దాఖలు చేయగా.. హైకోర్టు తీర్పుపై స్టే విధించింది. కోళ్లతో పాటు అరెస్టయిన వాటి యాజమానులను విడుదల చేయాలని ఆదేశించింది. స్టే అమల్లో ఉండగానే కోడిపందేలను నిర్వహించవద్దని ఈ నెల 4న హైకోర్టు ఆదేశాలు జారీ చేసిందని, ఆ అధికారం హైకోర్టుకు లేదని, కాబట్టి హైకోర్టు తీర్పుపై స్టే విధించాలని పిటిషనర్ విజ్ఞప్తి చేశారు. పందెంగా కాకుండా దీన్ని ఆటగా పరిగణించి అనుమతివ్వాలని కోరారు. హైకోర్టు తీర్పుతో పోలీసులు దాడులు చేసి కోళ్లను తీసుకెళ్తున్నారని, వాటి యజమానులపై కేసులు పెడుతున్నారని వివరించారు. కాగా, కేసులో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీతో సహా మొత్తం 11 మందిని ప్రతివాదులుగా చేర్చారు. రెండు మూడు రోజుల్లో ఈ పిటిషన్ విచారణకు రానుంది.



రాజధానికి

రుణం ఇవ్వొద్దు!

- భూసేకరణతో ప్రజలు నష్టపోయారు
- ప్రపంచ బ్యాంకుకు కెనడా ఎన్జీవో ఫిర్యాదు
- భూసేకరణే జరగనప్పుడు నష్టం ఎక్కడ
- మరో సంస్థ నుంచి రుణం తీసుకుంటాం
- ప్రపంచ బ్యాంకుకు కేంద్రం స్పష్టీకరణ

అమరావతి, జనవరి 8 (ఆంధ్రజ్యోతి): నవ్యాంధ్ర రాజధాని అమరావతి నిర్మాణానికి కొందరు అడ్డంకులు సృష్టిస్తూనే ఉన్నారు. తాజాగా అమరావతితో ఎలాంటి సంబంధం లేని కెనడాకు చెందిన ఓ స్వచ్ఛంద సంస్థ రాజధాని నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ ప్రపంచ బ్యాంకుకు ఫిర్యాదు చేసింది. అమరావతి నిర్మాణం కోసం రూ.3,324 కోట్లు కావాలని ఏపీ ప్రభుత్వం కొద్ది రోజుల క్రితం ప్రపంచ బ్యాంకును కోరింది. అప్పట్లో దీనిపై కొందరు సామాజికవేత్తలు ప్రపంచబ్యాంకుకు లేఖ రాశారు. అమరావతి నిర్మాణానికి రుణం ఇవ్వడంపై అభ్యంతరం తెలిపారు. దీంతో ప్రపంచబ్యాంకు ప్రతినిధులు అమరావతిలో పర్యటించి, సామాజికవేత్తల అభ్యంతరాల్లో వాస్తవం లేదని నిర్ధారణకు వచ్చారు. తాజాగా కెనడాకు చెందిన స్వచ్ఛంద సంస్థ అమరావతిలో భూసేకరణకు వ్యతిరేకంగా అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ ప్రపంచబ్యాంకుకు ఫిర్యాదు చేసింది. దీనిని పరిగణనలోకి తీసుకున్న ప్రపంచబ్యాంకు రుణ మంజూరుపై అభ్యంతరాలు తెలిపింది. కెనడా సంస్థ పిటిషన్‌పై కేంద్రం ప్రపంచబ్యాంకుకు గట్టిగా జవాబిచ్చింది. భూసేకరణే జరగనప్పుడు బాధితులు ఎక్కడ నుంచి వస్తారని ప్రశ్నించింది. అమరావతికి కావాల్సిన భూమిని అక్కడి ప్రజలు ఇష్టపూర్వకంగానే భూసమీకరణకు ఇచ్చారని స్పష్టం చేసింది. 'మీకు రుణం ఇవ్వడంలో అభ్యంతరాలుంటే మరో సంస్థ నుంచి రుణం తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నాం' అని ప్రపంచబ్యాంకుకు కేంద్రం స్పష్టం చేసింది. కేంద్రం ఇచ్చిన సమాధానంతో ప్రపంచబ్యాంకు పునరాలోచనలో పడిందని, రుణ మంజూరుకు సానుకూలత వ్యక్తం చేసిందని రాష్ట్ర అధికారులు తెలిపారు. మరో సంస్థ నుంచి రుణం తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రతిపాదించినట్లు రాష్ట్ర అధికారులు వెల్లడించారు.

ఫిర్యాదు వెనుక రాజకీయ కోణం?

అమరావతితో ఎలాంటి సంబంధమూ లేని కెనడాకు చెందిన ఎన్జీవో ప్రపంచ బ్యాంకుకు ఫిర్యాదు చేయడం వింతగా ఉందని రాష్ట్ర ప్రభుత్వ వర్గాలు అభిప్రాయడ్డాయి. దీనివెనుక రాజకీయ కోణం ఉందా? అన్న అంశాన్ని పరిశీలిస్తున్నట్లు చెప్పారు. 'అమరావతి నిర్మాణంపై మొదటి నుంచి ఏదో ఒక అడ్డంకి ఎదురవుతూనే ఉంది. పర్యావరణం దెబ్బతింటుందంటూ ఎన్‌జీటీలో పిటిషన్లు వేయడం, రుణం ఇస్తే తర్వాత జరిగే పరిణామాలకు బాధ్యత వహించాల్సి ఉంటుందంటూ ప్రపంచబ్యాంకుకు సామాజికవేత్తలు లేఖలు రాయడం.. ఉద్దేశపూర్వకంగానే జరుగుతోందన్న అనుమానాలు ఉన్నాయి' అని రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారి ఒకరు వ్యాఖ్యానించారు.

రుణంపై వడ్డీ పెంచేశారు!

అమరావతి నిర్మాణానికి ఇచ్చే రుణంపై 9 శాతం వడ్డీని చెల్లించాలని ప్రపంచబ్యాంకు తాజాగా ప్రతిపాదించింది. సాధారణంగా అంతర్జాతీయ ఆర్థిక సంస్థల నుంచి ప్రభుత్వాలు తీసుకునే రుణాలకు 5 శాతానికి మించి వడ్డీరేట్లు ఉండవు. ఈ రేటుతో రుణం తీసుకుంటే పెరిగిన ప్రాజెక్టు ఖర్చును, పన్నురేట్లలో హెచ్చుతగ్గులను రుణం తీసుకున్న రాష్ట్రమే భరించాల్సి ఉంటుంది. ప్రపంచబ్యాంకు వడ్డీ రేటును 9 శాతానికి పెంచిన నేపథ్యంలో.. ప్రాజెక్టు ఖర్చులో పెరుగుదల, పన్ను హెచ్చుతగ్గుల భారాన్ని ప్రపంచబ్యాంకే భరించాలన్న షరతులపై చర్చలు జరుగుతున్నాయి. అలాగే రుణ మంజూరుకు ప్రస్తుత స్టాండర్డ్ షెడ్యూల్ రేట్లను కాకుండా 2016-17 రేట్లను ప్రపంచబ్యాంకు పరిగణనలోకి తీసుకుందని అధికారులు చెబుతున్నారు.

రుణ సమీకరణకు ఓకే

- రూ.5,900 కోట్లకు కేంద్రం అనుమతి.. నేడు 3వేల కోట్లు సేకరణ

అమరావతి, జనవరి 8(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర పరిమితులకు లోబడి రుణాలు సమీకరించుకునేందుకు కేంద్రం అనుమతి ఇచ్చిందని ఆర్థికశాఖ కార్యదర్శి ఎం.రవిచంద్ర సోమవారం తెలిపారు. రూ.5,900 కోట్లు సేకరించేందుకు గ్రీన్‌సిగ్నల్ వచ్చిందని, మంగళవారం రూ.3వేల కోట్లు సమీకరిస్తామని చెప్పారు. ఓపెన్ మార్కెట్ బారోయింగ్స్ ద్వారా ఈ రూ.3వేల కోట్లు సమీకరిస్తామన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రం రూ.23,800 కోట్ల రుణాలు తీసుకోవచ్చని, ఇప్పటి వరకూ రూ.16,900 కోట్లను సమీకరించామని, మంగళవారం తీసుకునే రూ.3వేల కోట్లతో కలుపుకొని 19,900 కోట్లకు చేరుతుందని చెప్పారు. ప్రస్తుతం ఉన్న ఆర్థిక సంక్షోభస్థితిలో రుణ సమీకరణకు కేంద్రం అనుమతులు ఇవ్వడం ఉపశమనం కలిగించిందని రవిచంద్ర అన్నారు. ఇదిలావుండగా, భద్రతా సంబంధ వ్యయం(ఎస్ఆర్ఈ) కింద రాష్ట్రానికి రూ.8.96 కోట్లను కేంద్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసినట్లు కేంద్ర హోంశాఖ వర్గాలు తెలిపాయి. నక్సలైట్ల వంటి నిషేధిత సంస్థల హింసాత్మక చర్యలను అణచివేయడానికి తగిన ఆయుధ సంపత్తిని సమకూర్చుకొనేందుకు ఎస్ఆర్ఈ పథకం కింద కేంద్రం ఈ నిధులను ఇస్తుంది. ఈ దిశగా రాష్ట్రం ఇప్పటికే ఖర్చు చేసిన నిధులను తాజాగా రీయింబర్స్ చేసింది.

ఆర్టీసీకి ఈపీఎస్ కల్పించండి: ఎన్ఎంయూ

అమరావతి, జనవరి 8 (ఆంధ్రజ్యోతి): సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా ఏపీఎస్ ఆర్టీసీలో హయ్యర్ ఈపీఎస్-1995 విధానాన్ని అమలు చేయాలని కేంద్ర కార్మికశాఖ మంత్రి సంతోష్ కుమార్ గంగ్వార్‌కు గుర్తింపు యూనియన్ ఎన్ఎంయూ విజ్ఞప్తి చేసింది. సోమవారం రాష్ట్రానికి వచ్చిన మంత్రితో ఎన్ఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేతృత్వంలోని బృందం విశాఖపట్నంలో భేటీ అయింది. ఎంప్లాయిమెంట్ ప్రావిడెంట్ ఫండ్(ఈపీఎఫ్)లో ఉన్న ఈపీఎస్ విధానాన్ని లోయర్ ఆప్షన్‌కు మాత్రమేగాక హయ్యర్ ఆప్షన్‌కు కూడా కేటాయించాలని కోరారు. దీనిపై కేంద్రమంత్రి స్పందిస్తూ, ఒకసారి ఢిల్లీకి వస్తే అక్కడ ఈపీఎఫ్ కమిషనర్ సమక్షంలో చర్చించి కార్మికులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.



కేంద్ర మంత్రి గంగ్వార్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎన్ఎంయూ

అంతర్జాతీయ మీడియా సదస్సు వాయిదా

అమరావతి, జనవరి 8 (ఆంధ్రజ్యోతి): నవ్యాంధ్రా రాజధాని అమరావతిపై ఢిల్లీలో ఈనెల 9న నిర్వహించనున్న అంతర్జాతీయ మీడియా సదస్సు వాయిదా పడింది. తదుపరి నిర్వహణ తేదీ త్వరలో ప్రకటిస్తామని సీఆర్‌డీఏ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

కల్లు కిస్తీ రద్దు.. గీత కార్మికులకు 'ఆదరణ'

అమరావతి, జనవరి 8 (ఆంధ్రజ్యోతి): నూతన కల్లు గీత పాలసీని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. 2017-2022 ఐదేళ్ల కాలపరిమితికి నూతన పాలసీ మార్గదర్శకాలను సోమవారం విడుదల చేసింది. అందులో ప్రధానంగా తాటి, ఈత చెట్లకు చెల్లించే 'కల్లు కిస్తీ'ని రద్దు చేసింది. అలాగే కల్లు దుకాణం పరిధిని 50కి.మీ. నుంచి 100కి.మీ.లకు పెంచింది. గీత కార్మికులకు యాంత్రీకరణను అమలుచేసేందుకు 'ఆదరణ' పథకాన్ని వర్తింపజేశారు.

ఏపీకి ప్రత్యేక ఎన్నికల అధికారి.. ఈసీకి జాబితా

అమరావతి, జనవరి 8 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రానికి ముఖ్య ఎన్నికల అధికారి నియామకం కానున్నారు. రాష్ట్ర విభజన అనంతరం రెండు రాష్ట్రాలకు కలిపి సీఈవోగా ఉన్న భన్వర్‌లాల్ నెల క్రితం పదవీ విరమణ చేశారు. ఇకపై ఏపీకి ప్రత్యేకంగా సీఈవో ఉండాలని కేంద్ర ఎన్నికల కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం కోరింది. దీనికి ఈసీ కూడా అంగీకరించింది. సీఈవో నియామకానికి రాష్ట్రం ముగ్గురు సీనియర్ ఐఏఎస్‌ల జాబితాను సిద్ధం చేసింది. నీరబ్‌కుమార్ ప్రసాద్, సిసోడియా, అనంతరాము పేర్లు ఇందులో ఉన్నాయి.

ఫీల్డ్ అసిస్టెంట్ల జీతాలు పెంపు

అమరావతి, జనవరి 8 (ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు జనవరి 1 నుంచి జీతాలు పెంచుతూ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనర్ బి.రామాంజనేయులు సోమవారం ఆదేశాలు జారీ చేశారు. పంచాయతీల్లో కల్పించిన పనిదినాలను బట్టి గౌరవవేతనం ఇవ్వాలని నిర్ణయించారు. 7 వేల నుంచి 15 వేల పనిదినాలు కల్పించిన కేటగిరి-1 గ్రామాల్లో రూ.8350 వేతనం ఇస్తారు. 15 వేల నుంచి 25 వేల పనిదినాలు కల్పించిన కేటగిరి-2 గ్రామాల్లో రూ.9350 ఇస్తారు. 25 వేల పైబడి పనిదినాలు కల్పించిన గ్రామాల్లో రూ.10850 ఇవ్వనున్నట్లు ఆదేశాల్లో పేర్కొన్నారు. తమ విజ్ఞప్తి మేరకు జీతాలు పెంచినందుకు ఏపీ ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం ఒక ప్రకటనలో ఆయనకు ధన్యవాదాలు తెలిపింది.

పది నెలలుగా నిలిచిన 'అరిహంత్' సేవలు!

విశాఖపట్నం, జనవరి 8 (ఆంధ్రజ్యోతి): స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన భారత తొలి అణు జలాంతర్గామి ఐఎన్ఎస్ అరిహంత్ సేవలు నౌకాదళానికి దూరమయ్యాయి. ఊహించని ప్రమాదం జరగడంతో గత పది నెలలుగా ఇది విశాఖ హార్బరులోనే నిలిచిపోయింది. దీంతో మరమ్మతులు చేసేందుకు డాక్‌యార్డుకు తీసుకువచ్చారని సమాచారం. వెనుకవైపు నుంచి ప్రొపల్షన్ కంపార్ట్‌మెంట్‌లోకి నీరు ప్రవేశించడంతో ఆ నీటిని తిరిగి బయటకు పంపి, పాడైన పైపులైన్లను కత్తిరించి, కొత్తవాటిని వేసే పనులు జరుగుతున్నాయి.

18న ఎన్టీఆర్ అమరజ్యోతి ర్యాలీ

అమరావతి, జనవరి8(ఆంధ్రజ్యోతి): స్వర్గీయ ఎన్టీ రామారావు 22వ వర్ధంతి సందర్భంగా ఈనెల 18వ తేదీన హైదరాబాద్‌లో ఎన్టీఆర్ అమరజ్యోతి ర్యాలీని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రారంభిస్తారని అఖిల భారత ఎన్టీఆర్ అభిమానుల సంఘం అధ్యక్షుడు, తెలంగాణ టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీపతి సతీష్‌కుమార్ తెలిపారు. హైదరాబాద్‌లోని రసూల్ పురా చౌరస్తా నుంచి ఎన్టీఆర్ ఘాట్ వరకు ర్యాలీ జరుగుతుందన్నారు. ర్యాలీని విజయవంతం చేయాలని ఆయన కోరారు. వెలగపూడి సచివాలయంలో సోమవారం రాత్రి సీఎం చంద్రబాబును కలిసి ఈ కార్యక్రమ ఆహ్వాన పత్రికను ఆయన అందజేశారు.

పట్టణ ఇళ్లకు 38 వేల కోట్లు

షీర్‌వాల్ టెక్నాలజీ అద్భుతం



- **రాష్ట్రాభివృద్ధి, ప్రజల కోసం సీఎం తపిస్తున్నారు!**
- **నెల్లూరు జిల్లా పర్యటనలో రాష్ట్ర మంత్రి నారా లోకేశ్**

నెల్లూరు, జనవరి 8 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : పట్టణాల్లో పేదల ఇళ్ల నిర్మాణం కోసం రూ. 38వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్టు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఐటీ శాఖా మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. నెల్లూరు జిల్లాలో సోమవారం విస్తృత పర్యటన జరిపిన ఆయన నెల్లూరు నగరంలో షీర్‌వాల్ టెక్నాలజీతో నిర్మిస్తున్న ఎన్టీఆర్ ఇళ్లను పరిశీలించారు. అనంతరం కావలి ప్రాంతంలోని తుమ్మలపెంటలో జరిగిన జన్మభూమి-మాఊరు గ్రామసభలో పాల్గొన్నారు. అనంతరం కావలిలో పలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ...'ఇటీవలే సొంత ఇల్లు కట్టుకునేందుకు 20 నెలలు పట్టింది. అప్పుడే తెలిసింది ఇంటి నిర్మాణం ఎంత కష్టమోనని. అందుకనే పట్టణ ప్రాంతాల్లో ఉన్న పేదలకు 6.81 లక్షల ఇళ్లు నిర్మించేందుకు రూ. 38వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం' అని ప్రకటించారు. నెల్లూరు నగరంలో నిర్మిస్తున్న షీర్‌వాల్ టెక్నాలజీ ఓ అద్భుతమని ప్రశంసించారు. గ్రామీణ ప్రాంతాల్లోని పల్లెల్లో ఇప్పటి వరకు 14వేల కిలోమీటర్ల వరకు సీసీ రోడ్లు నిర్మించామన్నారు. కేంద్ర, గ్రామీణాభివృద్ధి శాఖమంత్రిగా పని చేసిన వెంకయ్యనాయుడు రెండు లక్షల ఇళ్లు రాష్ట్రానికి ఇచ్చారని, ఇది ఎంతో హర్షించదగ్గ విషయమని లోకేశ్ పేర్కొన్నారు. 67 ఏళ్ల వయసులోనూ సీఎం చంద్రబాబు యువకుడిలా స్పీడ్‌గా పరుగులు పెడుతున్నారని, ఆయన్ను అందుకోవడం ఎంతో కష్టంగా ఉందన్నారు. మహా నగరాల్లో 40 అంతస్తులు, 400 అడుగుల ఎత్తులో నిర్మించే ఇళ్లకే షీర్‌వాల్ టెక్నాలజీ ఉపయోగించేవారని, అలాంటిది చంద్రబాబు పేదల ఇళ్ల కోసం ఆ టెక్నాలజీని ఉపయోగించి నాణ్యమైన ఇళ్లు నిర్మిస్తున్నారన్నారు. కొందరు కులం, మతం, ప్రాంతం పేరుతో చిచ్చు పెడుతున్నారని, మనం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఐటీ చాలా ఇబ్బందుల్లో ఉందని, కానీ 2019 నాటికి ఒక లక్ష ఉద్యోగాలు అందిస్తామని, ఎలక్ట్రానిక్స్ ద్వారా మరో 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చే విధంగా ఆలోచన సాగుతోందన్నారు. ఇప్పటికే ఐటీ రంగం ద్వారా 16వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. కృష్ణపట్నం పోర్టు ద్వారా నెల్లూరు జిల్లాలో ఎన్నో పరిశ్రమలు వస్తాయని ఆయన వెల్లడించారు. తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు వాటర్ గ్రిడ్ ప్రోగ్రాంను తీసుకువస్తున్నట్టు చెప్పారు. గోదావరి-పెన్నా నదుల అనుసంధానంతో సాగునీటి సమస్యకు పరిష్కారం దొరుకుతుందని అన్నారు.


లక్ష కోట్లతో బీసీ సబ్‌ప్లాన్

- **చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్లు**
- **తక్షణమే పార్లమెంటులో బిల్లు పెట్టాలి**
  ఆర్.కృష్ణయ్య డిమాండ్



డైరీని ఆవిష్కరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

విజయవాడ, జనవరి 8 (ఆంధ్రజ్యోతి): బీసీలకు కేంద్రప్రభుత్వం లక్ష కోట్లతో సబ్‌ప్లాన్‌ను అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘ జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. బీసీలకు చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. ఈ మేరకు బిల్లును తక్షణమే పార్లమెంటులో ప్రవేశపెట్టాలని కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యుత్‌శాఖ బీసీ ఉద్యోగులు డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం విజయవాడలోని ఎస్వీఎస్ కల్యాణమండపంలో సోమవారం నిర్వహించారు. ముఖ్యఅతిథి కృష్ణయ్య మాట్లాడుతూ దేశంలో 54లక్షల ఉద్యోగాలు ఉంటే, వాటిలో కేవలం 4 లక్షల మందే బీసీలు ఉన్నారన్నారు. పార్లమెంటులో 36 రాజకీయ పార్టీలు ప్రాతినిధ్యం వహిస్తుండగా, ఒక్క పార్టీ కూడా చట్టసభల రిజర్వేషన్ల కోసం మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. దేశంలో 2600 బీసీ కులాలు ఉండగా, వాటిలో 2532 కులాలు ఇంకా పార్లమెంటు మెట్లెక్కలేదని చెప్పారు. రాష్ట్రంలో 140 బీసీ కులాలు ఉంటే, అందులో 130 కులాలు ఇప్పటికీ అసెంబ్లీలో అడుగుపెట్టలేదన్నారు. ఇలాంటి వారికి ఆంగ్లో ఇండియన్ల మాదిరిగా నామినేటెడ్ ఎమ్మెల్యే పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.



మా పంటలు - మా వంటలు!

- **జన్మభూమి చివరిరోజు మండలాల్లో పోటీలు**

అమరావతి, జనవరి 8 (ఆంధ్రజ్యోతి): 'జన్మభూమి - మా ఊరు'లో భాగంగా మా పంటలు - మా వంటలు పేరిట ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పర్యాటక, సాంస్కృతిక శాఖ కార్యదర్శి ముఖేశ్ కుమార్ మీనా తెలిపారు. "జన్మభూమి కార్యక్రమం చివరి రోజైన 11న మండల స్థాయిలో వంటల పోటీలను నిర్వహిస్తాం. అక్కడ విజేతలయిన వారికి రాష్ట్రస్థాయిలో పోటీలు నిర్వహించి బహుమతులు అందిస్తాం. రాష్ట్రాన్ని ఆనంద, ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మార్చాలన్న సీఎం ఆలోచనల మేరకు, మహిళలను భాగస్వాములను చేస్తూ ఈ కార్యక్రమానికి రూపకల్పన చేయనున్నాం" అని వెల్లడించారు. ఆరోగ్యకరమైన వంటలకు సంబంధించిన వస్తువులను తమ శాఖ సమకూర్చుతుందని, దీనికి సంబంధించిన గోడ పత్రికలు, ఛాయా చిత్రాలను జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో ప్రదర్శిస్తామని చెప్పారు. "పోటీలకు వినియోగించే వంట సామగ్రిని పోటీదారులే సమకూర్చుకోవలసి ఉంటుంది. అల్పాహారం, మధ్యాహ్న భోజనం, తీపి వంటకాలు అనే మూడు విభాగాలలో పోటీలు ఉంటాయి. ప్రతి విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఉంటాయి. స్థానిక వంటలకు ప్రాధాన్యత ఉంటుంది" అని వివరించారు. మండల స్థాయి విజేతలు రాష్ట్ర స్థాయిలో నిర్వహించే 'ఉత్తమ ఇంటి చెఫ్' పోటీల్లో పాల్గొంటారని, ఈ పోటీలు ఉగాది లోపు ఉంటాయని మీనా తెలిపారు.



శ్రీవారి ఆలయం ముందు రతన్‌టాటా తదితరులు

టీటీడీ కేన్సర్ ఆస్పత్రి నిర్మాణంలో.. టాటా భాగస్వామ్యం సంతోషం!

- **తిరుమలలో రతన్ టాటా వెల్లడి**

తిరుమల, జనవరి 8(ఆంధ్రజ్యోతి): తిరుపతిలో టీటీడీ నిర్మిస్తున్న కేన్సర్ ఆస్పత్రి నిర్మాణంలో టాటా ట్రస్టు భాగస్వామ్యం కావడం ఎంతో సంతోషాన్నిస్తోందని టాటా గ్రూప్స్ మాజీ ఛైర్మన్ రతన్‌టాటా వెల్లడించారు. ఈ నిర్మాణానికి టాటా ట్రస్టు భాగం పంచుకోవడాన్ని శ్రీవారి అనుగ్రహంగా భావిస్తున్నామన్నారు. తిరుమలలో సోమవారం ఉదయం వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో టాటా గ్రూప్ ప్రస్తుత ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖర్, విజయవాడ ఎంపీ కేశినేని నానితో కలిసి రతన్ శ్రీవారిని దర్శించుకున్నారు.

ప్రకృతి సేద్యంపై ఫైబర్‌నెట్‌తో శిక్షణ

- **పాలేకర్‌కు సీఎం చంద్రబాబు విజ్ఞప్తి**

అమరావతి, జనవరి 8 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఫైబర్‌నెట్ సాయంతో ప్రకృతి సేద్యంపై రైతులకు శిక్షణ ఇవ్వనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. ప్రకృతి వ్యవసాయ రాష్ట్ర సలహాదారు పద్మశ్రీ సుభాష్ పాలేకర్ సోమవారం సచివాలయంలో ఆయన్ను కలిశారు. గుంటూరు సమీపంలో నిర్వహించిన ప్రకృతి సేద్య శిక్షణ కార్యశాల విజయవంతం కావడంపై సీఎం ఆయన్ను అభినందించారు. పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయాన్ని తాము ప్రోత్సహిస్తామని.. ఇందుకోసం 13 వేల గ్రామాల్లో ఫైబర్‌నెట్ ద్వారా నెలకోసారి శిక్షణ తరగతులు నిర్వహించాలని పాలేకర్‌కు సూచించారు. జూన్‌లోగా ప్రకృతి సేద్యంపై జాతీయ, అంతర్జాతీయ సదస్సులు ఏర్పాటు చేసి, రైతులకు మరింత అవగాహన కల్పించాలని కోరారు.

సారా ఉద్యమ నేత మంగమ్మ మృతి



పామూరు, జనవరి 8: సారా వ్యతిరేక ఉద్యమ నాయకురాలు, ఐద్వా ప్రకాశం జిల్లా మాజీ అధ్యక్షురాలు మండ్లా మంగమ్మ (60) ఆకస్మికంగా మృతి చెందారు. స్వగ్రామమైన పామూరులో సోమవారం వేకువజామున ఆమె గుండెపోటుతో అస్వస్థతకు గురయ్యారు. కుటుంబ సభ్యులు నెల్లూరు తరలిస్తుండగా మార్గమధ్యలో కన్నుమూశారు. మంగమ్మ సీపీఎం తరపున చురుగ్గా పని చేశారు. మంగమ్మ మృతికి సీఎం చంద్రబాబు సంతాపం తెలిపారు.

డీలర్ల సమాఖ్య ఉపాధ్యక్షునిగా మాధవరావు

అమరావతి, జనవరి 8 (ఆంధ్రజ్యోతి): ఆల్ ఇండియా రేషన్ షాపు డీలర్ల సంక్షేమ సమాఖ్య ఉపాధ్యక్షునిగా రాష్ట్ర రేషన్ డీలర్ల సమాఖ్య అధ్యక్షుడు దివి లీలామాధవరావు ఎంపికయ్యారు. రాష్ట్రానికి చెందిన పి.చిట్టిరాజును కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమించారు. ఈ మేరకు ఆల్ ఇండియా రేషన్ డీలర్ల సమాఖ్య సమాచారం పంపింది.

'అజ్ఞాతవాసి' అదనపు షోలకు అనుమతి

అమరావతి, జనవరి 8 (ఆంధ్రజ్యోతి): 'అజ్ఞాతవాసి' సినిమా అదనపు షోలకు ప్రభుత్వం అధికారికంగా అనుమతిచ్చింది. త్రివిక్రమ్ దర్శకత్వంలో పవన్ కల్యాణ్ హీరోగా నటించిన 'అజ్ఞాతవాసి' సినిమా ఈ నెల 10న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కాబోతోంది. మూడు అదనపు షోలకు అనుమతివ్వాలని నిర్మాతలు చేసిన వినతిపై రెండు రోజుల క్రితమే సీఎం చంద్రబాబు అంగీకారం తెలిపారు.



ఆధార్ అపాయం

ఆధార్ వివరాలు సురక్షితం కాదని తన కథనంలో నిగ్గుతేల్చిన ఆంగ్ల దినపత్రిక విలేకరి పేరును ఆధార్ నియంత్రణ సంస్థ ఫిర్యాదు మేరకు పోలీసులు ఎఫ్ఐఆర్‌లో చేర్చారు. రచనా ఖైరా కథనంపై ఉడాయ్ ఇలా కక్షతీర్చుకుంటుందని ఎవరూ ఊహించివుండరు. ఓ ఏజెంట్‌కు ఐదువందల రూపాయలు ఇచ్చి కోట్లాదిమంది ఆధార్ వివరాలు తవ్వితీయగలిగే అనుమతి సంపాదించింది ఆమె. పేటీఎమ్ ద్వారా డబ్బులు పంపగానే, ఏజెంట్ నుంచి వచ్చిన లాగిన్ ఐడీ, పాస్‌వర్డ్ సహాయంతో ఆధార్ ఖాతాదారుల పేరు, చిరునామా, ఫోన్, ఈమెయిల్ ఇత్యాది సమాచారాన్ని చూడగలిగామన్నది ఆ కథనం సారాంశం.

ఆవగింజలో అరభాగం మాత్రమే తన కథనంలో వివరించాననీ, తాను సేకరించిన సమాచారాన్ని విశ్లేషించి మరిన్ని లోటుపాట్లను త్వరలోనే విప్పిచెబుతానని విలేకరి అంటున్నారు. ఏజెంటును పట్టుకొని ఈ విలేకరి ఖాతాదారులకు సంబంధించిన సాదాసీదా వివరాలను మాత్రమే వెలికి తీయగలిగారు కానీ, ఐరిస్, బయోమెట్రిక్ ఇత్యాది వివరాలు భద్రంగానే ఉన్నాయని ఆధార్ నియంత్రణ సంస్థ అంటున్నది. ఈ కథనాన్ని ప్రచురించిన పత్రిక కూడా తాను వేటిని చూడగలిగానో విస్పష్టంగానే చెప్పింది కనుక ఇదేమీ కొత్త విషయం కాదు. ఆధార్‌లో సవరణల కోసం ఉద్దేశించిన ఒకానొక విధానాన్ని దుర్వినియోగం చేయడం ద్వారా ఈ వివరాలు బయటపడ్డాయని అంటున్న ఈ సంస్థ, ఇంతటి భారీ దుర్వినియోగానికి తానే కల్పించిన అవకాశాలపైనా, కారకులైనవారిపైనా దృష్టిపెట్టవలసింది పోయి, ప్రమాదాన్ని వెలుగులోకి తెచ్చిన విలేకరిపై విరుచుకుపడటం విచిత్రం. విలేకరిపై ఫిర్యాదుకు కారణాన్ని వివరిస్తూ, ఇటువంటి అనైతిక కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడుతున్నట్టు తెలియగానే వాటిని గుర్తించినవారు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసి, తమకు తెలిసిన సమస్త సమాచారాన్నీ చెప్పడం ద్వారా దర్యాప్తు చక్కగా సాగి నిందితులను పట్టుకొనేందుకు సహకరించాలట. దీనర్థం తమ లోటుపాట్లను ఇలా పత్రికల్లో రాసి రచ్చచేయడం కాక, గుట్టుగా పోలీసులకు మాత్రమే ఫిర్యాదు చేయాలని. ఎఫ్ఐఆర్‌లో చేర్చినంతమాత్రాన దోషులు కాబోరని ఆ సంస్థ చెప్పనక్కరలేదు, అది అందరికీ తెలుసు. ఈ ఉదంతంలో సదరు విలేకరిని సాక్షిగా కాక, నిందితురాలిగా ఎందుకు చేర్చారన్నదే ప్రశ్న. దర్యాప్తులో విలేకరి సహాయం కోరితే సరిపోయేదానికి ఆమె పేరును కూడా ఎఫ్ఐఆర్‌లో చేర్చడం ద్వారా విమర్శలను సహించేది లేదని ప్రభుత్వం పరోక్షంగా హెచ్చరించినట్టు కనిపిస్తున్నది. ఇటువంటి ఇన్వెస్టిగేటివ్ కథనాలకు ఏ విలేకరి దిగినా కేసులు తప్పవన్న బెదిరింపు ఇందులో ఉన్నది.

ఆధార్‌లో నమోదైన వివరాలకు భద్రత లేకుండా పోతున్నదన్న ఆందోళన ఎప్పటినుంచో ఉన్నదే. సంక్షేమ పథకాలు, ఉపాధి హామీ పథకాలు, బ్యాంకు ఖాతాలు, మొబైల్ కనెక్షన్లు, చివరకు రేషన్‌కార్డులు సైతం ఆధార్‌తో ప్రభుత్వాలు ముడిపెడుతున్న కాలంలో గోప్యంగా ఉండాల్సిన వివరాలు బయటకు పొక్కుతున్న సందర్భాలు అనేకం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన రెండువందల ప్రభుత్వ శాఖలు ఆధార్ సంఖ్యతో పాటు సదరు వ్యక్తుల వివరాలను బహిర్గతపరచి నిబంధనల ఉల్లంఘనకు పాల్పడినట్టు ఆధార్ సంస్థ గత నవంబరులో అంగీకరించింది. ఇక, ఆధార్ కార్యక్రమంలో భాగస్వాములుగా ఉన్న విదేశీ కంపెనీల వద్ద ఐరిస్, బయోమెట్రిక్ సహా సమస్త వివరాలూ ఉన్నట్టుగా కూడా ఆర్టీఐ సమాచారం ఈ మధ్యనే తేల్చింది. ఏడేళ్ళుగా తమ వద్ద ఉన్న సమాచారాన్ని ఈ సంస్థలు దుర్వినియోగం చేయలేదని కానీ, చేయబోవని కానీ చెప్పలేని స్థితి. ట్రిబ్యూన్ విలేకరి ప్రయత్నమల్లా 120కోట్ల మంది ప్రజల జీవితాలతో ముడిపడివున్న ఈ కీలకమైన పథకంలో సాంకేతిక లోపాలున్నాయని చెప్పడమే. ఆధార్‌ను అన్నింటితోనూ ముడిపెట్టే హడావుడిలో ఉన్న పాలకులకు ఈ కథనం రుచించకపోవచ్చును కానీ, ఆమె ప్రయత్నం దేశ ప్రయోజనాలను కాపాడేదే. ఈ కథనం ద్వారా దిద్దుకోవాల్సిన తప్పులను ఆ విలేకరి ఆధార్ సంస్థకు తెలియచెప్పారు. ఆమె సేకరించిన సమాచారంలో బయోమెట్రిక్, ఐరిస్ వంటి వివరాలు ఉండకపోవచ్చును కానీ, ఆ సంస్థే సమస్త వివరాల గోప్యతకూ హామీ ఇచ్చిన నేపథ్యంలో ఎంతోకొంత ఉల్లంఘన జరిగినట్టే కదా? పొక్కిన వివరాలు సాదాసీదావని తీసిపారేస్తున్న ఈ సంస్థే, గతంలో ఇవే వివరాలు బయట పడినప్పుడు తప్పు ఒప్పుకుంది. ఎవరో ఒకరో ఇద్దరూ కాక ఆధార్ డేటాను ఇలా పచ్చకాగితానికి అమ్మివేయగల నేరగాళ్ళ సంఖ్య పెద్దసంఖ్యలో ఉండవచ్చునని కూడా ఈ కథనం హెచ్చరిస్తున్నది. ఇంతటి ప్రమాదం పొంచివున్నప్పుడు, దొంగలను పట్టుకోవలసింది పోయి, ప్రజావేగుల వెంటబడటం ప్రమాదకరమైన పరిణామం. ప్రజల డేటా తన దగ్గర సురక్షితంగా ఉందని ప్రభుత్వాలు అంటాయి కానీ, గోప్యతను కాపాడటం అసాధ్యమని ట్రిబ్యూన్ కథనం మర్నాడే ఎడ్వర్డ్ స్నోడెన్ తేల్చేశారు. ఆధార్ సమాచారాన్ని ఎవరూ రక్షించలేరన్న ఆయన వ్యాఖ్యతోపాటు, ప్రభుత్వం కూడా ఇలా ప్రజావేగులపై విరుచుకుపడుతుంటే, రాబోయే కాలంలో మరిన్ని లీకులకు సిద్ధపడటం తప్ప ప్రజలు చేయగలిగేదేమీ ఉండదు.

ఈ–గవర్నెన్స్‌లో నవ్యాంధ్ర ఆదర్శం

ఒకప్పుడు రాష్ట్రంలోని ఏ ప్రభుత్వ కార్యాలయానికి వెళ్ళినా ఉద్యోగులు కూర్చోవడానికి ఉన్న జాగా కంటే పెండింగ్ ఫైల్స్ అధికంగా కనిపించేవి. నేడు నవ్యాంధ్ర సాంకేతికతను పూర్తిగా అందిపుచ్చుకుంటూ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ–ఆఫీస్ నూతన మార్పులకు నాంది పలికింది. ఇటు ప్రజలకు అటు ప్రభుత్వ ఉద్యోగులకు ఈ–ఆఫీస్ విధానం సమయాన్ని, డబ్బును ఆదా చేస్తోంది. సామాన్యులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా ప్రదక్షిణలు చేయాల్సిన అవసరం లేకుండా అన్ని శాఖల్లో టెక్నాలజీ వినియోగం పెంచడం జరిగింది. ప్రభుత్వ కార్యాలయాల్లోని ఫైళ్లు వేగంగా కదులుతున్నాయి. సుపరిపాలనకు, సాంకేతికతకు పెద్దపీట వేస్తూ రైతులు, మహిళలు, యువత అభ్యున్నతికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బాటలు వేస్తోంది. పరిపాలనలో సాంకేతిక పరిజ్ఞానం మేళవింపుతో సత్ఫలితాలు ఇస్తోంది. 1995–2004 మధ్య కాలంలో చంద్రబాబు ప్రభుత్వం ఈ–సేవను ప్రవేశపెట్టింది. దీని ఫలితాలు ఇప్పుడు ప్రజలు అనుభవిస్తున్నారు.

దేశంలోనే మొదిసారిగా పేపర్‌లెస్ 'ఈ–కేబినెట్'ను నిర్వహించడం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు సంచలనం సృష్టించారు. ఈ–గవర్నెన్స్ అమలులో ఒక నూతన ఒరవడిని ఏర్పాటు చేశారు. సుపరిపాలన విధానాల ద్వారా అవినీతికి అడ్డుకట్ట వేసి, అన్ని రంగాల్లో టెక్నాలజీని ఉపయోగించడం ద్వారా వనరుల సమర్థ వినియోగంతో ఉత్పాదకతను పెంచడమే ప్రభుత్వ సంకల్పం. సమర్థమైన, వేగవంతమైన పాలనను అందించేందుకు సమాచార, సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా వినియోగించి ఈ–గవర్నెన్స్‌లో ఆంధ్రప్రదేశ్ మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచింది.

'ప్రజలే ముందు' అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కాల్‌సెంటర్ 1100కు ప్రజల నుంచి విశేషమైన స్పందన లభిస్తోంది. ప్రజల సమస్యలకు ఒక సులభ పరిష్కార వ్యవస్థగా ఇది ఉపయోగపడుతోంది. ప్రజలు నేరుగా ప్రభుత్వానికి తమ అభిప్రాయాలను, సూచనలను, సమస్యలను తెలియజేసే అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రజలు సద్వినియోగం చేసుకుంటున్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎవరైనా డబ్బులు అడిగితే నేరుగా ప్రభుత్వానికి ఫిర్యాదు చేసే అవకాశాన్ని కూడా కల్పించడం జరిగింది. ఇటీవల కర్నూలు జిల్లాలో ఓ మహిళ పించన్ కోసం పంచాయతీ కార్యదర్శికి రూ.500 లంచం ఇచ్చినట్లు తెలియడంతో ఆ లంచం డబ్బును ఆ అధికారి నుంచి 1100 రియల్ టైం గవర్నెన్స్ బృందం వసూలు చేయించింది. ఆమెకే కాకుండా మరో 10 మంది లబ్ధిదారులకు లంచం డబ్బు ఆ అధికారి వెనక్కి ఇచ్చేశాడు. గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో ఒక పౌరుడు, డెత్ క్లెయిమ్ కోసం రూ. 500 లంచం రూపంలో చెల్లించగా.. ఆ డబ్బును కూడా లంచం తీసుకున్న వ్యక్తి నుంచి ఇప్పించారు. రియల్ టైం గవర్నెన్స్ (ఆర్టీజీ) ద్వారా 20వేల సీసీ కెమెరాలు అనుసంధానం చేసి ముఖ్యమంత్రి రాష్ట్రంలోని అన్ని కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేస్తున్నారు. 88 వేల మంది ఉద్యోగులను ఈ–ట్రాకర్ పరిధిలోకి తీసుకొచ్చి వారి దగ్గర ఉన్న స్మార్ట్‌ఫోన్‌ల సాయంతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారి పనితీరును పర్యవేక్షించగలుగుతున్నారు. రాష్ట్రానికి జీవనాడి పోలవరం ప్రాజెక్టు కోసం ప్రత్యేకంగా స్క్రీన్ ఏర్పాటు చేసి కార్యాలయం నుంచే ప్రాజెక్టు పనులను పర్యవేక్షిస్తున్నారు. కేవలం నగర, పట్టణ ప్రాంతాలే కాకుండా గ్రామీణ ప్రాంతాలకు సంబంధించి సమస్త సమాచారం ఆర్టీజీతో అనుసంధానమై ఉంటుంది. దేశంలోనే మొదటిసారిగా ప్రవేశపెట్టి మంచి ఫలితాలను ఇస్తున్న ఈ కార్యక్రమాన్ని రాష్ట్రపతి సైతం అభినందించారు. కాల్‌సెంటర్ పనితీరుపై కూడా అన్ని వర్గాల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కాల్ సెంటర్ ప్రారంభించిన నాటి నుంచి ప్రభుత్వ పథకాలపై ప్రజల అభిప్రాయాలు తెలుసుకుని మరింత సమర్థవంతంగా నిర్వహించుకునేందుకు దోహదపడుతుంది. కాల్‌సెంటర్ 1100 ప్రతిపక్షంగా వ్యవహరిస్తోంది. వైసీపీ ప్రతిపక్షంగా వైఫల్యం చెందినా ఆ స్థానాన్ని కాల్‌సెంటర్ పోషిస్తోంది.



రియల్ టైం గవర్నెన్స్ (ఆర్టీజీ) ద్వారా 20వేల సీసీ కెమెరాలు అనుసంధానం చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలోని అన్ని కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేస్తున్నారు. 88 వేల మంది ఉద్యోగులను ఈ–ట్రాకర్ పరిధిలోకి తీసుకొచ్చి వారి దగ్గర ఉన్న స్మార్ట్‌ఫోన్‌ల సాయంతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారి పనితీరును పర్యవేక్షించగలుగుతున్నారు. దేశంలోనే మొదటిసారిగా ప్రవేశపెట్టి మంచి ఫలితాలను ఇస్తున్న ఈ కార్యక్రమాన్ని రాష్ట్రపతి సైతం అభినందించారు.

రాబోయేది విజ్ఞాన ఆధారిత సమాజం. కాబట్టి మారుతున్న విజ్ఞానాన్ని అవపోశన పట్టి, మన సామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు పెంచుకోవాలి. నాయకుడికి ఎప్పుడూ ముందుచూపు ఉండాలి. రేపటి సవాళ్లను నేడే పసిగట్టగలగాలి. ఉమ్మడి రాష్ట్రంలోనూ హైటెక్ సిటీని నిర్మించి సాంకేతికంగా రాష్ట్రాన్ని ప్రపంచ పటంలో నిలిపినప్పుడు బిల్‌గేట్స్ వంటి వారు చంద్రబాబును ఇక్కడకు వచ్చి అభినందించడం మనం చూశాం. హైదరాబాద్ సైబరాబాద్‌గా విఖ్యాతి గాంచిందంటే బాబు దార్శనికత ఫలితమే. సాంకేతికను అందిపుచ్చుకుని ముందుకెళ్తున్న సీఎం నిర్ణయాలను రాష్ట్రంలోని ప్రతి ఒక్క పౌరుడు స్వాగతిస్తున్నారు. మెరుగైన ఫలితాలు సాధించాలంటే పనితీరు సమర్థవంతంగా ఉండాలని విశ్వసించే వ్యక్తి. ఇంటర్‌నెట్‌లో నిత్యం ప్రవహించే సమాచారాన్ని ఎప్పటికప్పుడు వినియోగించుకుంటూ.. పోటీ ప్రపంచంలో నవ్యాంధ్రను ముందు నిలిపారు. దేశంలో మొదటిసారిగా ప్రవేశపెట్టి మంచి ఫలితాలను ఇస్తున్న రియల్‌టైమ్ గవర్నెన్స్‌ను రాష్ట్రపతి సైతం అభినందించారు. అంధకారంలో ఉండిపోతుందనుకున్న రాష్ట్రంలో సాంకేతిక వెలుగులు నింపారు. చంద్రబాబు ఒక ఆలోచనను ఆచరణలోకి తీసుకురావడం సామాన్య విషయం కాదు. కానీ తన ప్రతి ఆలోచనకు నిర్మాణాత్మకమైన రూపాన్నిస్తూ నవ్యాంధ్రను డిజిటల్ ఆంధ్రప్రదేశ్ దిశగా పరుగులు పెట్టిస్తున్న నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు. అందుకే ఒక రైతుబిడ్డ నేడు ఫాదర్ ఆఫ్ ఈ–గవర్నెన్స్‌గా, ఐటీ మ్యాన్ ఆఫ్ ది మిలీనియంగా విమర్శకుల చేత సైతం ప్రశంసలు అందుకుంటున్నారు.

■ టి.డి. జనార్థనరావు
ఎమ్మెల్సీ, టీడీపీ జాతీయ కార్యాలయ సమన్వయ కార్యదర్శి

జనవాక్యం

దుందుడుకు ప్రకటనలు తగదు!

వ్యవసాయ విశ్వవిద్యాలయాలను మూసివేయాలంటూ పకృతి సేద్యం ప్రచారకర్త సుభాష్ పాలేకర్ చేసిన ప్రకటన పూర్తిగా బాధ్యతారాహిత్యం, అవాంఛనీయం. ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం వ్యవసాయ రంగంలోనూ ఎంతో అందుబాటులోకి రావటం ,వ్యవసాయం లాభసాటిగా సాగటానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను రైతాంగం సద్వినియోగం చేసుకోవాలి. ఈ స్థితిలో వ్యవసాయ శాఖ కృషిని తక్కువ చేసి మాట్లాడటం సరికాదు. సరైన నీటిపారుదల లేని భూములకు, ఆధునిక వ్యవసాయ పద్ధతులకు అనుగుణంగా లేని భూములకే పకృతి వ్యవసాయం పరిమితం కావాలి. అసలు పకృతి వ్యవసాయానికి, సేంద్రీయ వ్యవసాయానికి తేడాలను కూడా పాలేకర్ గందరగోళం చేస్తున్నారు. కావున, రాష్ట్ర ప్రభుత్వం మరింత స్పష్టతతో రైతాంగానికి సలహాలు, సూచనలు ఇవ్వాలి. ఎవరికి తోచిన విధంగా వారు మాట్లాడటం, అటువంటి వారిని రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహించటం రైతాంగానికి మరిన్ని కష్టాలు కలిగించడమే అవుతుంది.

– గరిమెళ్ళ రామకృష్ణ
ముస్తాబాద్, కృష్ణా జిల్లా

ఇది సబబేనా?

ప్రభుత్వమే నడిపిస్తున్న పాఠశాలల్లో ఫీజులు తక్కువ. మరి ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులు నియంత్రించాలని కోరుకునే తల్లిదండ్రులు తమ పిల్లల్ని వాటిలో చేర్పించితే సరిపోతుంది కదా? అలా చేర్పించరు. ఎందుకంటే ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందదు అన్న నమ్మకం వారిలో ఉంది కాబట్టి. మరి ఏ ప్రభుత్వమైతే తమ పిల్లలకు నాణ్యమైన విద్య అందించలేకపోతుందో, అదే ప్రభుత్వం కార్పొరేట్ పాఠశాలల ఫీజులను నియంత్రిస్తుందని వీళ్లు ఎలా నమ్ముతున్నారో అర్థం కాదు. నమ్మినారా, లేదా అన్న విషయం పక్కన పెడదాం. అసలు మనకు స్కూల్ ఫీజులు తగ్గించమని అడిగే హక్కు ఉందా అనేది చూద్దాం. మనం ఒక స్టార్ హోటల్‌కు వెళతాం. అక్కడ బిర్యానీ రేటు ఎక్కువగా ఉందని ఏనాడైనా ప్రభుత్వానికి కంప్లయింట్ ఇచ్చామా? ఆ హోటల్‌లో ధరలు నియంత్రించమని ఎప్పుడైనా కోరామా? ప్రభుత్వం అందుకోసం కమిటీ లాంటిది ఏదైనా వేసిందా? అలాంటి డిమాండ్ న్యాయమైనదని మనకు అనిపించడం లేదనుకుంటా! హోటల్‌లో ధరలు నియంత్రించమని అడగలేని మనం, స్కూల్ ఫీజులు నియంత్రించమని ఎందుకు అడుగుతున్నాం? ఒక పక్క తక్కువ ఫీజులకే విద్యనందించే ప్రభుత్వ స్కూళ్లు ఉన్నాయి. ఆ స్కూళ్లలో నాణ్యత ఎందుకు లేదని మనమెందుకు ప్రభుత్వాన్ని ప్రశ్నించడం లేదు? అక్కడ ప్రశ్నించకుండా ప్రైవేటు బాట పట్టి, ఇప్పుడు ఫీజులు నియంత్రించండని ప్రభుత్వాన్ని అడుగుతున్నాం. ఇది సబబేనా? మన వ్యవహారం అర్థం చేసుకున్న ప్రభుత్వాలు కమిటీలు వేసి కాలయాపన చేస్తున్నాయి. సమస్యను పరిష్కరిస్తున్నట్టు నటిస్తున్నాయి. కానీ నిజంగా కావాల్సింది ఏమిటి అన్నది మనం ప్రశ్నించుకోవడం లేదు. నాణ్యమైన విద్యను ప్రభుత్వమే అందిస్తే అసలు ఈ గొడవ ఉండదు కదా?

– జి. ఓం ప్రకాష్ రెడ్డి, ఓయూ

వ్యాసాలు, ఉత్తరాలు పంపవలసిన మెయిల్:
editpage@andhrajyothy.com

ప్రత్యామ్నాయ సాహిత్య సృజన

అంతర్గత చలనాన్ని సామాజిక శాస్త్రాలు పట్టగలవా అన్నది ప్రశ్నార్థకమే. సమాజంలో మనిషి, మానవ సంబంధాలు నిత్య జీవితంలో ఎలా మారుతాయన్నది సాహిత్యమే పట్టగలదు, దానిని భిన్న ప్రక్రియల్లో వ్యక్తీకరించగలదు. మారుతున్న సంబంధాల్లోని సున్నిత అంశాలను దర్శిస్తూ సమాజం ఎటువైపు ప్రయాణం చేస్తున్నది, ఎటువైపు పోవాలనే దార్శనికత వహించడం సాహిత్యానికే సాధ్యమవుతుంది.



విప్లవ రచయితల సంఘం 26వ మహాసభలను పాలమూరు పట్టణంలో ఈ నెల 13, 14న నిర్వహించాలని నిర్ణయించుకున్నది. మొన్నమొన్ననే ప్రపంచ తెలుగు మహాసభలు ఆర్భాటంగా నిర్వహించిన తెలంగాణ ప్రభుత్వం, భాష పట్ల సాహిత్యం పట్ల తన అభిమానాన్ని, గౌరవాన్ని ప్రకటించుకున్నదని భావిస్తే, ప్రతిఘటనా సాహిత్యం పట్ల అలాగే విప్లవసాహిత్యం పట్ల అంతే గౌరవం చూపుతుందని ఆశిద్దాం. ప్రపంచ తెలుగు మహాసభలు పోతన, కాళోజీ, శ్రీశ్రీ లాంటి వాళ్ళను గుర్తుచేసుకున్నది. పోతన అప్పటి రాజ్యాధికారాన్ని ధిక్కరించి తన రచనను రాజ్యానికివ్వడానికి నిరాకరించాడు. తెలంగాణకి తెలుగుసాహిత్యానికి పోతన ఒక గౌరవప్రదమైన గర్వనీయమైన చిహ్నంగా మారాడు. కాళోజీ, శ్రీశ్రీల గురించి రాయాల్సిన అవసరం లేదు. శ్రీశ్రీ విరసం స్థాపకుల్లో ఒకరు, కాళోజీ జీవితకాలం విరసానికి హితుడు, సన్నిహితుడు. వీళ్ళంతా విప్లవ సాహిత్య వారసులు. అన్ని సమాజాల్లో సాహిత్యంలో స్పష్టంగా రెండు పాయలుంటాయి; ఒకటి; గతాన్ని రొమాంటిసైజ్ (Romantisize) చేసి అధికారంలో ఉండే వాళ్ళ అభిమానాన్ని చూరగొనే తాపత్రయం ఉన్నవాళ్ళు; రెండు, భవిష్యత్ మీద విశ్వాసంతో ఒక మెరుగైన, మానవీయ సమసమాజ స్వప్నాన్ని కలిగి పీడితుల పట్ల నిలబడి ఒక నూతన సమాజంకొరకు, నూతన మానవుడికొరకు ప్రసవ వేదన పడి ప్రజాస్వామ్యాన్నిసృష్టించే సాహిత్యకారులు. రెండో కోవకు చెందిన సాహిత్య ప్రవాహ నావికుల సంస్థ విరసం.

ఈ సాహిత్యసభలు ఈ పర్యాయం దేశంలో పెరిగిపోతున్న ఫాసిస్టు శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, దాని మూలాలను వెతకాలనే కృషే కాక ఈ శక్తుల పునాదులు బ్రాహ్మణీయ హిందూత్వ భావజాలంలో అంతర్లీనంగా ఉన్నాయని, ఈ శక్తులను అడ్డుకోవాలని, దానికి ప్రతిఘటనా సాహిత్య సృష్టి, అవసరాన్ని విరసం చర్చించ తలపెట్టింది. హిందూ బ్రాహ్మణీయ భావజాలం అంటే హిందువులందరికీ, బ్రాహ్మణులందరికీ వ్యతిరేకం కాదు. హిందువులు హిందూత్వవాదులు ఒకటే కాదు, అలాగే బ్రాహ్మణీయత అంటే బ్రాహ్మణులందరికీ వ్యతిరేకం కాదు. అన్ని సమూహాల్లో ఉన్నట్లే బ్రాహ్మలలో కూడా పేదవాళ్ళున్నారు, మంచి వాళ్ళున్నారు, అహంకారంతో మిగతా అన్ని సమూహాలు తమకంటే తక్కువ అనుకునే అహంభావులున్నారు. తమకంటే జ్ఞానులు లేరని విపరీతమైన వివక్ష పాటించే వాళ్ళూ ఉన్నారు. సమస్య బ్రాహ్మణుడు కాదు బ్రాహ్మణీయ భావజాలం. ఈ భావజాలం మానవత్వానికి వ్యతిరేకం. తనతో విభేదించే వారి తలలనే నరకమంటుంది. ఈ భావజాలమే కల్బుర్గీ, దభోల్కర్, పన్సారే ప్రాణాలను తీసుకుంది. గౌరీ లంకేశ్ మహిళ అని కూడా గౌరవం లేకుండా ఒక సాహస పాత్రికేయురాలిని చంపింది. ఇది రోహిత్ వేముల ప్రాణం తీసుకుంది. చాలాకాలం హిందూత్వ అంటే మైనారిటీలకు వ్యతిరేకం అనే ఒకభావన ఉండేది. గత మూడు నాలుగు సంవత్సరాల కాలంలో ఇది మానవీయ విలువలకు, హేతువుకు, శాస్త్రీయ పద్ధతులకు, అంతకుమించి మనుషులను ప్రేమించేవాళ్ళను ద్వేషిస్తుందనేది క్రమక్రమంగా సామాజిక అవగాహనలోకి అనుభవంలోకి వస్తున్నది. ఈ భావజాలం అంచెలంచెల వ్యవస్థను బలపరుస్తుంది. ఇది శ్రమ ఆధారిత వర్గాలకు వ్యతిరేకం. ఈ భావజాలమే దళితుల మీద దాడులు, మహిళలపై హింసపెరగడానికి కారణం. ఇది సూరేపల్లి సుజాతపై జుగుప్సాకర భాష ఉపయోగంతో ప్రారంభమై పూనా దగ్గరి భీమా కోరెగాంలో ఆత్మగౌరవ చారిత్రక జ్ఞాపకం మీద దాకా దాడులు చేస్తుంది. ఇది కొందరు మనుషులను పశువుల కంటే హీనంగా చూస్తుంది. ఒక్కమాటలో ఇది మనిషిని మనిషిగా బతకనివ్వదు. ఇది రాజ్యాధికారం చేజిక్కిన క్షణం నుండి అన్ని ప్రజాస్వామిక చిహ్నాలను, సంస్థలను కూలగొడుతున్నది. అన్నింటికి మించి అమానవీయ కులవ్యవస్థను స్థిరీకరించి మనువును పునఃప్రతిష్ఠించాలని చాలా కష్టపడుతున్నది. ఈ మొత్తం భావజాల పునాదులను పెకిలించి, ఇవ్వాళ మన చుట్టూ అల్లుకుంటున్న అమానవీయ, అమానుష కలుషిత వాతావరణానికి వ్యతిరేకంగా పోరాడే శక్తులకు అండగా ఉండే సాహిత్యాన్ని ప్రోత్సహించడాన్ని విరసం సభలు చర్చిస్తాయి. ఈ ఘర్షణని ఎదుర్కొనే ప్రత్యామ్నాయ సాహిత్య ద్వారాలను ఆవిష్కరించే కృషి చేస్తుందని నేను భావిస్తున్నాను.

బ్రాహ్మణీయ హిందూత్వ భావజాల పునాదులను నిశితంగా పరిశీలించి, వాటి మూలాలను ప్రశ్నించి జీవితకాలమంతా పోరాడినవాళ్ళలో అంబేద్కర్‌కు అగ్రస్థానముంది. అస్పృశ్యతకి, వివక్షకు, కులవ్యవస్థకు మూలాలను తెలుసుకునే క్రమంలో హిందూ మత గ్రంథాలను అధ్యయనం చేసాడు. అమానవీయమైన మనుస్మృతిని దగ్ధం చేశాడు. కులాన్ని సమర్థించిన ప్రతి రచనను, వాదనను, తత్వాన్ని, సిద్ధాంతాన్ని ప్రశ్నిస్తూ, తిరస్కరిస్తూ కులరహిత సమాజాన్ని స్వప్నించి జీవిత కాలమంతా తన లక్ష్యం కొరకు పోరాడాడు. కులవ్యవస్థ అభివృద్ధికి, మార్పుకు, నూతన సమాజ నిర్మాణానికి బలమైన ప్రతిబంధకమని వివరిస్తూ విస్తృతంగా రాసాడు, మాట్లాడాడు. సమాజాన్ని ఎడ్యుకేట్ చేసే అరుదైన కృషి చేసాడు. ఆ క్రమంలోనే మనం ఒక విప్లవాత్మకమైన మార్పు సాధించినా హిందూత్వ శక్తులు ప్రతిఘాత విప్లవాన్ని (Counter Revolution) చేసే సమర్థులు అని విశ్లేషించాడు. దానికి బౌద్ధాన్ని మనువాదం ఎలా ధ్వంసం చేసిందో సవివరంగా రాసాడు. అంతేకాక ఫాసిజం ప్రమాదాన్ని స్వాతంత్ర్యోద్యమ కాలంలోనే దేశ ప్రజలను హెచ్చరించిన దార్శనికుడు డాక్టర్ అంబేద్కర్. ఈ దేశంలో విప్లవ ప్రజాస్వామ్య శక్తులు అంబేద్కర్ రచనలను ఎంత సీరియస్‌గా పరిగణించాలో అంత సీరియస్‌గా అధ్యయనం చేయలేదనే విమర్శకు సంతృప్తికర సమాధానం ఇవ్వవలసి ఉంది. నిజానికి ఇప్పుడు నెలకొన్న సాలెగూడు సంబంధాల నేపథ్యంలో డాక్టర్ అంబేద్కర్ రచనలను సమగ్రంగా మూల్యాంకనం చేయవలసిన అవసరముంది.

సాహిత్యం మానవ సమాజం కనుక్కొన్న ఒక అద్భుత ప్రక్రియ. ఆదిమ సమాజం నుండి ఆధునిక సమాజాల దాకా అన్ని కాలాల్లో, అన్ని దశల్లో మానవ చైతన్యాన్ని నిర్దేశించి నిర్బంధించిన పాత్ర ఒకవైపు, చైతన్యాన్ని ఉన్నతీకరించి సమాజం ముందుకు వెళ్ళడానికి మార్గనిర్దేశం చేసే పాత్ర మరోవైపు సాహిత్యం నిర్వహించింది, నిర్వహిస్తూనే ఉంది. సాహిత్యంలో సామాజిక అనుభవం నిక్షిప్తమై ఉంటుంది. రామాయణ మహాభారతాల లాంటి క్లాసిక్స్‌లో కూడా, మతపర అంశాలను పక్కకు పెడితే అప్పటి సమాజపు రూపురేఖలు, విలువలు, మంచిచెడుల ఘర్షణ చూడవచ్చు. మార్క్సిస్టు శాస్త్రంలో సమగ్రమైన సాహిత్య సిద్ధాంతం (Literaray theory) లేదనే ఒక విమర్శ ఉంది. అది ఏమైనా మార్క్స్ తన మేధో జీవిత ఆరంభంలోనే కవి కావాలని కలలు కని, మనిషి తత్వాన్ని అర్థం చేసుకోవాలనే అన్వేషణలో భాగంగా తత్వశాస్త్రంలోకి ప్రవేశించి, అక్కడి నుండి చరిత్ర గమనాన్ని అధ్యయనం చేసే క్రమంలో చారిత్రక గతితార్కిక భౌతిక అధ్యయన పద్ధతిని అభివృద్ధి చేసాడు. అదేక్రమంలో విస్తృత సాహిత్య అధ్యయనాన్ని కూడా చేసాడు. అధ్యయనంలో వర్గ దృక్పథం ప్రధానమైనా, పాలకవర్గ సాహిత్యాన్ని పరిశీలించి సామాజిక అవగాహనకు ప్రయోజనకరంగా ఉండే అంశాలను చాలా ఒపెన్ మైండ్ (open mind)తో స్వీకరించాడు. ఉదాహరణకు బాల్జాక్ (Balzac) రాజరిక వ్యవస్థ సమర్థకుడైనా, ఆయన రచనల్లో ఉండే విశిష్టతను ప్రశంసించాడు. విరసం లాంటి సంస్థలు పాలకవర్గ సాహిత్యాన్ని విస్మరించకుండా, నిరంతరంగా అంచనా వేయడం, ఆ వర్గాల విలువలని, దృక్పథాలని కొత్తగా వస్తున్న సాంకేతిక మార్పులను చారిత్రక గతితార్కిక గీటురాయి మీద విమర్శనాత్మకంగా పరిశీలించవలసిన అవసరముంది. మతోన్మాదం పెరగడానికి, పెంచడానికి పాలకవర్గ సాహిత్యం నిర్వహిస్తున్న పాత్రను దాని ప్రభావాన్ని, ప్రభావం చేసే ప్రక్రియను అంచనా వేసే అవసరాన్ని గుర్తించాలి.

ఒక సామాజిక శాస్త్ర విద్యార్థిగా, సాహిత్యమన్నా సాహిత్యకారులన్నా నాకు చాలా గౌరవముంది. కానీ నాకు సాహిత్యంలో ప్రవేశం చాలా తక్కువ. కార్యకారణ సంబంధాలను వివరించడానికి సామాజిక శాస్త్రాలు కృషి చేస్తాయి. సమాజంలో వస్తున్న మార్పులను ఒక బిందువు నుండి ఇంకొక బిందువు మధ్య వచ్చిన మార్పును విశ్లేషించే ప్రయత్నం చేస్తాయి. కాని ఆ ప్రక్రియ అంతర్గత చలనాన్ని ఈ శాస్త్రాలు పట్టగలవా అన్నది ప్రశ్నార్థకమే. సమాజంలో మనిషి, మానవ సంబంధాలు నిత్య జీవితంలో ఎలా మారుతాయన్నది సాహిత్యమే పట్టగలదు, దానిని భిన్న ప్రక్రియల్లో వ్యక్తీకరించగలదు. మారుతున్న సంబంధాల్లోని సున్నిత అంశాలను దర్శిస్తూ సమాజం ఎటువైపు ప్రయాణం చేస్తున్నది, ఎటువైపు పోవాలనే దార్శనికత వహించడం సాహిత్యానికే సాధ్యమవుతుంది.


సమాజంలోని నిరంతర ఘర్షణలో నిజమైన సాహిత్యం ప్రజలపక్షం వహిస్తుంది. అంటే భవిష్యత్ సమాజపు రూపురేఖల్ని, స్వరూపాన్ని ప్రస్తుత సమాజ గర్భంలో చూస్తుంది. అందుకే విప్లవ సాహిత్యానికి మనిషి మీద, మార్పు మీద చాలా విశ్వాసముంటుంది. ప్రస్తుత ఘర్షణలోని చలన సూత్రాలను దర్శించడమే కాక, మనిషి ప్రవృత్తి అంతరాళాలను వెతుకుతూ మానవ జీవిత అర్థాన్ని, బాలగోపాల్ అన్నట్లు, దానిలోని ఖాళీలను పూర్తిచేసే లేదా పరిపుష్టి చేసే బాధ్యత సాహిత్యం మీద ఉంటుంది. నూతన మానవుడు అన్నప్పుడు పరిపూర్ణ మానవుడు అనే ఒక భావన, లేదా ఆకాంక్ష స్పష్టంగానో అస్పష్టంగానో సాహిత్య సృజనలో ఉంటుంది, ఉండాలి.

సమాజంలోని అన్ని సమున్నత మానవ విలువలను కాపాడడం విప్లవ సాహిత్య బాధ్యత అని ఒక ప్రసంగంలో వి.వి. వ్యాఖ్యకు ఇప్పుడున్నంత ప్రాధాన్యం బహుశా గతంలో ఎప్పుడూ లేదు. ఇవ్వాళ మానవ సంబంధాల్లోని అన్ని విలువలు ధ్వంసం అవుతున్నవి. సామ్రాజ్యవాద ప్రేరేపిత అభివృద్ధి నమూనా మన దేశంలోని మతోన్మాదం జతగట్టి మనిషిని నిలువునా కూల్చే కార్యక్రమంలో నిమగ్నమై ఉన్నారు. అన్ని విలువల మథనం జరుగుతున్నది. ఇలాంటి దశలోనే నూతన విలువలకు కావలసిన భూమిక ఏర్పడుతుంది. మన కళ్ళ ముందే కుటుంబ వ్యవస్థ కూలిపోతున్నది, మహిళలపై హింస పెరిగింది, దళితులపై దాడులు పెరిగాయి. కులవ్యవస్థ వికృతంగా మారింది, స్నేహాలు, ప్రేమలు, విశ్వాసాలు స్థిరంగా నిలబడే పరిస్థితి లేదు. రైతాంగం విలవిల కొట్టుకుంటున్నది, నిరుద్యోగులు నిరాశతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. విద్యావ్యవస్థను చిన్నాభిన్నం చేస్తున్నారు. వైద్యం సూపర్ బజార్‌లా మారింది. మతం ఒక విశ్వాసంగా కాక విద్వేషంగా మారింది. రాజ్యం తన సాయుధ బలగాల మీద ఆధారపడి పాలనను నడుపుతున్నది. రాజ్యాన్ని ప్రశ్నిస్తే నిండు ప్రాణాలను తీస్తున్నది. ఈ మహాసభలు జరుగుతున్న జిల్లాలో పురుషోత్తం, కనకాచారి, మునెప్ప లాంటి మంచి మనుషులను గూండాలతో చంపించింది. మద్దిలేటి ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా హింసించింది. ఇది ఒక వ్యవస్థ అవసాన దశే కావచ్చు, అదే సందర్భంలో ఇది ఒక నూతన సమాజానికి ప్రసవ వేదనే కావచ్చు. విరసం సాహిత్య సృజనలో ఇవన్నీ సాహిత్య వస్తువు కావాలి. పాలమూరు సభలు ప్రజాసాహిత్యాన్ని సుసంపన్నం చేసి, సామ్రాజ్యవాదం, మతం గుప్పిట్లో బంధింపబడ్డ మానవ సంబంధాల విముక్తి దిశగా ముందుకు సాగుతాయని విశ్వసిద్దాం.

■ ప్రొఫెసర్ జి. హరగోపాల్

కొత్త పబ్లిక్ సెక్టార్

భరతవాక్యం



■ భరత్ ఝున్‌ఝున్‌వాలా

భారత ఆర్థిక వ్యవస్థ ర్యాంకింగ్‌ను మెరుగుపరచేందుకు అంతర్జాతీయ రేటింగ్ సంస్థలు మరల మరల తిరస్కరిస్తూనే వున్నాయి. ఎయిర్ ఇండియా లాంటి నష్టాల్లో నడుస్తున్న ప్రభుత్వరంగ సంస్థలు (పీఎస్‌యూ), నిరర్థక ఆస్తులు పెరిగిపోతున్న ప్రభుత్వరంగ బ్యాంకుల (పీఎస్‌బీ) భారం మోయవలసిరావడం వల్లే మన ఆర్థికవ్యవస్థకు ఎంతకూ మంచి ర్యాంక్ లభించడం లేదు. నిజానికి ప్రభుత్వరంగ సంస్థల ప్రయోజనం తీరిపోయింది. వాటిని సత్వరమే ప్రైవేట్ రంగానికి అప్పగించడం అన్నివిధాలా శ్రేయస్కరం.

పరిశ్రమలను నిర్వహించడం ప్రభుత్వ బాధ్యత కాదని ప్రణాళికాబద్ధ ఆర్థిక విధాన మార్గదర్శకులలో ఒకరైన సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య అన్నారు. ప్రైవేట్ రంగమే పరిశ్రమలను నడపాలని ఆయన స్పష్టం చేశారు. అయితే ఆ కార్యభారాన్ని పూర్తిగా ప్రైవేట్ రంగంపైనే మోపడమూ సమంజసం కాదని ఆయన అన్నారు. పరిశ్రమల నిర్వహణలో ప్రైవేట్ రంగానికి సహాయ సహకారాలను అందించడంలో ప్రభుత్వం క్రియాశీలంగా వ్యవహరించాలని విశ్వేశ్వరయ్య విశదీకరించారు. కొత్త పరిశ్రమలను ప్రారంభించడానికి వ్యవస్థా నిర్మాణ సామర్థ్యం, సమస్యలకు వెరవకుండా సాహసించే ప్రవృత్తి ఎంతైనా అవసరం. లాభాల మాట అటుంచి, మదుపు చేసిన సొమ్మైనా తిరిగిరాదేమోనన్న భయంతో ప్రైవేట్ రంగం కొత్త పరిశ్రమల ఏర్పాటుకు సహజంగా వెనుకాడుతుంది. కనుక ప్రభుత్వమే ప్రయోగాత్మక ప్రాతిపదికన కొత్త పరిశ్రమలను ఏర్పాటు చేసి, అవి విజయవంతమయినప్పుడు వాటిని ప్రైవేట్ రంగానికి అప్పగించాలని విశ్వేశ్వరయ్య మార్గనిర్దేశం చేశారు. ఈ దార్శనికత వెలుగులో ప్రభుత్వ రంగాన్ని సరికొత్తగా చూద్దాం.

శాటిలైట్ డెలివరీ, ఇమేజరీ అండ్ కమ్యూనికేషన్స్‌లో భారతీయ అంతరిక్ష పరిశోధన, రక్షణ రంగ శాస్త్రవేత్తలు గణనీయమైన పురోగతిని సాధించారు. ఇస్రో మొదలైన సంస్థలకు వ్యాపార దృక్పథం అంతగా లేనందున ఈ అధునాతన సాంకేతికతా సామర్థ్యాలను వ్యాపారపరంగా వినియోగించుకోవడంలో విఫలమవుతోంది. ఈ సేవలను ప్రపంచ వ్యాప్తంగా విక్రయించేందుకు ప్రభుత్వరంగంలో వెంటనే ఒక కొత్త సంస్థను ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నది.

జన్యు, జీవ సాంకేతికతల అభివృద్ధిలో మన శాస్త్రవేత్తలకు ప్రశంసనీయమైన నైపుణ్యాలు ఉన్నాయి. ఈయితే ఈ రంగాల్లో పరిశోధన చాలా చిక్కులతో కూడుకొని వుంటుంది. ఒక కొత్త వైజ్ఞానిక సత్యాన్ని ఆవిష్కరించేందుకు అనేకానేక ప్రయోగాలు చేయవలసి వుంటుంది. ఈ ప్రయోగాలకు భారీ మొత్తంలో నిధులు అవసరమవుతాయి. భారతీయ ప్రైవేట్‌రంగం ప్రస్తుత దశలో ఇటువంటి ప్రయోగాలకు ఆర్థిక మద్దతునివ్వగల స్థితిలో లేదు. ఈ అధునాతన సాంకేతికతలను అభివృద్ధిపరచి, వ్యాపార ప్రయోజనాలకు ఉపయోగించుకొనేందుకై ఒక పీఎస్‌యూను నెలకొల్పాలి. మోన్‌శాంటోకి దీటైన ఒక కంపెనీని మన ప్రభుత్వ రంగంలో ఎందుకు నెలకొల్పకూడదు?

కొత్త తరం ఇంటర్నెట్ రూపుదిద్దుకొంటోంది. ప్రస్తుత ఇంటర్నెట్‌ను అమెరికా ప్రభుత్వ ఆర్థిక సహాయంతో అభివృద్ధి పరిచారు. మరి సరికొత్త ఇంటర్నెట్ సాంకేతికత అభివృద్ధికి భారత ప్రభుత్వం ఎందుకు నేతృత్వం వహించకూడదు? అమెరికాకు అయ్యే వ్యయంలో కేవలం ఒక స్వల్ప భాగంతోనే మనం ఆ కొత్త సాంకేతికతలను అభివృద్ధి పరచగలం. అయితే ఇందుకు మనం ముందుగా ప్రభుత్వ రంగంలో ఒక ఇంటర్నెట్ డెవలెప్‌మెంట్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి.

ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీవో) నియయ నిబంధనలను అర్థం చేసుకొని, తమ సమస్యలు, అవసరాలను వివరించడం చాలా వర్ధమాన దేశాలకు అంత తేలికైన వ్యవహారంగా లేదు. ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఈ విషయంలో తోడ్పడేందుకు డబ్ల్యూటీవో ఆధార సేవల సంస్థ నొకదాన్ని నెలకొల్పాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. అమెరికాలో ప్రజలకు, విధాన నిర్ణేతలకు నివేదించేందుకై పలు వర్ధమాన దేశాలు అ అగ్రరాజ్యంలోని లాబీయింగ్ సంస్థలను ఉపయోగించుకొంటున్న విషయం మనకుతెలుసు. మన ప్రతిపాదిత కంపెనీ డబ్ల్యూటీవోలో అటువంటి సేవలను సమకూర్చాలి. ఆ కంపెనీలో ఒక న్యాయ విభాగం కూడా ఉండాలి. డబ్ల్యూటీవో వివాదాల విచారణ సంఘం ఎదుట తమ వాదనలను వినిపించేందుకు వర్ధమాన దేశాలకు అవసరమైన సహాయ సహకారాలను అందించడం ఈ సంస్థ బాధ్యతగా ఉండాలి. డబ్ల్యూటీవోలో అంతర్గతంగా సంభవిస్తున్న సంఘటనలపై సమాచారం కొరత తీవ్రంగా ఉన్నది. ఈ లోటును తొలగించేందుకై వ్యాపారవేత్తలు, ఎగుమతిదారులు, ప్రభుత్వాధికారులు, అటార్నీలకు ఎప్పటికప్పుడు తాజా సమాచారాన్ని సమకూర్చేందుకు అవసరమైన జర్నల్స్‌ను మన ప్రతిపాదిత సంస్థ ప్రచురించాలి. అభివృద్ధి చెందుతున్న దేశాల అభిప్రాయాలను తీర్చిదిద్దడంలో భారత్ కీలక పాత్ర వహించేందుకు ఇటువంటి సంస్థ విశేషంగా తోడ్పడగలదు.



ప్రభుత్వమే ప్రయోగాత్మక ప్రాతిపదికన కొత్త పరిశ్రమలను ఏర్పాటు చేసి, అవి విజయవంతం అయినప్పుడు వాటిని ప్రైవేట్ రంగానికి అప్పగించాలని మోక్షగుండం విశ్వేశ్వరయ్య మార్గనిర్దేశం చేశారు. ఈ దార్శనికత వెలుగులో ఉపగ్రహాల ఆధారిత సేవలు, జన్యు సాంకేతికతల అభివృద్ధి, ఇంటర్నెట్ నవీకరణ, విద్యా వైద్య సేవల ఎగుమతికి ప్రభుత్వ రంగంలో కొత్త సంస్థలను ఏర్పాటుచేసి ప్రభుత్వ రంగానికి ఒక సరికొత్త దిశా నిర్దేశం చేయాలి.

విద్య, వైద్య సేవలను ఎగుమతి చేసేందుకు భారత్‌కు అపారమైన శక్తి సామర్థ్యాలు ఉన్నాయి. అయితే ఈ సేవలను మనం విక్రయించలేకపోతున్నాం. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో రెండేళ్ళ మాస్టర్స్ డిగ్రీ కోర్సుకు ట్యూషన్ ఫీజు 25 లక్షల రూపాయల మేరకు ఉన్నది. విద్యార్థి ప్రయాణఖర్చులతో సహా, అందులో సగం ధరకే అటువంటి నాణ్యమైన విద్యను అందించగల సామర్థ్యం మనకు ఉన్నది. ఈ సేవలను విక్రయించేందుకు ఒక పీఎస్‌యూను నెలకొల్పాలి. ప్రపంచవ్యాప్తంగా వివిధ ఉన్నత విద్యాసంస్థల ప్రమాణాలను నిశితంగా పరిశీలించి వాటికి అంతర్జాతీయ స్థాయిలో ర్యాంక్ ఇవ్వాలి. షేర్ మార్కెట్లకు 'క్రిసిల్' ఇస్తున్న విధంగా ఆయా ఉన్నత విద్యా సంస్థలకు మన ప్రతిపాదిత సంస్థ ర్యాంకులు ఇవ్వాలి. ఆ తరువాత మిచిగాన్ విశ్వవిద్యాలయ ఎడ్యుకేషనల్ టెస్టింగ్ సర్వీస్ తరహాలో ప్రవేశ పరీక్షలు నిర్వహించాలి. ఈ పరీక్షల్లో మంచి ర్యాంకు సాధించుకున్న విద్యార్థులను మన దేశానికి తీసుకువచ్చి వారికి విద్య గరిపి, అంతర్జాతీయ స్థాయిలో ఆమోదయోగ్యమైన డిగ్రీలు, డిప్లొమాలు ఇవ్వడమే గాక జాబ్ ప్లేస్‌మెంట్ సేవలూ అందించాలి. దీనివల్ల మన విద్యారంగం ప్రతిష్ఠ ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతుంది. ఆరోగ్య భద్రతా విషయంలో కూడా ఇటువంటి సేవలను అందించాలి. హృద్రోగులకు బైపాస్ సర్జరీ ఖర్చు అమెరికాలో కంటే మన దేశంలో చాలా తక్కువగా ఉంటుంది. ఈ సానుకూల పరిస్థితులను పూర్తిగా వినియోగించుకొనేందుకై ఇండియన్ ఎడ్యుకేషన్ అండ్ హెల్త్ సర్వీసెస్ ఎక్స్‌పోర్ట్ కార్పొరేషన్‌ను ఒకదాన్ని ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ రంగానికి ఒక కొత్త దిశా నిర్దేశం చేయవలసిన సమయమాసన్నమయింది.

(వ్యాసకర్త ఆర్థికవేత్త, బెంగుళూరు ఐఐఎం రిటైర్డ్ ప్రొఫెసర్)

ఇంకెన్నాళ్లీ షాకులు?

కరెంటు చార్జీలు ఎందుకు తగ్గించరు?

1 కరెంటు లెక్కలు

'విద్యుత్తు చార్జీలు పెంచం!'... తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, చంద్రశేఖర్ రావు పదేపదే చేస్తున్న ప్రకటన ఇది! సార్లూ... ఇది పెంచే సమయం కాదు! 'ఎప్పుడు తగ్గిస్తారు? ఎంత తగ్గిస్తారు?' అని ప్రజలు ప్రశ్నిస్తున్న సమయం! ఇక... చంద్రబాబు కొత్తగా 'కరెంటు చార్జీలు తగ్గిస్తాం' అని ఒక్క అడుగు ముందుకేశారు. కానీ... అది ఎప్పటి నుంచో చెప్పడంలేదు. అంతర్జాతీయ మార్కెట్‌లో పెట్రో ధరలు ఎంతగా దిగివచ్చినా... జనంపై మాత్రం భారం తగ్గదు! విద్యుత్ చార్జీల విషయంలోనూ 'సేమ్ టు సేమ్'! గతంలో... కొనుగోలు ధరకంటే తక్కువకే సామాన్య వినియోగదారులకు కరెంటును సరఫరా చేసేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి మారిపోయింది. ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల్లో యూనిట్ కరెంటు కొనుగోలుకు విద్యుత్ సంస్థలు సగటున 4 రూపాయలు వెచ్చిస్తున్నాయి. అదే విద్యుత్ వినియోగదారులకు రూ.6 నుంచి 6.50 వరకు విక్రయిస్తున్నాయి. ఇండియన్ ఎనర్జీ ఎక్స్ఛేంజ్‌లో గతనెలలో ఉదయం 7 గంటల నుంచి 10 గంటల మధ్య యూనిట్ రూ.3.60, ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల దాకా రూ.3.31లు, సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 11 గంటల దాకా రూ.3.45లు, తెల్లవారు జామున 1 గంట నుంచి ఉదయం 6 గంటల దాకా యూనిట్ కరెంట్ రూ.1.97కే విద్యుత్ అందుబాటులో ఉంది. అంటే... విద్యుత్ కొనుగోలు ధరలు ఎంతగా దిగి వచ్చాయో అర్థం చేసుకోవచ్చు! 2015-16లో యూనిట్ కొనుగోలు వ్యయం రూ.4.46ఉండగా... 2016-17లో రూ.4.70లు, 2017-18లో రూ.4.73 చొప్పున చేరింది. ఏయేటికాయేడు విద్యుత్ విపణిలో ధరలు తగ్గుతున్నప్పటికీ చార్జీలను మాత్రం సమీక్షించడంలేదు. సింగరేణిలో థర్మల్ విద్యుత్కేంద్రం యూనిట్ రూ.3.43లకే యూనిట్ కరెంట్‌ను తెలంగాణ డిస్కమ్‌లకు విక్రయిస్తోంది. అదే తెలంగాణ జెన్‌కో థర్మల్ కేంద్రం నుంచి కొనుగోలు చేస్తే యూనిట్‌కు అయ్యే వ్యయం 4.49 రూపాయలు! కేంద్ర ఉత్పత్తి కేంద్రాల (ఎన్టీపీసీ) నుంచి రూ.3.89లకే కరెంట్ లభిస్తోంది. పర్యావరణానికి మేలు చేసే గ్రీన్‌పవర్ జాతీయ మార్కెట్‌లో మరింత చౌకగా కరెంటు లభిస్తోంది. సౌర విద్యుత్ రూ.3.15కే యూనిట్ వస్తోంది.

చీకటి రోజులు పోయినా...

రాష్ట్ర విభజనకు ముందు కరెంటుకు ఎటు చూసినా కటకటే! అప్పట్లో ఇతర రాష్ట్రాల నుంచి కరెంటు కొనుగోళ్లకోసం అర్రులు చాచారు. వాళ్లు చెప్పిందే ధర! ఇచ్చిందే మహాభాగ్యం అన్నట్లుగా కరెంటు కొన్నారు. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ ఉన్న సమయంలో ఒక్క యూనిట్ కరెంటును గరిష్ఠంగా యూనిట్ 12 రూపాయలకు కూడా కొన్నారు. నాలుగేళ్ల కిందటి దాకా ఇదే పరిస్థితి. ఇప్పుడు ఇది పూర్తిగా మారిపోయింది. సౌర, పవన విద్యుత్ అందుబాటు విపరీతంగా పెరిగింది. సౌర విద్యుత్ యూనిట్ రూ.12 నుంచి 3.15 రూపాయలకు దిగి వచ్చింది. పవన విద్యుత్‌దీ దాదాపు అదే పరిస్థితి. సంప్రదాయేతర రంగం నుంచి పోటీ పెరగడంతో థర్మల్‌కు డిమాండ్ బాగా తగ్గింది. దేశవ్యాప్తంగా అత్యధిక రాష్ట్రాల్లో విద్యుత్ మిగులులో ఉంది. ప్రస్తుతం ఉత్తరాదిలో బీభత్సమైన చలితో విద్యుత్‌కు డిమాండ్ బాగా పడిపోయింది. అదే సమయంలో దక్షిణాది రాష్ట్రాల్లో వ్యవసాయానికి, పరిశ్రమలకు విద్యుత్ డిమాండ్ యథాతథంగా ఉంది. గ్రిడ్ కనెక్టివిటీ పెరగడంతో పరస్పర వినిమయమూ సులువుగా మారింది. ఒక్కముక్కలో చెప్పాలంటే... 'కరెంటు కష్టాలు' అనే మాటకు ఇప్పుడు తావే లేదు. కొనుగోలు ధరలు గణనీయంగా పడిపోయాయి. అయినప్పటికీ... చార్జీలు మాత్రం తగ్గడంలేదు.

క్రాస్ సబ్సిడీ భారం నుంచీ ఊరట

రైతులకు ఉచిత విద్యుత్! 50 యూనిట్లలోపు గృహ వినియోగానికి తక్కువ ధర! ఎస్సీ, ఎస్టీలకు 50 యూనిట్లలో కరెంటు ఫ్రీ!... ఇలా ఇరు రాష్ట్రాల్లో పలురకాల రాయితీలు, ఉచిత పథకాలూ నడుస్తున్నాయి. ఇలా ఒకరిపై పెట్టే ఖర్చును... మరొకరి నుంచి రాబట్టడం (క్రాస్ సబ్సిడీ) సర్వసాధారణం! ఈ క్రమంలో... పారిశ్రామిక వర్గాలపైనే తొలి భారం పడేది. ఆ తర్వాతి భారం... అధికంగా విద్యుత్ వాడే గృహ వినియోగదారులపైనే! అయితే... అప్పట్లో అటు పరిశ్రమలకు, ఇటు గృహ వినియోగానికీ ఇవ్వడానికి కరెంటే లేదు. ఇళ్లకు పగలంతా కోత! పరిశ్రమలకు వారానికి రెండు మూడు రోజులు 'హాలిడే'. ఇప్పుడు... ఇళ్లలో, ఆఫీసుల్లో ఏసీలు, ఫ్యాన్లూ పగలూ రాత్రీ 'ఆన్'. పరిశ్రమలకూ ఫుల్లుగా కరెంటు! వెరసి... ఈ రంగాల నుంచి వసూలవుతున్న బిల్లు మొత్తం భారీగా పెరిగింది. అంటే, ఆదాయమూ పెరిగింది. క్రాస్ సబ్సిడీలో కలిసి వస్తోంది. అయినప్పటికీ... ఆ ఫలాలు వినియోగదారులకు లభించడంలేదు.

– ఆంధ్రజ్యోతి, అమరావతి/హైదరాబాద్

'నష్టాలు' తగ్గినా...

విద్యుత్ సంస్థలను బాగా వేదించే అంశం... 'సరఫరా నష్టాలు' (ట్రాన్స్‌మిషన్ లాస్)! ఇప్పుడు ఈ కష్టం బాగా తగ్గిపోయింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సరఫరా నష్టం 12 శాతం వరకు ఉండేది. ప్రస్తుతం నవ్యాంధ్రలో ఈ నష్టాన్ని 9 శాతానికి తగ్గించగలిగారు. రోజురోజుకూ పరిస్థితి మెరుగవుతోంది. విద్యుత్ పొదుపునకు సంబంధించి జాతీయ స్థాయిలో నవ్యాంధ్రకు అవార్డులే అవార్డులు! తెలంగాణలోనూ ఇదే పరిస్థితి. ఇక... 'విద్యుత్ చౌర్యం' అనే మాటను దాదాపు మరిచిపోయారు. తీగలకు కొక్కేలు వేయడం, మీటర్లు తిరగకుండా ఫిల్ములు పెట్టడం... ఇలాంటి రోజులకు కాలం చెల్లింది. అన్నీ ఎలక్ట్రానిక్ మీటర్లే! వినియోగించిన ప్రతి వోల్టుకూ లెక్క పక్కా! ఈ రకంగా రెండు రాష్ట్రాల విద్యుత్ సంస్థలకు బాగా కలిసి వస్తోంది. నష్టాన్ని నివారించడమంటే... ఆదాయం పెంచుకోవడమే... అయినా సరే, ఈ లాభాలను జనానికి పంచడంలేదు.

గృహావసరాలకు విద్యుత్ చార్జీలు నాడు-నేడు

యూనిట్లు	2013-14 (యూనిట్ ధర రూ.ల్లో)	2017-18
50లోపు	1.45	1.45
0-100	2.60	2.60
0-200	5.65	3.60
0-300	6.15	6.90
0-500	6.50	7.75(300 యూనిట్లు పైబడి వాడేవారికి)
500పైన	7.00	

మారిన సీన్...

- జాతీయ స్థాయిలో విద్యుత్ ధరను ఉత్పత్తిదారుడు కాకుండా .. కొనుగోలుదారుడు నిర్ణయించే పరిస్థితి వచ్చింది. అంటే... కొనేవాడు చెప్పిందే ధర.
- హైడల్, థర్మల్, సౌర, పవన విద్యుత్కేంద్రాల ఏర్పాటు గణనీయంగా పెరిగింది.
- పదేళ్ల కిందట గుజరాత్‌లో సౌర విద్యుత్ యూనిట్ ధర రూ.11. ఇప్పుడు... రాజస్థాన్‌లో యూనిట్‌కు రూ.3.45కే దొరుకుతుంది. దీనికి పోటీగా... కడపలో ఎన్టీపీసీ నిర్మించే సౌర విద్యుత్కేంద్రానికి టెండర్లను పిలిచినప్పుడు యూనిట్‌కు రూ.3.15 కోట్ చేశారు.
- రాష్ట్ర విభజన సమయానికి నవ్యాంధ్రలో రోజుకు 22 మిలియన్ యూనిట్ల విద్యుత్ లోటు ఉండేది. ఇప్పుడు ఏపీలో 12వేల మిలియన్ యూనిట్లు మిగులులోకి వచ్చింది.
- విభజన నాటికి తెలంగాణలో దాదాపు 30 మిలియన్ యూనిట్ల విద్యుత్ లోటు ఉండేది. ఇప్పుడు 'మిగులు'లోకి వచ్చింది. సింగరేణిలో థర్మల్ విద్యుత్కేంద్రం యూనిట్ రూ.3.43లకే యూనిట్ కరెంట్‌ను తెలంగాణ డిస్కమ్‌లకు విక్రయిస్తోంది. అదే తెలంగాణ జెన్‌కో థర్మల్ కేంద్రం నుంచి కొనుగోలు చేస్తే యూనిట్‌కు అయ్యే వ్యయం రూ.4.49. ఎన్టీపీసీ 3.89లకే యూనిట్ కరెంటు ఇస్తోంది.

త్వరలో చార్జీలు తగ్గిస్తాం!

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న వ్యవసాయాన్ని గట్టెక్కించేందుకు, రైతులకు గిట్టుబాటు ధర కల్పించే ందుకు చర్యలు తీసుకుంటున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. పశ్చిమ గోదావరి జిల్లా తాళ్లపూడి మండలం వేగేశ్వరపురంలో నిర్వహించిన జన్మభూమిలో చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తక్కువ పెట్టుబడితో అధిక ఉత్పత్తులను సాధించి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు యాంత్రీకరణను ప్రోత్సహిస్తున్నామని, అవసరమైతే మరో పది శాతం రాయితీ కల్పించనున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు.



పశ్చిమగోదావరి జన్మభూమిలో చేప చేత పట్టిన సీఎం చంద్రబాబు

'గత ఏడాది రాష్ట్రంలో 30 శాతం తక్కువగా వర్షపాతం నమోదైనా వ్యవసాయ రంగంలో 14 శాతం వృద్ధిని సాధించాం. రాష్ట్రంలో రైతు గౌరవాన్ని పెంచాలి. వ్యవసాయాన్ని లాభసాటి చేయాలి. వ్యవసాయంలో రాష్ట్రం దేశానికే ఆదర్శంగా ఉండాలి. దళారులతో పనిలేకుండా పంటలను నేరుగా రైతుల నుంచే కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు సీఎం తెలిపారు. రాష్ట్రాన్ని ప్రపంచంలోనే మేలిరకం విత్తనాలను అభివృద్ధి చేసే హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రాజెక్టులను ప్రారంభిస్తున్నామన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలైన డెయిరీ, పౌల్ట్రీ రంగాల్లోనూ రాష్ట్రం ముందుండాలని అన్నారు. పాల ఉత్పత్తిలో రాష్ట్రం దేశంలో నంబర్ వన్ స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. గతంలో కంటే పాల ఉత్పత్తిలో 14 శాతం వృద్ధి సాధించామన్నారు.

సంక్రాంతికి జన్మభూమికి తరలిరండి

తల్లిదండ్రులతో కలిసి ఉన్న కుటుంబాలకు అదనపు ప్రోత్సాహకాలు కల్పిస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పెళ్లైన వెంటనే తల్లిదండ్రుల నుంచి విడిపోయే విధానానికి స్వస్తి పలకాలని సూచించారు. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ మళ్లీ రావాలని ఆకాంక్షించారు. సంక్రాంతికి ప్రతి ఒక్కరూ జన్మభూమికి రావాలని పిలుపునిచ్చారు. తమ ఎదుగుదలకు కారణమైన పల్లెటూర్లలో పండుగను ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. జన్మభూమి కార్యక్రమానికి విచ్చేసిన ఎన్‌ఆర్‌ఐ మహిళలను సీఎం వేదికపైకి ఆహ్వానించి, ప్రసంగించాలని కోరగా, వారు తమ సొంత ఇంటికి వచ్చినట్టు ఉందని ఆనందం వ్యక్తం చేశారు. సీఎం స్పందిస్తూ జన్మభూమి కార్యక్రమానికి 400 మంది ఎన్‌ఆర్‌ఐలు వచ్చారని, రానున్నరోజుల్లో ఇది 40వేలకు చేరాలన్నారు.

విద్యుత్ చార్జీలు తగ్గొచ్చు

- సీఎం హామీ నెరవేరుతుందని ఆశిద్దాం
- ఏపీఈఆర్‌సీ చైర్మన్ జస్టిస్ భవానీ ప్రసాద్

అమరావతి, జనవరి 8(ఆంధ్రజ్యోతి): 'రాష్ట్ర విభజన జరిగాక విద్యుత్ రంగం చాలా కష్టాల్లో ఉండేది. అయినప్పటికీ మొదటి రెండేళ్లు 90 శాతానికి పైగా ప్రజలపై ఎలాంటి భారం వేయకుండానే డిస్కమ్‌లు వార్షిక ఆదాయ వ్యయ నివేదిక(ఏఆర్ఆర్)లు సమర్పించాయి. ఈ ఏడాది 100 శాతం అంటే.. ఏ వర్గంపైనా భారం వేయకుండా ఏఆర్ఆర్‌లు సమర్పించాయి. ఇలాంటి తరుణంలో విద్యుత్ చార్జీలు తగ్గిస్తానన్న ముఖ్యమంత్రి చంద్రబాబు మాట తొందర్లోనే నిజమవ్వాలని ఆశిద్దాం' అని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్‌సీ) చైర్మన్ జస్టిస్ గ్రంధి భవానీ ప్రసాద్ అన్నారు. విజయవాడ గుణదలలోని విద్యుత్ సౌధలో సోమవారం ఆయన ఏపీఈఆర్‌సీ సలహా మండలి, సమన్వయ మండలి సమావేశాలను ఏకకాలంలో నిర్వహించారు. ఏపీఈఆర్‌సీ సభ్యుడు పి.రఘు, ఏపీ ట్రాన్స్‌కో సీఎండీ కె.విజయానంద్, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ దినేశ్ పరుచూరి, డిస్కమ్‌ల సీఎండీలు ఎం.ఎం.నాయక్, హెచ్.వై. దొర, సలహా మండలి సభ్యులు హాజరయ్యారు. సమావేశం అనంతరం జస్టిస్ భవానీ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర విభజన తర్వాత విద్యుత్ రంగం ఆర్థికంగా చాలా కష్టాల్లో ఉందని, అయినప్పటికీ వినియోగదారులపై చార్జీల భారం పడకుండా యాజమాన్యాలు వ్యయాలను నియంత్రిస్తూ వచ్చాయని ప్రశంసించారు. డిస్కమ్‌లు తమకు సమర్పించిన వార్షిక ఆదాయ వ్యయ నివేదికలపై ఫిబ్రవరి 5 నుంచి మార్చి 9 లోగా విశాఖ, రాజమండ్రి, విజయవాడ, ఒంగోలు, తిరుపతి, హైదరాబాద్‌లలో ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తామని జస్టిస్ భవానీ ప్రసాద్ చెప్పారు. మీడియా సంస్థలు విద్యుత్ రంగంపై ప్రజాభిప్రాయాన్ని ప్రచురించడం ద్వారా, ప్రసారం చేయడం ద్వారా తమకు తెలియజేయాలని ఆయన కోరారు. ఆధునిక సాంకేతిక



పరిజ్ఞానం పెరుగుతుండడంవల్ల విద్యుత్ ఉత్పత్తి వ్యయాలు క్రమంగా తగ్గుతున్నాయని తెలిపారు. అందువల్లే 25ఏళ్ల దీర్ఘకాలిక విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు వద్దని, 5 నుంచి 12 ఏళ్ల లోపు స్వల్పకాలిక విద్యుత్ కొనుగోలు ఒప్పందాలే చేసుకోవాలంటూ ఆదేశాలను ఇచ్చానని వెల్లడించారు. అయితే, ఇటీవల పవన విద్యుత్ కొనుగోళ్లకు సంబంధించి 25 ఏళ్ల పాటు దీర్ఘకాలిక కొనుగోలు ఒప్పందాలకు ఆమోదం తెలిపానని, ఇందుకు ప్రధాన కారణం విద్యుత్ సంస్థలు, పవన విద్యుదుత్పత్తి సంస్థల మధ్య ఒప్పందంతో పాటు పవన విద్యుత్ విధానం కూడా కారణమని పేర్కొన్నారు. విద్యుత్తు ఉత్పత్తి వ్యయం తగ్గితే ఆ ప్రభావం చార్జీలపైనా ఉండాలని తానుకూడా ఆశిస్తానని, విద్యుత్తు చార్జీల ధరలు క్రమేపీ తగ్గే అవకాశం కూడా వస్తుందని జస్టిస్ భవానీ ప్రసాద్ ఆశాభావం వ్యక్తం చేశారు.

2022 నాటికి 32వేల కోట్ల లోటు!

- కరెంటు చార్జీలు పెంచాల్సిందే : ప్రయాస్

అమరావతి, జనవరి 8(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో మిగులు విద్యుత్ ఉందని, ఇంధన రంగంలో సుస్థిరత సాధించామనే అభిప్రాయంతో ఉన్న సమయంలో... అది వాస్తవం కాదని పుణెకు చెందిన 'ప్రయాస్' సంస్థ ప్రకటించింది! సబ్సిడీలు, సర్‌చార్జీల విషయంలో ప్రస్తుత ఉదార వైఖరి వల్ల రాష్ట్ర విద్యుత్ సంస్థలు కష్టాల్లోకి వెళ్లిపోతున్నాయని, 2022 నాటికి రూ.32,100 కోట్ల ఆర్థిక లోటు ఉంటుందని హెచ్చరించింది. సోమవారం జరిగిన ఏపీఈఆర్‌సీ సమన్వయకమిటీ సమావేశానికి హాజరైన ఈ సంస్థ... రాష్ట్ర విద్యుత్ రంగంపై చేసిన అధ్యయన నివేదికను వెల్లడించింది. ఈ గణాంకాలను, నివేదిక సారాంశాన్ని పరిశీలించిన ఈఆర్‌సీ సమన్వయ కమిటీ సభ్యులు... వినియోగదారులపైకి డిస్కమ్‌లు ప్రయోగించిన అస్త్రంలా ఉందంటూ విమర్శలు గుప్పించారు. ఏపీ ట్రాన్స్‌కో సీఎండీ కె.విజయానంద్, జేఎండీ దినేశ్ దానికి అభ్యంతరం తెలిపుతూ... ఈ నివేదిక వాస్తవానికి దూరంగా, ఊహాజనితంగా ఉందని అన్నారు. ఈ సంస్థ చేసిన అధ్యయనంలో తీసుకున్న గణాంకాలకు ఆధారాలేమిటని నిలదీశారు. ఇంతలో జోక్యం చేసుకున్న జస్టిస్ భవానీ ప్రసాద్... ప్రయాస్ సంస్థ పని విధానాన్ని ప్రశంసించారు. నివేదిక ఆధారంగా ఆర్థికంగా బలోపేతం కావడంపై దృష్టి సారించాలని సూచించారు.

మిగులు అంటూ.. కొంటున్నారెందుకు?

- ఉన్న విద్యుత్‌ను తక్కువ ధరకు అమ్మి బయట నుంచి అధిక ధరకు కొంటారా?
- పరిమితికి మించి సంప్రదాయేతరంగా సేకరణ
- మీ తీరు వల్ల రూ.400 కోట్ల నష్టం
- గ్రిడ్‌పైనా పెను ప్రభావం
- విద్యుత్ సంస్థలను నిలదీసిన ఏపీఈఆర్‌సీ

అమరావతి, జనవరి 8(ఆంధ్రజ్యోతి): విద్యుత్ సంస్థల తీరును రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి(ఏపీఈఆర్‌సీ) తీవ్రంగా ఆక్షేపించింది. విద్యుత్ విషయంలో మిగులు రాష్ట్రంగా ఉన్నామంటూనే... పీక్ స్థాయిలో అధిక ధరలు చెల్లించి మరీ విద్యుత్‌ను ఎందుకు కొంటున్నారని ఏపీఈఆర్‌సీ సమన్వయ కమిటీ సభ్యులు నిలదీశారు. పరిమితికి మించి సంప్రదాయేతర ఇంధనాన్ని సేకరిస్తుండడం వల్ల... సౌరశక్తి లేకపోవడం, సరైన గాలి దిశ లేకపోవడం వంటి కారణాలతో సంప్రదాయ ఇంధన వనరులతో కలిసే నిష్పత్తిలో తేడా వచ్చి గ్రిడ్‌పై పెను ప్రభావం చూపడం లేదా అని ప్రశ్నించారు. విద్యుత్ సౌధలో సోమవారం ఏపీఈఆర్‌సీ సలహా మండలి సమావేశం జరిగింది. ఈఆర్‌సీ చైర్మన్ జస్టిస్ గ్రంధి భవానీ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏపీఈఆర్‌సీ సభ్యుడు పి.రఘు, ఏపీ ట్రాన్స్‌కో సీఎండీ కె.విజయానంద్, జేఎండీ పరుచూరి దినేశ్, డిస్కమ్‌ల సీఎండీలు హెచ్‌వై దొర, ఎం.ఎం.నాయక్, సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ముందుగా 2018-19 వార్షిక ఆదాయ వ్యయ నివేదిక(ఏఆర్ఆర్) గురించి దినేశ్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

ఇవీ సూటి ప్రశ్నలు

- రాష్ట్రంలో 12,013 మిలియన్ యూనిట్లు మిగులు విద్యుత్ ఉందంటూనే బయట నుంచి ఎందుకు కొనుగోలు చేస్తున్నారు? మిగులు విద్యుత్‌ను ఇతర రాష్ట్రాలకు యూనిట్‌కు రూ.2.75కు విక్రయిస్తూనే... హిందూజా నుంచి యూనిట్‌కు రూ.3.83 చొప్పున కొనుగోలు చేయలేదా?
- హిందూజా విద్యుత్ కొనుగోలు ఒప్పందాలకు ఈఆర్‌సీ సమ్మతి లేకపోయినా... గ్రిడ్ వైఫల్యాన్ని నిరోధించడానికి అప్పటికప్పుడు అధిక ధరలకు విద్యుత్‌ను కొనుగోలు చేశారు. ఫలితంగా రూ.300-400 కోట్ల నష్టం వాటిల్లలేదా?
- విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం అంతంత మాత్రంగా ఉంటూ... అధిక వ్యయాలకు కారణమైన ఆర్‌టీపీపీని మూసేయండి. ఉత్పత్తి ధర అధికంగా ఉన్న కృష్ణపట్నం కేంద్రం, హిందూజా నుంచి ఎందుకు కరెంటు కొంటున్నారు? ఆర్థిక భారంగా మారిన వీటిని తక్షణమే నిలిపివేయండి.
- సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు నిలదొక్కుకోలేని విధంగా దేశంలో మరే రాష్ట్రంలోనూ లేనంతగా డిమాండ్ చార్జీలను అత్యధికంగా ఎందుకు వసూలు చేస్తున్నారు? ఎగువ ప్రాంతాలకు ఎంతో ఉపయోగపడే ఎత్తిపోతల పథకాలకు ఎందుకు సబ్సిడీని వర్తింపజేయడం లేదు?
- ప్రభుత్వం ఏటా రూ.30 కోట్లు భరిస్తే రైతులకు విద్యుత్ చార్జీల నుంచి ఊరట లభిస్తుందని ఇంధన సంస్థలు పేర్కొనగా... ప్రభుత్వానికి దీనిపై మరోసారి లేఖ రాస్తామని ఈఆర్‌సీ చైర్మన్ జోక్యం చేసుకుంటూ చెప్పారు. ఈఆర్‌సీ ఆమోదిస్తే పరిశ్రమల వర్గాలతో చర్చించి త్వరలోనే ఆమోదయోగ్య విధానం తెస్తామని ట్రాన్స్‌కో జేఎండీ చెప్పారు.

ప్రియుడి మోజులో భర్త గొంతుకోసి..

దైవదర్శనానికి వెళ్దామని తీసుకెళ్లి చంపిన భార్య.. | **వేములవాడ రాజన్న ఆలయ సమీపంలోనే హత్య**

వేములవాడ, నంగునూరు జనవరి 8: వివాహేతర సంబంధం పెట్టుకున్న ఓ మహిళ.. భర్తను దైవదర్శనానికి అని తీసుకొచ్చి గొంతుకోసి చంపేసింది. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం ఘణపూర్ గ్రామానికి చెందిన బండి బాలయ్య(40) నర్సవ్వ భార్యాభర్తలు. వీరికి శైలజ(17), అంజలి(7) కూతుళ్లు. జీవనోపాధి కోసం గల్ఫ్‌లో గడిపిన బాలయ్య 20 రోజుల క్రితం స్వగ్రామానికి వచ్చాడు. గల్ఫ్ వెళ్లబోనని, ఇక్కడే ఉండి ఏదైనా పనిచేసుకుని కుటుంబాన్ని పోషిస్తానని భార్య నర్సవ్వకు చెప్పాడు. అప్పులున్నాయని, కచ్చితంగా మళ్లీ వెళ్లాలని నర్సవ్వ పట్టుబట్టింది. దీంతో ఇద్దరి మధ్య గొడవ ప్రారంభమైంది. అయితే, నర్సవ్వ ప్రవర్తన మంచిది కాదని, గ్రామానికి చెందిన వెంకటరెడ్డి అనే వ్యక్తితో ఉన్న వివాహేతర సంబంధం కారణంగానే భర్తను తిరిగి గల్ఫ్ వెళ్లాలని ఒత్తిడి తీసుకువచ్చినట్లు ఆరోపణలున్నాయి. భర్త అడ్డు తొలగించుకోవాలనుకున్న నర్సవ్వ.. ఓ పథకాన్ని రచించింది. పిల్లలిద్దర్నీ ఇంటి వద్దే ఉంచి దైవదర్శనం కోసమని ఆదివారం వేములవాడకు భర్తతో కలిసి వచ్చింది. ఆ మధ్యాహ్నం రద్దీ ఎక్కువ ఉండటంతో గది అద్దెకు తీసుకోలేకపోయారు. దీంతో ఆలయ గుడి చెరువు ప్రాంతంలో వీఐపీ పార్కింగ్ స్థలంలో బస చేశారు. ఇద్దరికీ మద్యం సేవించే అలవాటు ఉండడంతో మద్యం కూడా సేవించినట్లు సమాచారం. ఈ క్రమంలో రాత్రి 10 గంటల సమయంలో ఇద్దరూ గొడవ పడ్డారని యాత్రికులు తెలిపారు. అనంతరం రాత్రి దాదాపు 11 గంటలు దాటిన అనంతరం నిద్రలో ఉన్న భర్త బాలయ్యను వెంట తెచ్చుకున్న కత్తితో గొంతుపై బలంగా కోసింది. బాలయ్య



బాలయ్య, నర్సవ్వ (ఫైల్)

గట్టిగా అరవడం వినిపించిన సమీపంలోని భక్తులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పటికే బాలయ్య రక్తపుమడుగులో నిర్జీవుడై పడి ఉన్నాడు. నర్సవ్వను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. కాగా, సంఘటన స్థలంలో పోలీసులు రెండు పదునైన కత్తులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. రెండు కత్తులు దొరకడంతో నర్సవ్వే బాలయ్యను గొంతు కోసి హతమార్చిందా లేక ఇందులో మరెవరైనా సహకరించారా అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు.



మాక్ టెస్టులతో క్యాట్ పక్కా

ఐఐఎంలలో ప్రవేశానికి నిర్వహించే క్యాట్ (కామన్ అడ్మిషన్ టెస్ట్)లో 99.08 పర్సంటైల్ సాధించారు విశాఖపట్నానికి చెందిన సౌమిక శ్రీ ఉద్దగిరి. నిన్న ప్రకటించిన క్యాట్ ఫలితాల్లో ఈ విజయం సాధించారు. ఉద్యోగం చేస్తూనే అత్యంత కష్టమైన పరీక్షగా భావించే క్యాట్‌లో మంచి స్కోరు సాధించి ఐఐఎంలో సీటు ఖాయం చేసుకున్నారు... తన విజయ ప్రస్థానాన్ని దిక్సూచితో పంచుకున్నారు...

సక్సెస్ స్టోరీ

నేను మొదటినుంచీ స్టడీస్‌లో టాపర్లలో ఉండేదాన్ని. స్కూలు స్థాయి నుంచి ఇప్పటివరకు అలాగే కొనసాగాను. ఈ విజయంలో మా పేరెంట్స్ సపోర్ట్ చాలా ఉంది. వాళ్లిచ్చిన స్ఫూర్తితోనే క్యాట్‌కు బాగా చదవగలిగాను. మా సోదరి, ఐఐఎం లక్నోలో చదువుతున్న కజిన్ వంశీ ప్రోత్సాహం కూడా చాలా ఉపయోగపడింది.

చాన్స్ తీసుకోలేదు...

క్యాట్ ఇంగ్లిష్ విభాగంలో నేను కొంచెం వీక్. ఈజీగా ఉండే ప్రశ్నలను ఎంచుకొని వాటికే సమాధానాలు గుర్తించాను. తెలియని వాటి జోలికి పోలేదు. సందేహాస్పదంగా ఉన్న ప్రశ్నల విషయంలో చాన్స్ తీసుకోలేదు. ఎలిమినేషన్ పద్ధతిలో కొన్ని ప్రశ్నలకు సరైన సమాధానాలు గుర్తించగలిగాను. రీజనింగ్, క్వాంట్ విభాగాలు నా బలం. వీటిలో వీలైనన్ని ఎక్కువ ప్రశ్నలకు సమాధానాలు గుర్తించాను. రీజనింగ్‌లో డీఐఎల్ఆర్ సెట్స్‌కు సరైన సమాధానాలు గుర్తించడం ద్వారా ఎక్కువ స్కోర్ చేయగలిగాను. క్వాంట్‌లో జామెట్రీ నాకు కొంచెం కష్టం. అందుకే దీన్ని వదిలేసి మిగిలిన ప్రశ్నలకు ముందు సమాధానాలు గుర్తించాను. తర్వాత జామెట్రీ ప్రశ్నల సంగతి చూశాను.

సమయపాలనలో పొరపాటు

ఒత్తిడి, ఆందోళన లేకుండా రాయగలిగితే క్యాట్ పరీక్ష చాలా ఈజీ. పరీక్ష సమయంలో ప్రశాంతంగా ఉండటం చాలా ముఖ్యం. నేను సమయపాలన విషయంలో చిన్న పొరపాటు చేశాను. మొదటి 15 నిమిషాలు టైమ్ చెక్ చేసుకోకుండా సమాధానాలు గుర్తించాను. ఇలా చేయకుండా ఉండాల్సింది.

మాక్ టెస్టే అనుకున్నాను

క్యాట్ పరీక్ష రాయడానికి ముందు దాదాపు 40 మాక్ టెస్ట్‌లు రాశాను. అందువల్ల పరీక్ష సమయంలో ఎలాంటి భయం, ఆందోళన లేకుండా రాయగలిగాను. క్యాట్ పరీక్షను కూడా ఒక మాక్ టెస్ట్ అనుకొని రాశాను. అసలు పరీక్ష బాగా రాయడంలో మాక్ టెస్ట్‌ల అనుభవం చాలా ఉపయోగపడింది. కోచింగ్ అవసరమా లేదా అనేది వ్యక్తిగత సామర్థ్యాల మీద ఆధారపడి ఉంటుంది. ఏదైనా విభాగంలో అంతగా పట్టు లేకపోతే కోచింగ్‌కు వెళ్లడం మంచిది. ఇంగ్లిష్ విషయంలో నాకు గైడెన్స్ అవసరం అనిపించింది. అలాగే ఇతర సబ్జెక్టుల్లో సందేహాల నివృత్తికి కూడా నిపుణుల సహాయం అవసరం. అందుకే నేను హైదరాబాద్‌లోని కెరీర్ లాంచర్ సంస్థలో కోచింగ్ తీసుకున్నాను.

ఆన్‌లైన్ ద్వారా కూడా

నేను ఇంటర్నెట్‌ను కూడా ప్రిపరేషన్‌లో ఉపయోగించుకున్నాను. ఆన్‌లైన్ ఫోరమ్‌లు, పాగల్ గై, ఫేస్‌బుక్ గ్రూప్‌ల ద్వారా అనేక రకాల ప్రశ్నలను చర్చించాను. నా సందేహాలను కూడా వెబ్‌సైట్స్, ఫోరమ్స్‌లో పోస్ట్ చేసి చర్చించేదాన్ని.

లక్ష్యం...

ఐఐఎంలో మేనేజ్‌మెంట్ చదివి సామర్థ్యాలు పెంపొందించుకోవడం నా లక్ష్యం. మేనేజ్‌మెంట్ చదివాక కొన్నాళ్లు ఏదైనా మంచి కంపెనీలో పనిచేసి మేనేజ్‌మెంట్‌లోని అన్ని అంశాలపై నైపుణ్యం సాధించాలనుకుంటున్నాను. తర్వాత వీలైతే సొంతగా ఎంటర్‌ప్రెన్యూర్ అవ్వాలని ఉంది.

అభ్యర్థులకు సలహా...

భావనలను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. అన్ని సబ్జెక్టుల్లో ప్రాథమిక అంశాలపై పట్టు సాధించాలి. క్యాట్ పరీక్షలో మన బేసిక్ ఆప్టిట్యూడ్, లాజికల్ ఎబిలిటీనే పరీక్షిస్తారు. ప్రిపరేషన్‌లో మొదటి నుంచీ సగం సమయం మాక్ టెస్ట్‌లకు కేటాయించాలి. ఎలాంటి పనులున్నా సరే, కనీసం ఒక గంటైనా రోజూ తప్పకుండా చదవాలి. అలాగే పరీక్ష సమయంలో టైమ్ సెన్స్ చాలా కీలకం. కష్టపడి చదివితే తప్పకుండా మంచి ఫలితం ఉంటుంది.

క్యాట్ ప్రిపరేషన్

నేను వెర్బల్ ఎబిలిటీలో కొంచెం వీక్. అందుకే ప్రిపరేషన్‌లో దానికి ఎక్కువ సమయం కేటాయించాను. పరీక్ష ఇంకా మూడు నెలలు ఉందనగా ప్రతివారం రెండు మాక్ టెస్ట్‌లు రాశాను. వాటిని క్షుణ్ణంగా విశ్లేషించుకొని ప్రిపరేషన్‌లో జాగ్రత్తలు తీసుకున్నాను. క్యాట్‌లో వేగం, కచ్చితత్వం రెండూ ముఖ్యం. అందువల్ల మాక్ టెస్ట్‌లు ప్రిపరేషన్‌లో చాలా కీలకపాత్ర పోషిస్తాయి. అభ్యర్థులు దీన్ని దృష్టిలో ఉంచుకోవాలి.

నేను క్యాట్‌కు మార్చి 2017 నుంచి ప్రిపరేషన్ మొదలుపెట్టాను. ఉద్యోగం చేస్తుండటం వల్ల రోజుకూ 3-4 గంటలు మాత్రమే కేటాయించగలిగాను. వీకెండ్స్‌లో మాత్రం 5-6 గంటలు కేటాయించాను. ఇక పరీక్ష విషయానికొస్తే... క్యాట్‌ను మూడు గంటల పరీక్షలా భావించకుండా, ఏ సెక్షన్‌ను ఆ సెక్షన్ ప్రత్యేక పరీక్షలా భావించాను. ప్రతి సెక్షన్‌ను ప్రత్యేక వ్యూహం అవసరం అందుకే ఒక్కోగంట ఒక్కో పరీక్షలా భావించా మూడు సెక్షన్‌లకు సిద్ధమయ్యాను.

నేపథ్యం...

పేరు: సౌమిక శ్రీ ఉద్దగిరి
పుట్టిన ఊరు: విశాఖపట్నం
విద్యార్హత: బీటెక్ (ఈసీఈ -2016), ఎన్ఐటీ నాగపూర్
ఉద్యోగం: సాఫ్ట్‌వేర్ డెవలపర్
క్యాట్ పర్సంటైల్: 99.08



పరిశోధనలకు.. ఇవిగో ఫెలోషిప్‌లు



కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (సీఎస్ఐఆర్).. శాస్త్ర పరిశోధనలకు అంకితమైన సంస్థ. మనదేశంలో శాస్త్రసాంకేతిక రంగం పురోగమించడానికి ఈ సంస్థ చేసిన కృషి అమూల్యం. 1950లో అభివృద్ధి చేసిన మొదటి సింథటిక్ డ్రగ్ నుంచి నేటి వరకు ఎన్నో నూతన ఆవిష్కరణలకు సీఎస్ఐఆర్ పరిశోధనాలయాలు చిరునామాగా నిలిచాయి. పరిశోధనలే దేశ భవిష్యత్‌కు పట్టుగొమ్మలనే దృక్పథంతో యువత, ప్రతిభావంతులను రీసెర్చ్ వైపు మరల్చడానికి సీఎస్ఐఆర్ ఎన్నో ప్రోత్సాహకాలను ఫెలోషిప్స్ రూపంలో అందజేస్తుంది. అలాంటి ఫెలోషిప్స్ గురించి తెలుసుకుందాం..

జేఆర్ఎఫ్ - గేట్ ఫెలోషిప్ స్కీమ్

ఇంజనీరింగ్, ఫార్మాస్యూటికల్ సైన్స్ విభాగాల్లో పరిశోధనలను ప్రోత్సహించడానికి జేఆర్ఎఫ్ - గేట్ ఫెలోషిప్స్‌ను అందజేస్తారు. ఈ ఫెలోషిప్ కింద ఎంపికైన వారికి సీఎస్ఐఆర్ శాస్త్రవేత్తలతో కలిసి పనిచేసే అవకాశం లభిస్తుంది. అదేవిధంగా పరిశోధనలు చేయడానికి అద్భుతమైన సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి.

- ఎంపిక విధానం: నిర్దేశిత గేట్ / జీప్యాట్ స్కోర్ ఉన్న బీఈ / బీటెక్ / బీ.ఫార్మసీ అభ్యర్థులు. బీటెక్ (బయోటెక్నాలజీ) అభ్యర్థులకు గేట్‌లో 85 పర్సంటైల్ ఉండాలి
  వయోపరిమితి: 28 ఏళ్లు (మహిళ, ఎస్సీ / ఎస్టీ, ఓబీసీ, పీహెచ్ అభ్యర్థులకు నిబంధనల మేరకు సడలింపు ఇస్తారు).
- ఎంపిక విధానం: సీఎస్ఐఆర్ సంస్థలు దరఖాస్తులను ఆహ్వానిస్తాయి. మెరిట్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక ఉంటుంది.
- ఫెలోషిప్ వ్యవధి: గరిష్ఠంగా ఐదేళ్లు
- స్టయిపెండ్: మొదటి రెండేళ్లు నెలకు రూ. 25 వేలు. తరవాత నెలకు రూ. 28 వేలు (జే ఆర్ఎఫ్ నుంచి ఎస్ఆర్ఎఫ్‌కు హోదాకు చేరే క్రమంలో). ఏడాదికి రూ. 20 వేల కంటిజెన్సీ గ్రాంట్. సీఎస్ఐఆర్ నిబంధనలకు అనుగుణంగా మెడికల్ అలవెన్సులు ఇస్తారు.
- ఈ స్కీమ్ కింద 2006 - 07 నుంచి 2015 - 16 మధ్య 290 ఫెలోషిప్‌లను అందజేశారు.

శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ ఫెలోషిప్ స్కీమ్

యువతలో పరిశోధనల పట్ల ఆసక్తిని పెంపొందించడానికి శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ ఫెలోషిప్ స్కీమ్‌ను ప్రారంభించారు. కెమికల్, లైఫ్ సైన్సెస్‌లో 10, ఎర్త్, మ్యాథమెటిక్స్, ఫిజికల్ సైన్స్ విభాగాల్లో 5 చొప్పున ఫెలోషిప్స్ అందజేస్తారు.

- ఎంపిక: నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నెట్) ర్యాంక్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక ఉంటుంది
- ఫెలోషిప్ వ్యవధి: ఐదేళ్లు
- స్టయిపెండ్: మొదటి రెండేళ్లు నెలకు రూ. 29 వేలు. తరవాత నెలకు రూ. 34 వేలు ఇస్తారు.
- ఏడాదికి రూ. 70 వేల కంటిజెన్సీ గ్రాంట్, సీఎస్ఐఆర్ నిబంధనలకు అనుగుణంగా మెడికల్ అలవెన్సులు ఇస్తారు.
- ఈ స్కీమ్ కింద 2006-07 నుంచి 2015-16 మధ్య మొత్తం 349 మంది ప్రయోజనం పొందారు.

కెరీర్ గైడ్

భట్నాగర్ ఫెలోషిప్ స్కీమ్

అత్యున్నత సామర్థ్యాలు ఉన్న శాస్త్రవేత్తలను ప్రోత్సహించడం ద్వారా యువతను పరిశోధనల వైపు మళ్లించడం, వారిలో స్ఫూర్తిని నింపే ఉద్దేశంతో భట్నాగర్ ఫెలోషిప్ స్కీమ్‌ను ప్రారంభించారు. ఎంపికైన వారు సీఎస్ఐఆర్ చేపట్టే వివిధ ప్రాజెక్ట్‌లలో పని చేయాల్సి ఉంటుంది.

- అర్హత: ప్రస్తుతం పరిశోధన రంగంలో చురుగ్గా ఉన్న వారు లేదా విశ్రాంత శాస్త్రవేత్తలు ఈ స్కీమ్‌కు అర్హులు.
- వయోపరిమితి: 67 ఏళ్లు
- స్టయిపెండ్: ప్రస్తుతం పరిశోధనల్లో (సర్వీస్) ఉన్న వారికి నెలకు రూ. 50 వేల ఫెలోషిప్ అందజేస్తారు. విశ్రాంత శాస్త్రవేత్తలకు భారత ప్రభుత్వ కార్యదర్శికి లభించే దానితో సమానమైన వేతనాన్ని ఫెలోషిప్‌గా ఇస్తారు.

సీనియర్ రీసెర్చ్ అసోసియేట్

సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో అత్యుత్తమ ప్రతిభ ఉన్న వారికి, విదేశాల్లో నుంచి తిరిగి వచ్చి మనదేశంలో పరిశోధనలు కొనసాగించాలనుకునే వారికి ఈ స్కీమ్ కింద తాత్కాలికంగా ప్లేస్‌మెంట్ ఇస్తారు.

- అర్హత: అగ్రికల్చర్, కెమికల్, ఎర్త్, అట్మాస్ఫియరిక్, ఓషియన్ అండ్ ప్లానెటరీ, లైఫ్ సైన్సెస్, మెటీరియల్స్, మ్యాథమెటిక్స్, స్టాటిస్టిక్స్, ఆపరేషన్ రీసెర్చ్, ఫిజిక్స్ విభాగాల్లో రెండేళ్ల పరిశోధన అనుభవం లేదా బోధన అనుభవం.
- ఫార్మాస్యూటికల్, వెటర్నరీ, ఇంజనీరింగ్ సైన్సెలలో ఫ్రెష్ పీహెచ్‌డీ లేదా థీసిస్ సమర్పించినవారు.
- మెడికల్ సైన్సెస్ ఎండీ / ఎంఎస్ / ఎండీఎస్ లేదా తత్సమాన అర్హతలలో రెండేళ్ల ప్రాక్టీస్ / పరిశోధన / బోధన అనుభవం.
- ఏడాది మొత్తం దరఖాస్తులను స్వీకరిస్తారు.
- స్కీమ్ కాల వ్యవధి: మూడేళ్లు
- స్టయిపెండ్: బేసిక్ పే నెలకు రూ. 21,000 - 25,810. అలవెన్సులు అదనం.

విద్యుత్తును నిల్వ చేయడానికి వాడే పరికరం?


పోటీ పరీక్షల ప్రత్యేకం
ఫిజిక్స్

విద్యుత్తు

విద్యుదావేశ రాశిని తమలో కొంత సేపు నిల్వ ఉంచుకొనే సామర్థ్యమున్న విద్యుత్ పరికరాన్ని కెపాసిటర్ అంటారు.

కెపాసిటర్ ఉపయోగాలు

- విద్యుత్ శక్తిని నిల్వ ఉంచడానికి ఉపయోగపడుతుంది.
- తక్కువ స్థలంలో శక్తివంతమైన విద్యుత్ క్షేత్రాలను ఏర్పాటు చేయడానికి సహాయం చేస్తుంది.
- కెపాసిటర్లను ఫిల్టర్ వలయాల్లో ఉపయోగిస్తారు.
- డోలన విద్యుక్షేత్రాల ఉత్పత్తికి వాడుతారు.
- ఎలక్ట్రానిక్ పరికరాలన్నింటిలో వినియోగిస్తారు.



కెపాసిటర్ రకాలు

కెపాసిటర్	నిరోధకం	ఉపయోగాలు
సమాంతర పలక కెపాసిటర్	గాలి/ ఏదైనా	ఇది ప్రాథమిక కండెన్సర్. దీని ద్వారా ఏకరీతి విద్యుత్ క్షేత్రాన్ని పొందొచ్చు
చర కెపాసిటర్	గాలి/ ఏదైనా	రేడియో రిసీవర్ వంటి ట్యూనింగ్ పరికరాల్లో ఉపయోగిస్తారు.
బహుళ కండెన్సర్	మైకా	కెపాసిటీ పలకల సంఖ్య 'n' రెట్లు పెంచుతుంది.
కాగితం కండెన్సర్	నూనె, మైనంలో ఉంచిన కాగితం	స్థిరత్వం కోసం, మడత పెట్టడానికి ఉపయోగిస్తారు.
విద్యుత్ విశ్లేషణ కెపాసిటర్	అల్యూమినియం ఆక్సైడ్	విద్యుత్ కెపాసిటీ చాలా ఎక్కువగా ఉంటుంది.

కండెన్సర్ల (కెపాసిటర్ల) శ్రేణి సంధానం

C_1, C_2, C_3 కెపాసిటీలు ఉన్న మూడు కండెన్సర్లను శ్రేణి పద్ధతిలో కలిపితే వాటి ఫలిత కెపాసిటీ C అయిన

$$1/C = 1/C_1 + 1/C_2 + 1/C_3$$

ఉదాహరణకు C_1కు సమాన కెపాసిటీ ఉన్న n కండెన్సర్లను శ్రేణి సంధానం చేసినపుడు ఫలిత కెపాసిటీ $C = C_1/n$ అవుతుంది.

కండెన్సర్ల (కెపాసిటర్ల) సమాంతర సంధానం

C_1, C_2, C_3 కెపాసిటీలు ఉన్న మూడు కండెన్సర్లను సమాంతర పద్ధతిలో కలిపితే వాటి ఫలిత కెపాసిటీ $C = C_1 + C_2 + C_3$

అలాగే C_1 సమాన కెపాసిటీ ఉన్న n కండెన్సర్లను సమాంతరంగా కలిపితే ఫలిత కెపాసిటీ $C = nC_1$ అవుతుంది.

- **సమస్య:** $5\mu F$, $10\mu F$, $20\mu F$ లను శ్రేణి, సమాంతరంగా కలిపితే ఫలిత కెపాసిటీ ఎంత?
- **సాధన:** $C_1 = 5\mu F$, $C_2 = 10\mu F$, $C_3 = 20\mu F$ లను శ్రేణిలో కలిపితే ఫలిత కెపాసిటీ $= 1/C = 1/C_1 + 1/C_2 + 1/C_3$
  $1/5 + 1/10 + 1/20 = 7/20$
  $C = 20/7 = 2.857\mu F$

వీటిని సమాంతరంగా కలిపితే $C = C_1 + C_2 + C_3 = 5 + 10 + 20 = 35\ \mu F$

ప్రాథమిక ఘటాలు

ప్రాథమిక ఘటం రసాయన శక్తిని విద్యుత్ శక్తిగా మారుస్తుంది. ధన విద్యుదావేశం పొందే ఎలక్ట్రోడ్, ధన ధృవం (ఆనోడ్) గాను, రుణ విద్యుదావేశం పొందే ఎలక్ట్రోడ్, రుణ ధృవం (కాథోడ్)గాను మారుతుంది.

ఘటం పేరు (ప్రైమరీ సెల్)	రుణ ఎలక్ట్రోడ్ (కాథోడ్)	ధన ఎలక్ట్రోడ్ (ఆనోడ్)	విద్యుద్విశ్లేషణ ద్రావణాలు (ఎలక్ట్రోలైట్)	విద్యుచ్ఛాలక బలం (ఇఎంఎఫ్)
వోల్టా	జింకు	రాగి	H_2SO_4	1.08V
లెక్లాంచి	జింకు	కార్బన్	NH_4Cl	1.5V
బైక్రోమేట్	జింకు	కార్బన్	$K_2Cr_2O_7 + H_2SO_4$	2V
అనార్ద్ర	జింకు	కార్బన్	NH_4Cl	1.5V

విద్యుచ్ఛాలక బలం

వలయం ద్వారా విద్యుత్ ప్రవహించడానికి ఘటం చేసే పనినే విద్యుచ్ఛాలక బలం (emf) అంటారు. దీనిని Eతో సూచిస్తారు. దీని ప్రమాణం ఓల్ట్.

విద్యుత్ ఘటాలు - శ్రేణి సంధానం

ఒక ఘట రుణ ధృవాన్ని, మరో ఘట ధన ధృవంతో సంధానం చేయడాన్ని విద్యుత్ ఘటాల శ్రేణి సంధానం అంటారు. ఘటాలను శ్రేణి సంధానం చేసినపుడు ఘటాలు కలిగించే మొత్తం విద్యుచ్ఛాలక బలం వాటి విడి విద్యుచ్ఛాలక బలాల మొత్తానికి సమానం. E_1, E_2, E_3లు ఏవైనా మూడు ఘటాల విడి విద్యుచ్ఛాలక బలాలు అయితే వాటిని శ్రేణి సంధానం చేసినపుడు ఫలిత విద్యుచ్ఛాలక బలం $E = E_1 + E_2 + E_3$ అవుతుంది.

విద్యుత్ ఘటాల సమాంతర సంధానం

రెండు లేదా అంత కంటే ఎక్కువ ఘటాల ధన ధృవాలను ఒక బిందువుకు, వాటి రుణ ధృవాలను మరో బిందువుకు కలిపితే దాన్ని సమాంతర సంధానం అంటారు. వేర్వేరు emfలు ఉన్న ఘటాలను సమాంతర సంధానం చేసినపుడు వాటి ఫలిత పొటెన్షియల్ బేధం, సంధానం చేసిన ఘటాల్లో గరిష్ఠంగా ఉన్న దానికి సమానంగా ఉంటుంది. అంటే E_1, E_2, E_3లు విడి emfలు అయితే ఫలిత emf = $E_1 / E_2 / E_3$ (గరిష్ఠంగా ఉంది)

- **సమస్య:** 1 V, 1.5V, 2V బ్యాటరీలను శ్రేణి సంధానం, సమాంతర సంధానం చేసినపుడు కలిగే ఫలిత emf ఎంత?
- **సాధన:** $E_1 = 1\ V$, $E_2 = 1.5V$, $E_3 = 2V$

శ్రేణి సంధానంలో ఫలిత emf = $E = E_1 + E_2 + E_3$
$1 + 1.5 + 2 = 4.5V$
సమాంతర సంధానం చేసినపుడు కలిగే ఫలిత emf = ఇచ్చిన వాటిలో గరిష్ఠ emf = 2V



డి. అన్వర్ భాషా

జాబ్ కార్నర్

ఆర్మీ పబ్లిక్ స్కూల్

సికింద్రాబాద్ ఆర్‌కెపురంలోని ఆర్మీ పబ్లిక్ స్కూల్ - టీచర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

ఖాళీలు 39

పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్స్

- ఖాళీలు: 7
- విభాగాలు: ఫిజిక్స్, బయాలజీ, పొలిటికల్ సైన్స్, జాగ్రఫీ, సైకాలజీ, ఎకనామిక్స్, హిస్టరీ
- అర్హత: కనీసం 50 శాతం మార్కులతో పీజీ ఉత్తీర్ణులై ఉండాలి. AWES CSB ఎగ్జామ్ ఉత్తీర్ణులకు ప్రాధాన్యం ఉంటుంది. సిబిఎస్ఇ విధానంలో సీనియర్ సెకండరీ క్లాసులకు (11, 12 తరగతులు) బోధించే నైపుణ్యం ఉండాలి.

ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్స్



- ఖాళీలు: 16
- విభాగాలు: ఫిజిక్స్ 1, కెమిస్ట్రీ 1, సోషల్ 3, మేథ్స్ 4, ఇంగ్లీష్ 4, హిందీ 2, సంస్కృతం 1
- అర్హత: 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ఆరు నుంచి తొమ్మిదో తరగతి క్లాసులకు బోధించిన అనుభవం ఉండాలి.

ప్రైమరీ టీచర్స్

- ఖాళీలు: 12
- అర్హత: 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు ప్రైమరీ తరగతులకు అన్ని సబ్జెక్టులు బోధించే నైపుణ్యం ఉండాలి.
- టిజిటి, పిఆర్‌టి ల ఎంపికలో సిటెట్/ టెట్ అర్హత పొందినవారికి ప్రాధాన్యం ఉంటుంది.

ఫిజికల్ ట్రైనింగ్ ఇన్‌స్ట్రక్టర్

- ఖాళీలు: 2
- అర్హత: సెకండ్ క్లాస్ మార్కులతో డిగ్రీ (ఫిజికల్ ఎడ్యుకేషన్) ఉత్తీర్ణులై ఉండాలి.

పిఆర్‌టి - మ్యూజిక్ & ఆర్ట్ & క్రాఫ్ట్

- ఖాళీలు: 2
- అర్హత: సంబంధిత విభాగంలో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి
- వయసు: ఫ్రెష్ అభ్యర్థులు 40 ఏళ్లలోపు, అనుభవం ఉన్నవారు 57 ఏళ్లలోపు ఉండాలి.
- దరఖాస్తు ఫీజు: రూ.100
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: జనవరి 31
- వెబ్‌సైట్: www.apsrkpuram.edu.in

ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ నిర్వహిస్తున్న టాటా జెమినీ టీ ముత్యాల ముగ్గుల పోటీలు (టేస్ట్ పార్టనర్: గోల్డ్‌డ్రాప్, ఫ్యాషన్ పార్టనర్: డిగ్ సెల్, హెల్త్ పార్టనర్: అమృతబిందు) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లోని 87 కేంద్రాల్లో జనవరి 5, 6, 7 తేదీల్లో ఘనంగా జరిగాయి. మొత్తం 11 వేల మందికి పైగా మహిళలు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతి కేంద్రంలో ప్రథమ రూ.5,000, ద్వితీయ రూ.3,000, తృతీయ బహుమతి రూ.2,000తో పాటు అనేక కన్సొలేషన్ బహుమతులు అందించాం. ప్రతి జిల్లా స్థాయిలో విజేతగా నిల్చిన మహిళలు రాష్ట్ర స్థాయిలో జరిగే ఫైనల్ పోటీలకు అర్హత సాధించారు. జనవరి 10న ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాలతోపాటు తమిళనాడు, కర్ణాటక విజేతలిద్దరు... మొత్తం 15 మందికి విజయవాడలో ఫైనల్ పోటీలు జరుగుతాయి. తెలంగాణలోని 31 జిల్లాల విజేతలకు హైదరాబాద్‌లో జనవరి 12న ఫైనల్స్ జరుగుతాయి. ఫైనల్స్ విజేతలు ఎనిమిదిమందికి లక్ష రూపాయల బంపర్ బహుమతులతోపాటు మరో 38 మందికి రూ.76 వేల కన్సొలేషన్ బహుమతులు ఉంటాయి. రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనబోతున్న ఫైనలిస్టులు, వారు జిల్లాస్థాయి పోటీల్లో తీర్చిన అందమైన రంగవల్లులు నవ్య పాఠకుల కోసం....

ముత్యాల ముగ్గులు

తెలంగాణ ఫైనలిస్టుల ముగ్గులు, వివరాలు
a లో చూడండి.



ఎం. ఆశాజ్యోతి, శ్రీకాకుళం



జి. విజయ, విజయనగరం



సీహెచ్. అన్నపూర్ణ, విశాఖపట్నం

ఆంధ్రజ్యోతి-టాటా జెమినీ టీ ముత్యాల ముగ్గుల పోటీలు

ఫైనలిస్టులు వీరే



టి. ఆదిశ్రీ, తూర్పుగోదావరి



జి. అమ్మాజి, పశ్చిమగోదావరి



ఎ. గీత, కృష్ణా



బి. స్రవంతి, గుంటూరు



కె. విజయలక్ష్మి, ప్రకాశం



ఎస్. లక్ష్మి, నెల్లూరు




జె.ఎస్.మంజుల, చిత్తూరు



పి. సుమలత, కడప




ఎస్. సునీత, కర్నూలు



ఎస్. శ్వేత, అనంతపురం



తిమ్మరసు మంజుల, తమిళనాడు



మంజుల, కర్ణాటక



ఆరోగ్యాంజీర

వాటర్ ఫాస్టింగ్!

హెల్త్ అవేర్‌నెస్



పవర్‌ఫుల్ పుషప్స్



జుట్టు రాలిపోకుండా..

ఆయుర్వేదం




ఆయుర్వేదం ఏం చేస్తుంది?

ఇతర కారణాలు...




మధుమేహం దూరం!

పరిశోధన



ఆస్టియో పోరోసిస్‌ని అర్థం చేసుకుందాం!

ఆస్టియోపోరోసిస్...ఎముకలను బలహీనపరిచి, గుల్లబార్చి, విరిగిపోయే అవకాశాలను పెంచే ఎముకల సమస్య. ఎలాంటి లక్షణాలు లేకుండా ఎముకల సాంద్రత తగ్గించేసే 'నిశ్శబ్ద వ్యాధి' ఇది.



ఎవరికి వస్తుందంటే?

- మహిళలు, మెనోపాజ్ దాటిన మహిళలు
- ధూమపానం అలవాటున్న పురుషులు
- వంశపారంపర్యంగా!
- బద్ధకస్తులు
- వృద్ధాప్యం
- అత్యల్ప టెస్టోస్టీరాన్ ఉన్నవారు (పురుషులు)
- మద్యం తాగేవారిలో
- ధూమపానం చేసేవారు
- బక్కపలచని/ సన్నని వాళ్లు
- క్యాల్షియం, విటమిన్ డి లోపం
- కార్టికోస్టెరాయిడ్స్, మూర్ఛవ్యాధి మందులు
- క్యాల్షియం శోషణను అడ్డుకునే మందులు

డయాగ్నోసిస్

బోన్ డెన్సిటోమెట్రీ, ఎక్స్‌రే

★ ఎముకలు విరగక ముందే ఆస్టియో పోరోసిస్‌ను గుర్తించవచ్చు
★ భవిష్యత్తులో ఎముకలు విరిగే అవకాశాన్ని కనిపెట్టవచ్చు.
★ బోన్ లాస్‌ను లెక్కించవచ్చు
★ చికిత్స ప్రభావాన్ని గ్రహించవచ్చు.

చికిత్స

వైద్యుల సూచనలను పాటించండి

- క్యాల్షియం, విటమిన్ డి సప్లిమెంట్లు తీసుకోండి
- సూచించిన మందులను వాడండి. పాల ఉత్పత్తులు, ముదురు ఆకుపచ్చ కూరగాయలు, ఆకుకూరలు తినండి.

నివారణ సులువే!

- క్రమం తప్పక నడక, జాగింగ్
- పాల ఉత్పత్తులు, ముదురు ఆకుపచ్చ కూరగాయలు, ఆకుకూరలు తినండి
- మద్యాన్ని నియంత్రించాలి.
- ధూమపానం ఆపండి
- క్యాల్షియం, విటమిన్ డి సప్లిమెంట్లు తీసుకోండి

పళ్లు ఎప్పుడు తినాలి?

హెల్త్ ఫ్యాక్ట్స్



కళ్లు మిలమిలా!

బ్యూటీ కేర్





తల్లి పాలు బిడ్డకు అమృత సమానం. కానీ ఆ పాలే బిడ్డ శరీరానికి పడకపోతే? 'లాక్టోజ్ ఇంటాలరెన్స్'! అంటే ఏంటి? పిల్లల్లో ఇది ఎందుకొస్తుంది?



ప్రతి తల్లీ బిడ్డకు చనుపాలివ్వటంలోనే మాతృత్వ మధురిమను పొందుతుంది. అయితే రక్తం పంచుకుని పుట్టిన బిడ్డకు అదే తల్లిపాలు సరిపడకపోవటం ఏంటని తల్లులు అనుకోవచ్చు. అసలీ పరిస్థితి పిల్లల్లో ఇప్పుడే కొత్తగా ఎందుకు చూస్తున్నాం? అనే అనుమానం కూడా రావొచ్చు. కానీ, నిజానికి లాక్టోజ్ ఇంటాలరెన్స్ అనేది ఎప్పటినుంచో పిల్లల్ని వేధిస్తున్న సమస్యే! కాకపోతే పూర్వం ఈ సమస్యకు తగిన ప్రత్యామ్నాయం తెలియక, సమస్య గురించి అవగాహన లేక పిల్లలు చేతికి అందకుండా పోయేవారు. కానీ ఇప్పుడా భయం అవసరం లేదు. పరిస్థితిని త్వరగా గుర్తించి, వైద్యులను సంప్రదిస్తే తగిన ప్రత్యామ్నాయాన్ని సూచిస్తారు.

లాక్టోజెన్ ఎలర్జీ

మన పేగుల్లో లాక్టేజ్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది పాలల్లో ఉండే లాక్టోజెన్ అనే కాంపొనెంట్‌ను అరిగిస్తుంది. కొంతమంది పిల్లల్లో పుట్టుకతోనే వారి జీర్ణాశయంలో లాక్టేజ్ ఉండదు. దాంతో పాలను అరిగించుకోలేక ఇబ్బంది పడతారు. పిల్లల్లో ఈ పరిస్థితి అంత అరుదైనదేమీ కాదు. అలాగని సర్వసాధారణమూ కాదు. ప్రపంచం మొత్తంలో దాదాపు 50% నుంచి 60% మంది పిల్లల్లో ఈ సమస్య ఉంది. పాశ్చాత్య దేశాలతో పోలిస్తే మన ఆహారపుటలవాట్లలో పాల ఉత్పత్తులు తక్కువ. కాబట్టే పాలలోని లాక్టోజెన్‌ను అరిగించుకోలేని పరిస్థితి తలెత్తుతోంది. కానీ పాశ్చాత్య దేశాల్లో చీజ్, పెరుగు, పాలు...విరివిగా వాడతారు. కాబట్టి వారిలో ఈ ఇబ్బంది అరుదుగా కనిపిస్తుంది. కాబట్టి ప్రతి తల్లీ తన బిడ్డకు ఈ సమస్య పిల్లల్లో ఉందేమోనని గమనించుకోవటం మాత్రం అవసరమే! పుట్టుకతో వచ్చే లాక్టోజెన్ ఇంటాలరెన్స్‌ను 'కంజెనిటల్ లాక్టోజెన్ ఇంటాలరెన్స్' అంటారు. ఈ సమస్య లక్షణాలు చాలా స్పష్టంగా ఉంటాయి.

బిడ్డకు తల్లిపాలు పడకపోతే?

ఆగని ఏడుపు, విరేచనాలు

పుట్టిన వారం నుంచి నెల రోజుల వరకూ ఎలాంటి ఇబ్బందీ లేకుండా పిల్లలు తల్లి పాలు తాగేస్తారు. ఆ తర్వాతే సమస్య మొదలవుతుంది. లక్షణాలు ఇలా ఉంటాయి...

- పాలు పట్టించిన వెంటనే నీళ్ల విరేచనం అవటం
- బరువు పెరగకపోవటం
- పొట్ట నిండుగా కనిపించటం
- వాంతులు అవటం
- రోజుకి 8 నుంచి 10 సార్లు విరేచనాలు
- అపానవాయువు ఎక్కువగా పోతూ ఉండటం
- పిల్లలు అసహనంగా గుక్కపట్టి ఏడుస్తూ ఉండటం
- త్వరత్వరగా బరువు కోల్పోవటం

ఈ లక్షణం సహజం

నెల రోజుల్లోపు పసికందుల్లో 'గ్యాస్ట్రో కోలిక్ రిఫ్లెక్స్' లక్షణం ఉంటుంది. వీళ్లకు పాలు తాగిన వెంటనే విరేచనం అవుతుంది. దాంతో తల్లులు కంగారు పడిపోతారు. తాగిన పాలన్నీ విరేచనం రూపంలో బయటకు వెళ్లిపోతున్నాయని, ఇలాగైతే పిల్లలకు బలం ఎలా వస్తుందని? ఆందోళన పడతారు. కానీ ఇది సహజం. పాలు తాగిన వెంటనే విరేచనం అవుతున్నా, పిల్లలు బరువు తగ్గకపోతే కంగారు పడాల్సిన అవసరం లేదు. కానీ విరేచనంతోపాటు శరీర బరువు కూడా క్రమేపీ తగ్గుతూ ఉంటే మాత్రం ఆ లక్షణాలను లాక్టోజెన్ ఇంటాలరెన్స్‌గా భావించి వెంటనే వైద్యుల దృష్టికి తీసుకెళ్లాలి. ఇక డబ్బా పాలు ...

తల్లి పాలకు ప్రత్యామ్నాయం

లాక్టోజెన్ లేని పాలు

పాలు పడకపోవటంలో రకాలున్నాయి

కంజెనిటల్, ప్రైమరీ, సెకండరీ...ఇలా లాక్టోజ్ ఇంటాలరెన్స్‌లో రకాలున్నాయి.

పుట్టిన పసికందుల్లో కనిపించే కంజెనిటల్ లాక్టోజ్ ఇంటాలరెన్స్ కొంత అరుదైనది. కానీ ప్రైమరీ, సెకండరీ లాక్టోజెన్ ఇంటాలరెన్స్ ఎక్కువగా కనిపిస్తూ ఉంటాయి.

ప్రైమరీ లాక్టోజ్ ఇంటాలరెన్స్: లాక్టేజ్ లోపం ఉండి, పుట్టిన సంవత్సరం నుంచి కౌమార వయసు వరకూ ఎప్పుడైనా ఇది బయటపడొచ్చు. ఇలాంటి పరిస్థితి ఉంటే దాన్ని ప్రైమరీ లాక్టోజెన్ ఇంటాలరెన్స్ అనుకోవాలి. ఈ వయసులో వాళ్ల ఆహారపుటలవాట్ల ఆధారంగా శరీరంలోని ఎంజైమ్ సరిపడినంత లేక సమస్య హఠాత్తుగా బయల్పడొచ్చు. ఉదాహరణకు రోజుకి ఒక గ్లాసు పాలు తాగుతున్నప్పుడు ఎలాంటి ఇబ్బంది కలగకపోయినా, పాలు, పాల ఉత్పత్తుల శాతం పెంచినప్పుడు లాక్టోజన్ ఇంటాలరెన్స్ తలెత్తవచ్చు. ఇలా జరిగితే ఆహారం ద్వారా శరీరంలోకి చేరుతున్న లాక్టోజన్‌ను అరిగించేంత లాక్టేస్ పేగుల్లో లేదని అర్థం చేసుకోవాలి.

సెంకడరీ లాక్టోజ్ ఇంటాలరెన్స్: సాధారణంగా పిల్లలు రోటా వైరస్ బారిన పడుతూ ఉంటారు. విరేచనాలతో వేధించే ఈ వైరస్‌కు విరుగుడుగా వైద్యులు 'రోటా వైరస్' ఇంజెక్షన్ ఇస్తారు. దాంతో వ్యాధి ...



రాగుల ఇడ్లీ

ఆరోగ్య వంటకం



చాక్లెట్లు తింటే మొటిమలొస్తాయా?

అపోహ - వాస్తవం



దగ్గుకి పైనాపిల్



ఎసిడిటీ టక్కున మాయం!

చిట్కా

చిట్కాలే

మీకు తెలుసా!

... మనుషులను ఇట్టే కనిపెట్టేసి, కుట్టేస్తూ ఉంటాయి.

ఫేస్ యోగాతో నవయౌవనం



పరిమాణమా? ప్రభావమా?

సెక్సువల్ హెల్త్



డైలీ సుడోకు - 73


2	3	7		4		1		
					3	6		
9						3	5	
	4	6	5		7			
		5	4		2	8		
			8		1	4	6	
	7	2						6
		1	2					
		3		5		7	2	4

ఎలా పూరించాలి?

ప్రతి బాక్స్‌లోనూ 9 గళ్లు ఉంటాయి.

నిలువుగానూ, అడ్డంగానూ ప్రతీ ...

సుడోకు- 72 సమాధానం



నేనెప్పటికీ కుర్రాడినే...

- బాలకృష్ణ



సి. కల్యాణ్, వినాయక్, బాలకృష్ణ, బోయపాటి శ్రీను, చిరంతన్‌భట్, రవికుమార్

"పంచెకట్టులోన ప్రపంచాన మొనగాడు. కండువా లేనిదే గడపైనా దాటనివాడు. పంచభక్ష్య పరమాణ్ణంబులు పళ్లెమందుంచిన గోంగూరకై ఎదురు చూచువాడు. ఎవడయ్యా? ఇంకెవడు? మన తెలుగువాడు' అని సినారెగారు నాన్నగారిని ఉద్దేశిస్తూ రాసిన పద్యమది. ఆ విధంగా తెలుగు ప్రేక్షకులు కోరుకునే నవరసాలు ఉన్న చిత్రమిది" అన్నారు బాలకృష్ణ. ఆయన హీరోగా కేయస్ రవికుమార్ దర్శకత్వంలో సి. కల్యాణ్ నిర్మించిన సినిమా 'జై సింహా'. నయనతార, హరిప్రియ, నటాషా దోషి హీరోయిన్లు. చిరంతన్ భట్ స్వరకర్త. సంక్రాంతి సందర్భంగా ఈ శుక్రవారం విడుదలవుతోన్న ఈ సినిమా ప్రీ-రిలీజ్ అండ్ ప్లాటినమ్ డిస్క్ ఫంక్షన్ సోమవారం రాత్రి హైదరాబాద్‌లో జరిగింది. బాలకృష్ణతో పాటు చిత్ర బృందానికి దర్శకులు వీవీ వినాయక్, బోయపాటి శ్రీను ప్లాటినమ్ డిస్కులు అందజేశారు. అనంతరం బాలకృష్ణ మాట్లాడుతూ "సినిమా సినిమాకీ వైవిధ్యం ఉండాలి. ప్రేక్షకులకు ఏదో కొత్తదనం ఇవ్వాలనే తపనతో ఈ సినిమా చేశా. మా ఇంట్లోవాళ్లకూ ఈ కథ చెప్పలేదు. ఇప్పటివరకూ ఏ సినిమాలో రాని ట్విస్ట్ ఈ సినిమాలో ఉంది. కేయస్ రవికుమార్‌తో ఎనిమిదేళ్లుగా సినిమా చేయాలనుకుంటున్నా. ఇప్పటికి కుదిరింది. సినిమా బాగా వచ్చింది. నేనెప్పటికీ కుర్రాడినే. మనకు వయసుతో సంబంధం లేదు. డ్యాన్స్ మాస్టర్ జానీ చేసిన సాంగులో మంచి స్టెప్పులు వేయించారు" అన్నారు. "ప్రేక్షకులందరికీ ప్రేమంటే ఎలా ఉండాలి? అభిమానమంటే ఎలా ఉండాలి? గురువును ఎలా గౌరవించాలి? అని చెప్పే చిత్రమిది" అన్నారు సి. కల్యాణ్. దర్శకుడు కేయస్ రవికుమార్ మాట్లాడుతూ "తమిళనాడులో 'బాలకృష్ణకి కోపం ఎక్కువ. ఆయనతో ఎలా చేయబోతున్నారు' అన్నారు. నాకు భయంగా ఉండేది. తర్వాత డిస్కషన్లలో, షూటింగులో ఒక్క రోజు, ఒక్క షాట్‌లో కూడా ఆయన దగ్గర నాకు కోపం కనిపించలేదు. నాతో కంపేర్ చేస్తే ఆయనకు ఫైవ్ పర్సెంట్ కోపం కూడా లేదు. నేను సుమారు 45 సినిమాలు చేశా. ప్రతి హీరో మార్పులు-చేర్పులు చెప్పేవారు. కానీ, ఇద్దరే ఇద్దరు హీరోలు నన్నేమీ అడగలేదు. తమిళంలో అజిత్, తెలుగులో బాలకృష్ణగారు. ఒక్క షాట్‌లో కూడా క్వశ్చన్ చేయలేదు. అసిస్టెంట్లు ఇరిటేట్ చేస్తే ఆయనకు కోపం వస్తుంది. చాలా మందికి నన్ను ఈ చిత్రానికి సెలక్ట్ చేసిందెవరు? యాక్సెప్ట్ చేసిందెవరు? అనేది తెలీదు. ఆ ఇద్దరూ... కల్యాణ్, బాలకృష్ణగార్లు. వాళ్లకి థ్యాంక్స్. నాకు మంచి ఆర్టిస్టులను, టెక్నీషియన్లు ఇచ్చారు. బోయపాటి శ్రీనుగారు సినిమాకి క్లాప్ ఇచ్చారు. ఇప్పుడు ప్లాటినమ్ డిస్క్స్ ఇచ్చారు. 100 డేస్ షీల్డ్ కూడా ఆయనే ఇవ్వాలని కోరుకుంటున్నా" అన్నారు. వీవీ వినాయక్ మాట్లాడుతూ "బాలకృష్ణగారు సెట్‌లో చిన్నవాళ్ల నుంచి పెద్దవాళ్ల వరకూ ఒకే రకంగా ట్రీట్ చేసే విధానం, అందర్నీ పలకరించే విధానం, ఆయన ఇచ్చే మర్యాద ఎప్పటికీ మర్చిపోలేనిది. 'నరసింహనాయుడు' తర్వాత మళ్లీ ఓ బిడ్డ సెంటిమెంట్‌తో బాలకృష్ణగారు చేసిన చిత్రమిది. నేను క్లైమాక్స్ విన్నా. ఒక పాట కూడా చూశా. ఆయన ఫ్యాన్స్ ఆల్రెడీ సంక్రాంతి హిట్ అందుకున్నట్లే" అన్నారు. బోయపాటి శ్రీను మాట్లాడుతూ "బాలయ్యబాబుగారు గురించి నేను చెప్పడం కన్నా... చేసి చూపిస్తా. ఆయనతో సినిమా చేస్తున్నా. ఏ సినిమా అయినా ఆయన కసిగా నిలబడతాడు, కసితో నిలబెడతాడు. ట్రైలర్‌లో మీరు చూసింది తక్కువ. థియేటర్లలో చూడబోయేది ఎక్కువ. సినిమాను ప్రేమించి తీసే నిర్మాతలు తెలుగు పరిశ్రమకు అవసరం. అలాంటివారిలో సి. కల్యాణ్‌గారు ఉంటారు" అన్నారు.

సంక్రాంతికి ముందు సిటీలో...

నాగార్జున, మహేశ్‌బాబు, ప్రభాస్, అల్లు అర్జున్... మన హీరోల ఇళ్లన్నీ ఎక్కడున్నాయి? హైదరాబాద్ సిటీలో! అందువల్లే, ఇప్పుడీ నలుగురూ తమ తాజా సినిమా షూటింగులను హైదరాబాద్‌లో ప్లాన్ చేశారు. ఎందుకు? అంటే... సొంతింట్లో కుటుంబ సభ్యుల సమక్షంలో సంక్రాంతి సంబరాలను చేసుకోవాలనే అట! హైదరాబాద్‌కి దూరంగా ఎక్కడో షూటింగులు పెట్టుకుంటే... పండక్కి ముందు షూటింగు, ట్రావెలింగులతో హడావుడీ గట్రా ఉంటాయి! అందుకే, హైదరాబాద్‌లో తాజా షెడ్యూల్స్ సెట్ చేశారని తెలుస్తోంది.

గచ్చిబౌలిలో కింగ్ గన్



సుమారు పాతికేళ్ల తర్వాత రామ్‌గోపాల్ వర్మ దర్శకత్వంలో నాగార్జున హీరోగా నటిస్తున్న సినిమా చిత్రీకరణ హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో జరుగుతోంది. నాగార్జున సీరియస్ లుక్కు, చేతిలో గన్ను, టేబుల్‌పై టీకప్పు... ఫస్ట్ లుక్‌లోనే సినిమా ఎలా ఉంటుందో చెప్పేశారు వర్మ. లుక్కుకి తగ్గట్టు యాక్షన్ సీన్లు తీస్తున్నారట!

శంకర్‌పల్లిలో సీయం



మహేశ్‌బాబు ముఖ్యమంత్రిగా నటిస్తున్న సినిమా 'భరత్ అనే నేను'. కొరటాల శివ దర్శకత్వంలో డీవీవీ దానయ్య నిర్మిస్తున్న ఈ సినిమా చిత్రీకరణ హైదరాబాద్ శివార్లలోని శంకరపల్లిలో జరుగుతోంది. విదేశాల్లో విహారయాత్ర ముగించుకుని సిటీకి వచ్చిన వెంటనే మహేశ్ షూటింగ్ స్టార్ట్ చేశారు.

ఈ నలుగురే కాదు... అక్కినేని నాగచైతన్య హీరోగా చందూ మొండేటి దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తున్న 'సవ్యసాచి' చిత్రీకరణ కూడా హైదరాబాద్‌లోనే జరుగుతోంది. ఈ హీరోలందరూ సంక్రాంతికి రెండు మూడు రోజులు సెలవులు ఇచ్చి తర్వాత షూటింగులు ప్రారంభించాలనుకుంటున్నారట!!

దుబాయ్‌లో కాదు..



ప్రభాస్ హీరోగా సుజిత్ దర్శకత్వంలో యు.వి. క్రియేషన్స్ నిర్మిస్తున్న 'సాహో' దుబాయ్ షెడ్యూల్ ఆల్రెడీ ఓసారి వాయిదా పడింది. డిసెంబర్‌లో అక్కడ చిత్రీకరించాలనుకున్నారు. కుదరలేదు. ఈ నెలలోనే దుబాయ్ వెళ్తారన్నారు. కానీ, వెళ్లడం లేదు. ఈ రోజు నుంచి హైదరాబాద్ సిటీలో 'సాహో' తాజా షెడ్యూల్ మొదలవుతోంది.

ఫ్యామిలీతో... సూర్య



అల్లు అర్జున్, తమిళ నటుడు అర్జున్, నదియా అండ్ 'నా పేరు సూర్య నా ఇల్లు ఇండియా' టీమ్ ఇప్పుడు హైదరాబాద్‌లోనే ఉన్నారు. లగడపాటి శిరీషా శ్రీధర్ నిర్మిస్తున్న ఈ సినిమా కోసం కీలక తారాగణంపై దర్శకుడు వక్కంతం వంశీ ఫ్యామిలీ నేపథ్యంలో వచ్చే సన్నివేశాలు తీస్తున్నారు.

లెక్కలు తేలాల్సిందే!



అనుష్క

ఎక్కడ? భాగమతి అడ్డాలో! ఏమైంది? అడ్డాలోకి ఎవరెవరో వస్తున్నారట! వెళ్తున్నారట! అందుకని, 'ఎవడు పడితే వాడు రావడానికి... ఎప్పుడు పడితే అప్పుడు రావడానికి.. ఇదేమైనా పశువుల గొడ్డా? భాగమతి అడ్డా! లెక్కలు తేలాలి. ఒక్కడినీ పోనివ్వను' అని అనుష్క గట్టిగా వార్నింగ్ ఇచ్చింది. 'పిల్ల జమిందార్' ఫేమ్ అశోక్ దర్శకత్వంలో అనుష్క ప్రధాన పాత్రధారిగా యు.వి. క్రియేషన్స్ పతాకంపై వంశీ, ప్రమోద్ నిర్మించిన సినిమా 'భాగమతి'. సోమవారం విడుదల చేసిన ఈ సినిమా ట్రైలర్ మొత్తానికీ, చివర్లో అనుష్క ఇచ్చిన వార్నింగ్ హైలైట్‌గా నిలిచింది. ఆల్మోస్ట్ కథను కూడా ఈ ట్రైలర్‌లోనే చెప్పే ప్రయత్నం చేశారు దర్శకుడు. 'ఊరి చివర్లో దెయ్యాలు ఉండడానికి కూడా భయపడే ఓ భారీ భవంతి. అందులో ఒక అమ్మాయిని బంధీగా పడేస్తారు కొందరు. మరీ సమాజానికి ఉపయోగపడే పనులు ఎక్కువ చేస్తూ... ప్రజల్లో మంచి పేరు తెచ్చుకుంటుందని! అక్కడ ఆమె శరీరంలోకి ఆత్మ ప్రవేశిస్తుంది!' ఆ తర్వాత ఏం జరిగిందనేది చిత్రకథ. "అనుష్క నటన, అశోక్ దర్శకత్వం, తమన్ సంగీతం, మధి కెమెరా వర్క్ ప్రేక్షకులను అలరిస్తాయి. ఈ నెల 26న చిత్రాన్ని విడుదల చేస్తున్నాం" అన్నారు నిర్మాతలు.

ప్రేమికా... మనసుపై స్వారీ చేసేయ్



తమన్నా, కల్యాణ్‌రామ్

అమ్మాయి పేరు మీరా... మేజిక్ 100 ఎఫ్‌ఎమ్‌లో ఆర్జే (రేడియో జాకీ). అబ్బాయి పేరు వరుణ్... ప్రస్తుతానికి ఏం చేస్తాడనేది సస్పెన్స్. కానీ, మీరాతో పీకల్లోతు ప్రేమలో మునుగుతాడనేదీ, తర్వాత దూరమవుతాడనేదీ తెలుస్తుంది. అసలు, వరుణ్-మీరాల కథేంటి? అనేది 'నా... నువ్వే' సినిమా. నందమూరి కల్యాణ్‌రామ్ వరుణ్‌గా, తమన్నా మీరాగా నటిస్తున్న చిత్రమిది. '180' ఫేమ్ జయేంద్ర దర్శకుడు. మహేశ్ ఎస్. కోనేరు సమర్పణలో కిరణ్ ముప్పవరపు, విజయ్ వట్టికూటి నిర్మిస్తున్న ఈ చిత్రానికి 'నా... నువ్వే' టైటిల్ ఖరారు చేసినట్టు ప్రకటించారు. అలాగే, ఫస్ట్ గ్లింప్స్ (టీజర్) విడుదల చేశారు. "కల్యాణ్‌రామ్‌గారికి కంప్లీట్‌గా సరికొత్త మేకోవర్‌లో ఇస్తుందీ సినిమా. 'ప్రేమికా... మనసుపై స్వారీ చేసేయ్' గీతంతో సాగే ఫస్ట్ గ్లింప్స్‌కి మంచి స్పందన లభిస్తోంది. వేసవిలో చిత్రాన్ని విడుదల చేయాలనుకుంటున్నాం" అన్నారు మహేశ్ ఎస్. కోనేరు. "ఈ నెలాఖరుకి చిత్రీకరణ పూర్తవుతుంది. కొత్త కాన్సెప్ట్‌లో, ఫ్రెష్ లుక్‌తో రూపొందుతోందీ సినిమా" అన్నారు నిర్మాతలలో ఒకరైన కిరణ్. ఈ చిత్రానికి సంగీతం: శరెత్.

అడ్డంకులు తొలిగాయి



దీపిక

నెలల నిరీక్షణ ఫలించింది. ఎట్టకేలకు విడుదలకు అనుమతి లభించింది. సెన్సార్ ఆదేశంపై పేరు మార్చుకొన్న 'పద్మావత్' చిత్రం ఈ నెల 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ విషయాన్ని చిత్రనిర్మాణ సంస్థ వయాకామ్ 18 మోషన్ పిక్చర్స్ సోమవారం అధికారికంగా ప్రకటించింది. దీంతో అదే రోజున విడుదలవుతున్న అక్షయ్‌కుమార్ చిత్రం 'ప్యాడ్‌మ్యాన్'తో పోటీ అనివార్యమైంది. నిజానికి గత ఏడాది డిసెంబర్ ఒకటిన 'పద్మావతి' చిత్రం విడుదల కావాల్సి ఉంది. రాజ్‌పుత్ జాతికి సంబంధించిన వాస్తవాలను సినిమాలో వక్రీకరించారనే రాజ్‌పుత్ కర్ణీ సేన ఘాటుగా విమర్శించడంతో 'పద్మావతి' సినిమాపై వివాదం రాజుకుంది. అది పెరిగి పెరిగి సినిమాను నిషేదించాలనే పరిస్థితి వరకూ వెళ్లింది. ఇది యథార్థ గాథ కాదనీ కొన్ని కల్పిత సంఘటనలతో సినిమా రూపొందించాననీ దర్శకుడు సంజయ్‌లీలా భన్సాలీ పార్లమెంటరీ కమిటీకి వివరణ ఇచ్చినా వివాదం సద్దుమణగలేదు. గత నెల్లో సెన్సార్ బోర్డ్ నియమించిన ప్రత్యేక సలహా సంఘం 'పద్మావతి' చిత్రాన్ని చూసింది. టైటిల్ మార్పు సహా మరో నాలుగు మార్పులు చేయాలని ఆదేశించింది. వాటికి నిర్మాతలు అంగీకరించడంతో యు, ఏ సర్టిఫికెట్ మంజూరు చేసింది సెన్సార్ బోర్డ్. రాణి పద్మావతిగా ఈ చిత్రంలో దీపిక నటించారు.

ఆంధ్రజ్యోతి
NRI ప్రవాస PRAVASA
విజయవాడ • మంగళవారం 9 జనవరి 2018

నేడే తొలి పీఐవో సదస్సు

ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల్లో ఉంటున్న భారత సంతతికి చెందిన ఎంపీలు, మేయర్లతో ఢిల్లీలో సమావేశం ఏర్పాటు చేశారు. తొలిసారి నిర్వహించనున్న భారత సంతతి(పీఐవో) పార్లమెంటేరియన్ల సమావేశాన్ని మంగళవారం ప్రధాని మోదీ ప్రారంభిస్తారు. ఈ సదస్సుకు 23 దేశాల నుంచి 141 మంది ప్రజాప్రతినిధులు హాజరవుతారని విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి(ఓఐఏ) ధ్యానేశ్వర్ మూలే తెలిపారు.



హిందూ శిశువు అంత్యక్రియలకు ఇబ్బందులు

నిబంధనలు అంగీకరించవన్న సౌదీ అధికారులు.. ఆస్పత్రికి అప్పగించిన తల్లిదండ్రులు

(ఆంధ్రజ్యోతి గల్ఫ్ ప్రతినిధి)

హిందువుగా పుట్టిన పాపానికి.. సౌదీలో ఒక ప్రవాసీ తెలుగు దంపతులకు జన్మించిన పసివాడు మరణించి దాదాపు వారం కావస్తున్నా అంతిమ సంస్కారాలే జరగని దుస్థితి! సికింద్రాబాద్‌లోని సఫిల్ గూడకు చెందిన ఆలపాటి అనంద్, ఉష దంపతులు సౌదీ అరేబియాలో నివాసముంటున్నారు. వృత్తిరీత్యా ఇంజినీర్ అయిన ఆనంద్ బాల్యమంతా సౌదీలోనే గడిచింది. అక్కడే తల్లిదండ్రులతో పాటు పెరిగిన ఆయన.. భార్యతో కలిసి రియాధ్ నగరంలో నివాసముంటున్నారు. 2017 డిసెంబరు 31న వారికి కవలలు జన్మించారు. ఒకరు ఆడ శిశువు కాగ మరొకరు మగ శిశువు. అయితే, అనారోగ్యంతో మగ శిశువు పుట్టిన రెండు రోజులకే.. జనవరి 2 న ఆసుపత్రిలో మరణించాడు. అప్పటి నుండి ఆ శిశువుకు అంత్యక్రియలు చేయడానికి కుటుంబం అనేక కష్టాలు ఎదుర్కొంటోంది. హిందువుల అంత్యక్రియలకు సౌదీ అరేబియా నిబంధనలు ఒప్పుకోవని చెప్పడంతో వారు అయోమయానికి గురయ్యారు. ఎట్టకేలకు.. సోమవారంనాడు శిశువును రియాధ్‌లోని ఒక ప్రధాన ఆసుపత్రికి అప్పగించారు. సాధారణంగా సౌదీలో ఇస్లామేతరులు మరణిస్తే వారి మృతదేహాలను స్వదేశాలకు తరలిస్తారు. కొన్ని ప్రత్యేక సందర్భాల్లో.. పెద్దలను స్థానికంగా ఖననం చేయనిస్తారు. దహనానికి మాత్రం అనుమతి లేదు.

ఏ దేశంలో ఏముంది?

Foreign

ఇరాన్ అంటే భయమెందుకు?

ఇరాన్ అనగానే కఠినమైన చట్టాలు.. క్రూరమైన శిక్షలు విధించే ఒక ముస్లిం దేశం మన కళ్ల ముందు కనిపిస్తుంది. కానీ ఇదంతా నిజం కాదంటారు అక్కడకు వెళ్లొచ్చిన పర్యాటకులు. ఇరాక్ గురించి బయట జరుగుతున్న ప్రచారంలో 90శాతం అసత్యమేనంటారు. ఇరాన్‌కు వెళ్లినప్పుడు అక్కడ ఎలా మసలుకోవాలో తెలుసుకుందాం..

స్నేహపూర్వకమైన ప్రజలు

ప్రపంచంలో అత్యంత పురాతనమైన పట్టణాలున్న దేశాల్లో ఇరాన్ కూడా ఒకటి. తమ సంస్కృతి, సంప్రదాయాలకు అక్కడి ప్రజలు అధిక ప్రాధాన్యమిస్తారు. 1979లో జరిగిన హింసాత్మక సంఘటనల తర్వాత ఇరవై ఏళ్ల పాటు ఇరాన్‌పై పాశ్చాత్య దేశాలు ఆంక్షలు విధించాయి. ఇప్పుడిప్పుడే ఆంక్షలు సడలుతుండటంతో పర్యాటకుల సంఖ్య పెరుగుతోంది. వాస్తవానికి ఇరాన్ అనేక తెగల సంగమం. ఇక్కడ అజరీ, కుర్దిష్, పర్షియన్ వంటి అనేక తెగల ప్రజలు కనిపిస్తారు. ఒక్కొక్కరిది ఒక్కో రకమైన సంస్కృతి. అందరూ పర్యాటకులను ఆదరిస్తారు. అందువల్ల ఇరాన్‌కు వెళ్లాలంటే భయపడాల్సిన అవసరమే లేదు. అయితే అక్కడి ప్రజలు ఒకరికొకరు ఎదురుపడినప్పుడు 'సలాం' చేసుకుంటూ ఉంటారు. పర్యాటకులు ఈ విషయాన్ని గమనించాలి. ఇరాన్‌లో ప్రజలు పాశ్చాత్య దుస్తులే ధరిస్తారు. ప్రపంచంలో ఎక్కడ ఎలాంటి ఫ్యాషన్ వచ్చినా.. అది వెంటనే ఇరాన్ రాజధాని తెహ్రాన్‌లో ప్రత్యక్షమవుతుంది. అయితే మహిళలు కురచ దుస్తులు ధరించటం ఇరాన్‌లో నేరం. అందువల్ల అక్కడకు వెళ్లినప్పుడు కురచ బట్టలు వేసుకోకూడదు. అలాగే, పురుషులు లాగులు ధరించి బయటకు రావటం నిషిద్ధం. పర్యాటకులు ఈ రెండు విషయాలను గమనిస్తే చాలు. ప్రపంచంలో రుచికరమైన ఆహారపదార్థాల్లో పర్షియన్ వంటకాలు తప్పనిసరిగా ఉంటాయి. వీటిని ఆస్వాదించాలంటే ఇరాన్ వెళ్లాల్సిందే. రకరకాల రోటీలు, స్వీట్లు అక్కడ విరివిరిగా లభిస్తాయి. ఇరాన్‌లో ఎవరి ఇంటికైనా వెళ్లాలంటే స్వీట్స్‌ను తప్పనిసరిగా తీసుకువెళ్లాల్సిందే. ఇరాన్‌లో ఎక్కడికి వెళ్లినా పరిశుభ్రమైన మంచినీరు లభిస్తుంది. ఇక హోటళ్లకు వెళ్లినప్పుడు టిప్పులను తప్పనిసరిగా ఇవ్వాలి.

–స్పెషల్ డెస్క్

హిందూరతన్ అవార్డును తిరస్కరించిన జలగం సుధీర్



మర్రిగూడ, జనవరి 8: హిందూరతన్-2018 అవార్డును తిరస్కరిస్తున్నట్లు జలగం సుధీర్ ప్రకటించారు. ఈ మేరకు 'ఆంధ్రజ్యోతి' ప్రతినిధికి సోమవారం ఫోన్‌లో చెప్పారు. విదేశాల్లో భారతదేశ ఔన్నత్యాన్ని చాటిచెప్పినందుకుగాను ప్రవాస భారతీయుడు జలగం సుధీర్‌ను హిందూరతన్-2018 అవార్డుకు ఎన్‌ఆర్‌ఐ వెల్ఫేర్ సొసైటీ ఆఫ్ ఇండియా ఎంపిక చేసింది. ఈ నెల 9న బ్యాంకాక్‌లో జరిగే ప్రవాస భారతీయ దివాస్ వేడుకల్లో భాగంగా ఈ అవార్డును ఆయన అందుకోవల్సి ఉంది. అయితే, నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలంలోని ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంత గ్రామాలైన శివన్నగూడ, సరంపేట, బట్లపల్లిలో ఉన్న ఫ్లోరైడ్ బాధితులను జలగం సుధీర్ ఇటీవల కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రతిసారి ఎవరో ఒకరు వచ్చి తమను పరామర్శిస్తూ జంతువులా చూస్తున్నారని, ప్రభుత్వం ఇచ్చే రూ. 1500లు చాలడంలేదని ఫ్లోరైడ్ బాధితులు తనతో చెప్పుకుని కంటతడి పెట్టారని 'ఆంధ్రజ్యోతి'కి సుధీర్ తెలిపారు. ఫ్లోరైడ్ బాధితులకు ప్రభుత్వం చేయూతనిచ్చే వరకు హిందూరతన్ అవార్డును తీసుకోనని స్పష్టం చేశారు.

మోజు తీరగానే తలాక్

భార్యలను వదిలేస్తున్న భర్తలు

వివాహేతర సంబంధాలతో పెరుగుతున్న ధోరణి



వృద్ధులదీ అదే తీరు.. పడుచు పెళ్లాం కావాలని పట్టు ..15-20 ఏళ్ల బంధాన్నీ తెంచుకుంటున్న దుర్మార్గం

పాతబస్తీలో మహిళల పరిస్థితి దుర్భరం. అందం మెరుగు పరుచుకునేందుకు కాస్మెటిక్ సర్జరీలవైపు చూపు

ఆమె పేరు ఆఫ్రిన్ బానూ (పేరు మార్చాం). తండ్రి చిన్నప్పుడే చనిపోయాడు. నిరుపేద కుటుంబమైనా కష్టపడి చదివి ఎంబీబీఎస్ పూర్తి చేసింది. కువైత్‌లో ని ఓసాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌తో ఆమెకు పెళ్లయింది. ఆఫ్రిన్ పెళ్లికలలు ఏడాదిలోపే కల్లలయ్యాయి. ఆమె భర్త కువైత్‌లోనే ఓ ఫిలిప్పైన్స్ యువతి మోజులో పడి ఆఫ్రిన్‌కు తలాక్ చెప్పాడు. హైదరాబాద్‌కు తిరిగొచ్చిన ఆమె ఓ కార్పొరేట్ ఆస్పత్రిలో పనిచేస్తోంది.

హైదరాబాద్ టోలిచౌకి ప్రాంతానికి చెందిన యువకుడు తన భార్య, అన్నతో కలిసి కువైత్‌లో స్థిరపడ్డాడు. చుక్క తెగిపడ్డట్టుగా హైదరాబాద్‌కు వచ్చే అతడు ఈ మధ్య తరచూ వస్తున్నాడు. భార్య ఆరా తీస్తే.. వదినతో అక్రమ సంబంధం పెట్టుకున్నట్టు తెలిసింది. అన్న భార్య కోసమే అతడు నగరానికి వెళుతున్నట్టు తెలుసుకుంది. భర్త సోదరుడికి విషయం చెప్పేందుకు ప్రయత్నించేలోపే ఆమెకు తలాక్ చెప్పి ఇంట్లోంచి గెంటివేశాడు. గోల్కొండ పోలీస్ స్టేషన్‌లో ఈ కేసు నడుస్తోంది.

పేద, ధనిక తేడా లేకుండా ముస్లిం మహిళల్లో తలాక్ బాధితులు ఎంతోమంది ఉన్నారు. ఒక్కొక్కరిది ఒక్కో కన్నీటి గాథ. పెళ్లయిన తర్వాత తనకు భర్తే ప్రపంచం అని ఆమె అనుకుంటుంది. నిండు నూరేళ్ల కష్టసుఖాల్లో అతడు తోడుగా ఉంటాడనే ఆశలతో అత్తారింట్లో అడుగుపెడుతుంది. అయితే, ఆమె తీపి కలల ప్రపంచాన్ని చేదు వాస్తవాలు ఛిద్రం చేస్తున్నాయి. దీనికి పవిత్రమైన వివాహ బంధాన్ని భర్త చూసే కోణమే కారణం!! భార్య పట్ల అతడిది ఆకర్షణ మాత్రమే. అందుకే.. ఆమె పట్ల మోజు తీరగానే నిర్దాక్షిణ్యంగా వదిలించేసుకుంటున్నాడు. ఇందుకు ఆ 'మద'మహారాజు ఉపయోగించే అస్త్రం తలాక్! భార్యకు ముఖం మీదే ముమ్మారు తలాక్ చెప్పేవారు కొందరు.. ఫోన్లో తలాక్ చెప్పేవారు ఇంకొందరు. లేఖ, పేపర్ ప్రకటన, వాట్సప్ మెసేజ్ ద్వారా తలాక్ చెప్పేవారి సంఖ్యా తక్కువేమీ కాదు. "ఇక నీదారి నీది.. నాదారి నాది" అంటూ భర్త ఒక్క ముక్కలో తేల్చేస్తుండడంతో భార్యలు అటు పుట్టినింటికి, ఇటు మెట్టినింటికి దూరమై.. పిల్లాపాపలతో రోడ్డుపాలవుతున్నారు.

వారిది ప్రేమ వివాహం. ఇద్దరూ డాక్టర్లే. ఆస్ట్రేలియాలో ఉంటున్నారు. పెళ్లయి రెండేళ్లు గడిచాయి. ఆమెపై అతడికి మోజు తీరింది. ప్రేమ పెళ్లితో నష్టపోయిన కట్నాన్ని మరో పెళ్లి చేసుకోవడం ద్వారా భర్తీ చేసుకోవాలనుకున్నాడు.అంతే.. అకారణంగా భార్యను సూటిపోటి మాటలతో వేధించాడు. బెడ్‌రూంలో కెమెరాలు పెట్టించి ఇద్దరూ సన్నిహితంగా దృశ్యాలను చిత్రీకరించాడు. ఇదేం పాడుపని అని ఆమె ప్రశ్నించినందుకు తలాక్ చెప్పి వదిలించుకున్నాడు.

బాధితులకు అండగా

తలాక్ బాధితులు, నిరాదరణకు గురైన మహిళలను గుర్తించి వారి భర్తలు, అత్తింటి వారితో చర్చలు జరిపి వారికి న్యాయం చేకూర్చడానికి తాము కృషి చేస్తున్నట్టు షాహీన్ ఉమెన్ రీసోర్సెస్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ సంస్థ నిర్వాహకురాలు జమీలా నిషాత్ తెలిపారు. 15ఏళ్లలో సంస్థ తరఫున రెండువేలకు పైగా జంటలకు కౌన్సెలింగ్ నిర్వహించినట్లు ఆమె తెలిపారు. భార్యలు తాముకోరుకున్న రీతిలో అందంగా లేరనే కారణంతో ఎక్కువ మంది తలాక్ చెబుతున్నారని తెలిపారు. విడిపోయేందుకు సిద్ధపడిన జంటల్లో 90శాతానికి పైగా జంటలకు విజయవంతంగా కౌన్సెలింగ్ ఇచ్చినట్టు చెప్పారు.



ఒక్కొక్కరిదీ ఒకో వ్యథ..

నగరంలో పాతబస్తీ, తదితర ప్రాంతాల్లో 'ఆంధ్రజ్యోతి' బృందం పర్యటించి తలాక్ బాధితులను పలకరించింది. తమను అకారణంగా భర్తలు విడిచి పెట్టారని కొందరు, వయస్సు పైబడి అందం తగ్గిందనే కారణంతో వదిలించుకున్నారని ఇంకొందరు.. విదేశాల్లో ఏర్పరచుకున్న వివాహేతర సంబంధాలను కాపాడుకునేందుకు కొందరు తలాక్ చెప్పారని కన్నీళ్లు పెట్టుకున్నారు. బాధితుల్లో పేదలే కాదు చదువుకున్నవారు, వివిధ రంగాల్లో ప్రొఫెషనల్స్‌గా స్థిరపడ్డవారు కూడా ఉన్నారు.

తల్లిని ప్రేమించనివాడిని నమ్మలేం!


భర్తకు విడాకులతో సౌదీ మహిళ సంచలనం

భర్త నుంచి విడాకులు కోరుతూ ఓ సౌదీ యువతి చెప్పిన కారణం.. యావత్ ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచింది. 'నా భర్త అతని తల్లి కంటే నన్నే ఎక్కువ ప్రేమిస్తున్నాడు. వెంటనే అతడి నుంచి నాకు విడాకులు ఇప్పించండి' అంటూ ఆమె వేసిన పిటిషన్ సౌదీ కోర్టును కూడా ఆలోచనలో పడేసింది. తాను ఎంతో ప్రేమించిన భార్య ఇలా చేసినందుకు 29 ఏళ్ల ఆమె భర్త షాక్ అయ్యాడు. 'నీతో బంధం కోసం ఏదైనా చేస్తాను. నన్ను విడిచి వెళ్లకు' అని కోర్టులోనే బతిమాలాడు. కానీ ఆ యువతి తన నిర్ణయాన్ని మార్చుకోలేదు. 'తల్లినే ప్రేమించని వాడు..నన్ను మాత్రం ఎంతకాలం ప్రేమిస్తాడు? రేపు ఇంకో అమ్మాయి వెంటపడడని గ్యారంటీ ఏమిటి? అందుకే విడాకులు ఇప్పించండి' అని ఆ యువతి స్పష్టం చేసింది. ఆమె మాటలను అభినందించిన న్యాయమూర్తి విడాకులు మంజూరు చేశారు. – సెంట్రల్ డెస్క్

అతడి వయసు 64 ఏళ్లు. భార్యతో 40 ఏళ్లు కాపురం చేశాడు. ముగ్గురు పిల్లలున్నారు. ఒకానొక రోజు భార్యంటే తనకిష్టం లేదని తలాక్ చెప్పాడు. కుటుంబీకులు ప్రశ్నిస్తే.. తనకు 30 ఏళ్ల అమ్మాయిని పెళ్లిచేసుకోవాలనుందని చెప్పాడా వృద్ధుడు.

భర్తకు తనపై మోజు పదిలంగా ఉండాలని..

తలాక్ కేసులు పెరిగిపోతుండడంతో ముస్లిం వివాహిత మహిళల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది. భార్య పట్ల మోజు తగ్గడంతోనే చాలామంది తలాక్ చెబుతున్నారనేది బహిరంగ రహస్యం. దీంతో భర్త.. పరాయి స్త్రీ మోజులో పడకుండా ఉండేందుకు, తమ పట్ల అతడి ఆకర్షణను పదిల పర్చుకునేందుకు ముస్లిం మహిళల్లో చాలామంది కొత్త పంథాను అనుసరిస్తున్నారు. తమ సౌందర్యాన్ని మెరుగు పరుచుకునేందుకు కాస్మెటిక్ సర్జరీ చేసుకుంటున్నారు. ప్రత్యేకించి భర్తలకు దూరంగా ఉంటున్న మహిళల్లో ఈ ధోరణి ఎక్కువగా కనిపిస్తోంది. విదేశాల్లో ఉండి సంవత్సరానికో, రెండు సంవత్సరాలకో వచ్చే భర్తకు తమపై ఆకర్షణ తగ్గకుండా ఉండేందుకే వారు ఈ సర్జరీలను ఆశ్రయిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఫేషియల్ సర్జరీ, కాస్మెటిక్ సర్జరీతో మహిళల అందాలు తగ్గకుండా చేసే అనేక రకాల సర్జరీలకు ఎక్కువ ఆదరణ ఉందని వైద్యులు చెబుతున్నారు. అయితే, ఇదంతా ఖరీదైన వ్యవహారం కావడంతో డబ్బున్నవారికే పరిమితమవుతోంది. దీంతో పేద, మధ్యతరగతి మహిళలు తమ సంసారాలను నిలబెట్టుకోవడానికి ఎప్పటికప్పుడు బ్యూటీ పార్లర్లను ఆశ్రయిస్తున్నారు. ఇదీ ఖర్చులతో కూడుకున్నదే అయినా వీటి పట్ల ఎక్కువ మంది ఎగబడుతున్నారు. కానీ కొందరు సుఖ పురుషులు మాత్రం భార్యల మనోభావల పట్ల ఏమాత్రం పట్టింపులేకుండా వ్యవహరిస్తున్నారు. ఇస్లాంలోని షరియత్‌ను ఆసరాగా చేసుకొని ముమ్మారు తలాక్‌తో వైవాహిక బంధాన్ని క్షణాల్లో తెంచుకుంటున్నారు.



అతడిది ఎల్బీనగర్. పేరు ఫయాజ్. ఇద్దరు పిల్లలు. పెళ్లయి 15ఏళ్ల తర్వాత అతడికి మరో పెళ్లిపై మోజు కలిగింది. భార్యను వదిలించుకునేందుకు పేపర్లో తలాక్ అని ఓ అడ్వకేటు ద్వారా ప్రకటన ఇచ్చాడు. అసలు చదువురాని ఆ మహిళకు ఎవరో చెబితే కానీ ఈ విషయం అర్థం కాలేదు. సదరు అడ్వకేటు కూడా మహిళ కావడం విశేషం.

నాందేడ్‌కు చెందిన కరీం సాహెబ్ హైదరాబాద్ అమ్మాయిని పెళ్లాడాడు. వారికి ముగ్గురు పిల్లలు. ఒక రోజు ఆమెను నాందేడ్‌కు తీసుకెళ్లి.. తలాక్, ఖులా (భార్య తన ఇష్టపూర్వకంగా భర్తను వదిలేసే పద్ధతి) పేపర్లపై సంతకాలు చేయించి పంపించివేశాడు. హైదరాబాద్‌కు వచ్చిన ఆ పేపర్లను కుటుంబీకులకు చూపించగా విషయం తెలిసి భోరుమంది.

- ఆంధ్రజ్యోతి, హైదరాబాద్ సిటీ

ప్రవాస 'శ్రీమంతుడు'

- పుట్టిన ఊరుపై విజయనగరం జిల్లా వైద్యుడి మమకారం
- విదేశాల్లో ఉంటున్నా.. గ్రామ ప్రజల సంక్షేమానికి కృషి
- 35 లక్షలతో 110 గృహ నిర్మాణాలు

గరుగుబిల్లి(విజయనగరం), జనవరి 8: పుట్టిన ఊరు కన్నతల్లిలాంటిది అంటారు. మరి.. మన ఊరు కోసం ఏదైనా చేయాలనే తపన ఎంతమందికి ఉంటుంది? ఆయన మాత్రం దేశం కాని దేశంలో ఉంటున్నా.. పుట్టిన ఊరును మరిచిపోలేదు. ఎంత ఎత్తుకెదిగినా.. అక్కడి పేద ప్రజల కష్టాలు అతడి మనోఫలకం నుంచి పోలేదు. సొంతూరు అభివృద్ధికి అహరహం శ్రమిస్తున్నారు. ఆయనే విజయనగరం జిల్లా గరుగుబిల్లి మండలం కొత్తూరు గ్రామానికి చెందిన ప్రముఖ వైద్యులు ద్వారపురెడ్డి కృష్ణమోహన్. అమెరికాలో కార్డియాలజిస్టుగా స్థిరపడ్డారు. ఏడాదికోమారు భార్యాపిల్లలతో కలిసి తాను పుట్టిన కొత్తూరు కొస్తారు. అక్కడ ప్రజల యోగక్షేమాలను తెలుసుకుంటారు. కొత్తూరులో దళితులకు చెందిన ఇళ్లు శిథిలావస్థకు చేరుకోవడంతో 2011లో రూ.35 లక్షలతో 110 కుటుంబాలకు పక్కా గృహాలు నిర్మించి ఇచ్చారాయన. ఊళ్లో రెండు మందిరాల నిర్మాణాల కోసం రూ.5 లక్షలు, తాగునీటి పథకానికి 2 లక్షలు అందించారు. ఏపీలోనే కొత్తూరును మోడల్ గ్రామంగా తీర్చిదిద్దాలనుకుంటున్నానని ఆయన చెప్పారు. కాగా సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఏటా పలు గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలందేలా చూస్తున్నారాయన. పుట్టపర్తిలో పేదలకు శస్త్ర చికిత్సలు కూడా చేస్తుంటారు.




ఉచిత వైద్య శిబిరంలో సేవలందిస్తున్న కృష్ణమోహన్ (ఫైల్)

పేదలకు సాయం చేస్తే గొప్ప సంతృప్తి

"పెద్ద కుటుంబంలో జన్మించినా కొంతవరకు నేనూ పేదరికం అనుభవించాను. అందుకే పేదలంటే నాకు అభిమానం. మా చదువుల కోసం తల్లిదండ్రులు పడిన కష్టాలను మరిచిపోలేదు. పేదరికంలో ఉన్న వారికి సాయం అందించినప్పుడల్లా గొప్ప సంతృప్తి కలుగుతుంది"

- డాక్టర్ కృష్ణమోహన్



పెళ్లి నమోదు కాలేదా? పిల్లలకు సమస్యే



గల్ఫ్‌లో జనన ధ్రువీకరణకు నో.. కడప దంపతులకు ఇక్కట్లు.. ధ్రువీకరణ పత్రం తప్పనిసరి అంటున్న నిపుణులు

పెళ్లి చేసుకొని జంటగా గల్ఫ్ వెళుతున్నారా? పిల్లలతో అక్కడే స్థిరపడాలనుకుంటున్నారా? అయితే.. వివాహ ధ్రువీకరణ పత్రం విషయంలో మీరు జాగ్రత్తగా ఉండాల్సిందే. లేదంటే.. మీకు అక్కడ పిల్లలు పుట్టాక అక్కడ జనన ధ్రువీకరణ పత్రం సంపాదించడానికి మీరు ఆపసోపాలు పడాల్సివస్తుంది. ఇందుకు ఆంధ్రప్రదేశ్‌లోని కడప జిల్లాకు చెందిన దంపతుల కష్టాలే ఉదాహరణ. జిల్లాలోని నందలూరు మండలం మరటపల్లెకు చెందిన మోరె భాస్కర్‌రావు, సరస్వతి 2009లో పెళ్లి చేసుకొని కువైత్‌కు వచ్చారు. భాస్కర్ రావు కథనం ప్రకారం.. ఈ దంపతులు తమ వివాహాన్ని నమోదు చేసుకోలేదు అయితే, భాస్కర్ రావు భార్యగా ఓ నోటరీ ఆధారంగా సరస్వతి పాస్ పోర్టు పొందారు. భాస్కర్ రావు మాత్రం తన పాస్‌పోర్టులో సరస్వతిని భార్యగా చేర్చలేదు. వీరికి తొలి సంతానంగా బాబు పుట్టాడు. కడప జిల్లాలో పొందిన నోటరీ అఫిడవిట్ ఆధారంగా భారతీయ రాయబార కార్యాలయం నుంచి ఒకనోట్‌ను సమర్పించి బాబుకు కువైత్ ప్రభుత్వ అధికారుల ద్వారా బర్త్ సర్టిఫికెట్‌ను పొందారు. భారతీయ రాయబార కార్యాలయంలో దాన్ని నమోదు చేయించి పాస్‌పోర్టు కూడా సంపాదించారు. అయితే, రెండో కాన్పు వచ్చేసరికి పరిస్థితి మారిపోయింది. గత డిసెంబరు 10న వీరికి రెండో బిడ్డ పుట్టింది. శిశువు జనన నమోదు సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో జారీ అయిన అఫిడవిట్‌ను అటెస్ట్ చేయడానికి భారత రాయబార కార్యాలయం నిరాకరించింది. భాస్కర్ రావు, సరస్వతి ఇద్దరు పెళ్ళి చేసుకున్నట్టుగా ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ అధికారుల నుంచి సరైన వివాహ నమోదు పత్రాన్ని తీసుకోవస్తేనే తాము అటెస్ట్ చేస్తామని అధికారులు స్పష్టం చేశారు. కాగా భాస్కర్, సరస్వతి దంపతులు భారత్‌కు వెళ్లి కడప జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో తమ పెళ్ళి నమోదు చేసి రావడానికి సిద్ధంగా ఉన్నారు. అయితే.. పసిగుడ్డును ఎవరి వద్ద విడిచి వెళ్ళాలనేది ఇప్పుడు వారిని వేధిస్తోంది. కాగా అప్పట్లో భారత రాయబార కార్యాలయం మానవీయ కోణంలో వివాహాల ధ్రువీకరణ పత్రాలకు బదులుగా ఆఫిడవిట్లను ఆమోదించేది. దాన్ని కొందరు వివాహేతర సంబంధాలు పెట్టుకొని భారీగా దుర్వినియోగం చేశారు. వివాహ సర్టిఫికెట్లకు ఎట్టి పరిస్థితులోనూ అఫిడవిట్లు ప్రత్యామ్నాయం కాదు. పెళ్లయిన తర్వాత కొత్త పాస్ పోర్టు పొందాలన్నా.. పాతపాస్‌పోర్టులో భార్యలేదా భర్త పేరు చేర్చాలన్నా ప్రవాసీయులు విధిగా వివాహ సర్టిఫికెట్లను జతపర్చాలి" అని ఏపీ రిజిస్ట్రేషన్ శాఖ ఐజీ ఉదయ భాస్కర్ వెల్లడించారు.

(ఆంధ్రజ్యోతి గల్ఫ్ ప్రతినిధి)

గల్ఫ్ చట్టాలపై అవగాహన లేమితోనే..

" అనేక మంది ప్రవాసీయులు తమ పిల్లల జనన ధ్రువీకరణ పత్రాన్ని పొందేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రత్యేకించి కడప జిల్లాలో వివాహ నమోదుకు సంబంధించి విధివిధానాలు వధూవరుల కుటుంబాలకు తెలియడంలేదు. గల్ఫ్ చట్టాలపై అవగాహన లేకపోవడం కూడా ప్రవాసీయులకు అవరోధంగా మారుతోంది. పాస్‌పోర్టులలో పొరపాట్లు లేకుండా వధూవరుల పేర్లు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి"


–దుగ్గి గంగాధర్ రెడ్డి, ప్రముఖ ప్రవాసీ సామాజిక కార్యకర్త

వచ్చే ఏడాది జిడిపి 7.6 శాతం

ముంబై : వచ్చే ఆర్థిక సంవత్సరం జిడిపి వృద్ధి రేటు 7.6 శాతం వరకు ఉంటుందని దేశీయ పరపతి రేటింగ్ సంస్థ 'క్రిసిల్' అంచనా వేసింది. ఈ ఆర్థిక సంవత్సరం మాత్రం జిడిపి వృద్ధి రేటు గత ఏడాది కంటే తక్కువే ఉంటుందని తెలిపింది. పెద్ద నోట్ల రద్దు, జిఎస్‌టి అమలుతో ఎదురైన ఇబ్బందులు, వ్యవసాయ వృద్ధి రేటు అనుకున్నంత స్థాయిలో లేకపోవడం ఇందుకు ప్రధాన కారణమని పేర్కొంది. కేంద్ర గణాంకాల సంస్థ (సిఎస్ఒ) కూడా 2017-18 ఆర్థిక సంవత్సరంలో జిడిపి వృద్ధి రేటు 6.5 శాతం దాటక పోవచ్చని ఇటీవలే తన ముందస్తు అంచనాల్లో తెలిపింది. జిడిపి వృద్ధి రేటు గత నాలుగేళ్లలో ఎన్నడూ ఇంత కనిష్ట స్థాయికి పడిపోలేదు.

ముడి చమురు సలసల

80 డాలర్ల దిశగా పరుగు!.. ప్రస్తుతం 68 డాలర్ల స్థాయిలో పీపా ధర



గత ఏడాది తొలినాళ్లలో 50 డాలర్లు పలికిన పీపా ముడి చమురు ధర క్రమంగా పెరుగుతూ వచ్చి జనవరి 2018 తొలివారంలో 68 డాలర్లకు చేరుకుంది. గడిచిన ఏడాది కాలంలో క్రూడ్ రేటు 20 శాతానికిపైగా పెరిగిందన్నమాట. ముడిచమురు ఎగుమతి దేశాల సమాఖ్య ఒపెక్‌తో పాటు రష్యా ఉత్పత్తిని తగ్గించడమేకాకుండా అమెరికాలో మంచు తుపాను కారణంగా ఉత్పత్తి తగ్గుముఖం పట్టడం ఇందుకు ప్రధాన కారణం. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ధరల ర్యాలీకి ఇప్పట్లో ఫుల్‌స్టాప్ పడేలా కనిపించడం లేదు. ఈ ఏడాదిలో బ్రెంట్ రకం బ్యారెల్ క్రూడ్ రేటు 80 డాలర్లకు చేరుకోవచ్చని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ రెండేళ్లలో ధర 80-90 డాలర్ల స్థాయికి ఎగబాకవచ్చంటున్నారు.


మోదీ సర్కారు గుండెల్లో గుబులు

మళ్లీ సెగలు కక్కుతున్న ముడిచమురు.. భారత్ లాంటి దిగుమతి ఆధారిత దేశాల గుండెల్లో గుబులు పెంచుతున్నది. ఎందుకంటే, 80 శాతానికి పైగా ఇంధన అవసరాలు దిగుమతుల ద్వారానే తీరుతున్నాయి. ముడిచమురు మరింత ఎగబాకితే కరెంట్ ఖాతా లోటు పెరిగి ద్రవ్య స్థిరీకరణ లక్ష్యాల్లో విఫలమవడమే కాకుండా రవాణా ఖర్చులు పెరిగి ద్రవ్యోల్బణ సూచీ ఇంకింత ఎగబాకే ప్రమాదం ఉంది. దాంతో ఆర్‌బిఐ కీలక వడ్డీరేట్లను తగ్గించడానికి బదులు పెంచాల్సిరావచ్చు. అదే గనుక జరిగితే ఇప్పటికే నిరాశాజనకంగా ఉన్న ప్రైవేట్ రంగ పెట్టుబడులు మరింత క్షీణించి దేశ ఆర్థిక వృద్ధికి గండిపడవచ్చు. జపాన్ బ్రోకరేజీ సంస్థ నోమురా ప్రకారం.. క్రూడ్ ధర 10 డాలర్లు పెరిగితే ద్రవ్యలోటు జిడిపిలో 0.1 శాతం, కరెంట్ ఖాతా లోటు 0.4 శాతం పెరుగుతుంది.

బంగారం ఇటిఎఫ్‌లు వెలవెల

2017లో రూ.730 కోట్లు ఉపసంహరించుకున్న ఇన్వెస్టర్లు

న్యూఢిల్లీ : బంగారం ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ (ఇటిఎఫ్)లో పెట్టిన పెట్టుబడులను వెనక్కి తీసుకునేందుకు ఇన్వెస్టర్లు ఆసక్తి చూపుతున్నారు. గడచిన సంవత్సరంలో గోల్డ్ ఇటిఎఫ్‌ల నుంచి ఇన్వెస్టర్లు 730 కోట్ల రూపాయలు ఉపసంహరించుకున్నారు. ఈ ఇటిఎఫ్‌ల నుంచి పెట్టుబడులు బయటకు వెళ్లడం వరసగా ఇది ఐదో సంవత్సరం. దీంతో గోల్డ్ ఫండ్స్ నిర్వహణలోని ఆస్తులు (ఎయుఎం) 12 శాతం మేర తగ్గి 4,855 కోట్ల రూపాయలకు చేరుకున్నట్టు అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా (యాంఫీ) గణాంకాల ద్వారా తెలుస్తోంది. బంగారం ఇటిఎఫ్‌ల కన్నా ఈక్విటీలో ఎక్కువ రిటర్నులు వస్తున్నందు వల్ల రిటైల్ ఇన్వెస్టర్లు పెట్టుబడులు ఈక్విటీ మార్కెట్‌లోకే వెళుతున్నాయి. గత ఏడాదిలో మ్యూచువల్ ఫండ్స్ పథకాల్లోకి రూ.2.4 లక్షల కోట్ల నిధులు వచ్చాయి. ఇందులో ఈక్విటీ, ఈక్విటీ సంబంధిత సేవింగ్స్ పథకాల్లోకి వచ్చిన మొత్తం 1.5 లక్షల కోట్ల రూపాయలుగా ఉంది. ఇదేకాలంలో గోల్డ్ ఇటిఎఫ్‌ల నుంచి ఇన్వెస్టర్లు వెనక్కి తీసుకున్న సొమ్ము రూ.730 కోట్లు. బంగారం ఇటిఎఫ్‌ల నుంచి 2016 సంవత్సరంలో రూ.942 కోట్లు, 2015 సంవత్సరంలో రూ.891 కోట్లు, 2014 సంవత్సరంలో రూ.1,651 కోట్లు, 2013 సంవత్సరంలో రూ.1,815 కోట్లు పెట్టుబడులు బయటకు వెళ్లాయి. రియల్ ఎస్టేట్, బంగారం, సేవింగ్స్ సాధనాల్లో పెట్టుబడుల వల్ల రిటర్నులు తక్కువగా వచ్చిన ఫలితంగా ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను ఈక్విటీలోకి పంపించినట్టు బజాజ్ క్యాపిటల్ సిఇఒ రాహుల్ పరీఖ్ తెలిపారు.



భారత ఆర్థిక వ్యవస్థ ఆందోళనకరం

న్యూయార్క్ టైమ్స్ వెల్లడి



న్యూఢిల్లీ (ఆంధ్రజ్యోతి) : 'దేశ ఆర్థిక వ్యవస్థ పరిస్థితి ఆందోళనకరంగా మారుతోంది. వినియోగదారుల విశ్వాసం దిగజారిపోయింది. నిర్మాణ రంగం మందకొడిగా సాగుతోంది. స్థిరమైన పెట్టుబడి రేట్లు పడిపోతున్నాయి. పలు ఫ్యాక్టరీలు మూతపడ్డాయి. నిరుద్యోగం రోజురోజుకూ పెరిగిపోతున్నది'.. ఈ వ్యాఖ్యలు చేసిందెవరో కాదు అమెరికాకు చెందిన న్యూయార్క్ టైమ్స్. దేశంలో అత్యంత క్రియాశీలకంగా పని చేసే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ఉన్న అపారమైన జనాదరణ రెండు అంశాలపై ఆధారపడి ఉందని, అందులో ఒకటి హిందూ జాతీయవాదం, రెండోది దేశీయ ఆర్థిక వ్యవస్థను పుంజుకునేలా చేస్తానని ఆయన చేసిన అద్భుతమైన హామీలని పేర్కొంది. అయితే ఆర్థిక వ్యవస్థ మాత్రం దారుణంగా క్షీణిస్తోందని న్యూయార్క్ టైమ్స్ స్పష్టం చేసింది. ప్రధాని మోదీ ఆకస్మికంగా తీసుకున్న నిర్ణయాలే ఇందుకు కారణమని తెలిపింది. పెద్ద నోట్ల రద్దు, జిఎస్‌టి అమలు ఈ రెండు దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటును మందకొడిగా మార్చిందని వెల్లడించింది. కాగా ప్రభుత్వ నిర్ణయాలతో భారత్‌లో పరిస్థితులు రోజు రోజుకు దిగజారిపోతున్నాయని జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం ఆర్థిక విభాగ ప్రొఫెసర్ హిమాంశు న్యూయార్క్ టైమ్స్‌కు తెలిపారు. అయితే ఆర్థిక వ్యవస్థ పుంజుకుంటుదన్న విశ్వాసం ప్రభుత్వ వర్గాల్లో కనిపిస్తోందని పత్రిక పేర్కొంది. స్టాక్ మార్కెట్లు దూకుడుగా ముందుకు సాగ టం, రైలు, రోడ్డు, నౌకాయాన రంగంలో కొత్త ప్రాజెక్టులు ప్రకటించటం, విదేశీ పెట్టుబడులు వెల్లువెత్తటం మాత్రం సానుకూల అంశాలని తెలిపింది. ప్రధాని మోదీ విధానాల పట్ల ప్రజలు ఆకర్షితులు అవుతున్నట్లు కనిపించినప్పటికీ సామాజిక ఉద్రిక్తతలు పెరిగిపోతున్నాయని వ్యాఖ్యానించింది. ప్రధాని తీసుకున్న ఆర్థిక నిర్ణయాలు కొంత బెడిసి కొడుతుండటంతో హిందూ జాతీయ వాదం వైపు అధికంగా మొగ్గు చూపుతున్నటుల భయాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొంది. వాస్తవానికి ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ వచ్చే పదేళ్లలో ఆమెరికా, చైనా తర్వా త అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుందని ఆర్థికవేత్తలు అంచనా వేశారని, కాని జరుగుతున్నది మాత్రం వేరుగా ఉన్నదని, ఇదే సమయంలో దేశ ప్రజల విశ్వాసం కూడా సన్నగిల్లిందని న్యూయార్క్ టైమ్స్ తెలిపింది. మోదీ సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో ఒకప్పుడు పెద్ద ఎత్తున ఉపాధి కల్పించే జౌళి పరిశ్రమ ఉత్పత్తి సగానికి పడిపోయిదని, ఫ్యాక్టరీలు మూతపడి, కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని పేర్కొంది. ఒకప్పుడు కళకళలాడిన ఈ పరిశ్రమ ఇప్పుడు పూర్తిగా ఖాళీగా కనపడుతోందని తెలిపింది.

నల్లధనం ఎంత వచ్చిందో తెలియదు

పెద్ద నోట్ల రద్దుతో పెద్ద ఎత్తున నల్లధనాన్ని స్వాధీనం చేసుకోవచ్చని ప్రధాని మోదీ భావించారని, అయితే ఎంత మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నారనే దానిపై స్పష్టత లేదని న్యూయార్క్ టైమ్స్ వెల్లడించింది. ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేసే నిర్ణయాలు తీసుకుంటే చిన్న చిన్న అవాంతరాలు ఎదురవుతాయని ప్రధాని భావించారని, అయితే ఆయన నిర్ణయం తీసుకున్న సమయం సరైనది కాదనిపిస్తోందని తెలిపింది. చైనా, జపాన్, జర్మనీలతో పోల్చితే భారత్ పారిశ్రామిక దేశంకాకపోవటం ఇందుకు ప్రధాన కారణమని భావిస్తున్నట్లు పేర్కొంది.

ఆశించిన ఫలితాలివ్వని మేకిన్ ఇండియా

విదేశీ పెట్టుబడులను ఆకర్షించటం ద్వారా భారత్‌ను పారిశ్రామిక దేశంగా మార్చేందుకు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా మేకిన్ ఇండియా కార్యక్రమాన్ని మోదీ ప్రకటించారని, అయితే దేశంలో కార్మిక చట్టాలు ఇంకా బలంగా ఉండటంతో ఆటంకాలు ఎదురవుతున్నాయని న్యూయార్క్ టైమ్స్ వెల్లడించింది. దీని కారణంగా పారిశ్రామిక విప్లవం కనుచూపు మేరలో కానరావడం లేదని తెలిపింది. మరోవైపు గ్రామీణ డిమాండ్‌పై భారత ఆర్థిక వ్యవస్థ ఎక్కువగా ప్రభావితం అవుతుందని, 2014, 2015 సంవత్సరాల్లో కరువులు, 2016లో నోట్ల రద్దు, దీన్నుంచి తేరుకోకముందే 2017 జూలైలో జిఎస్‌టి దేశ ప్రజలను దెబ్బమీద దెబ్బ కొట్టాయని న్యూయార్క్ టైమ్స్ తెలిపింది. జిఎస్‌టి విప్లవాత్మకమైన చర్య అయినప్పటికీ దీన్ని అమలు చేసిన సమయమే సరైనది కాదని పలువురు ఆర్థికవేత్తలు, కార్పొరేట్ నిపుణులు అభిప్రాయపడ్డారని పేర్కొంది. ఏటా పదిలక్షల ఉద్యోగాలు కల్పిస్తానని తాను చేసిన హామీకి మోదీ దరిదాపుల్లో కూడా లేరని వ్యాఖ్యానించింది. జౌళి, రవాణా, ఐటి రంగంలో కొన్ని వేల ఉద్యోగాలు మాత్రమే కల్పించగలిగారని తెలిపింది.

సిఎస్ఒ గణాంకాలూ అదే బాటలోనే..

మరోవైపు దేశంలో ఆర్థిక పరిస్థితులు ఆశించిన స్థాయిలో లేవని కేంద్ర గణాంక సంస్థ (సిఎస్ఒ) కూడా తన తాజా నివేదికలో ప్రకటించింది. 2017-18లో జిడిపి 6.5 శాతం మేరకు పెరుగుతుందని, ఇది నాలుగేళ్లలో అతి తక్కువ పెరుగుదల అని తాజా నివేదికలో సిఎస్ఒ పేర్కొంది. వ్యవసాయం, ఉత్పాదక రంగం మందకొడిగా మారడమే ఇందుకు కారణమని తెలిపింది. పెద్ద నోట్ల రద్దు, జిఎస్‌టి అమలు తొలి దశలో ఏర్పడిన సమస్యలే ఇందుకు కారణమని పేర్కొంది.

బులియన్

బంగారం (10 గ్రాములు)	హైదరాబాద్	విజయవాడ	విశాఖపట్నం	ప్రొద్దుటూరు	చెన్నై
24 క్యారెట్లు	30,500	30,460	30,530	---	29,550
క్రితం ముగింపు	30,490	29,600	30,430	30,380	29,660
22 క్యారెట్లు	28,240	28,300	28,090	---	28,140
క్రితం ముగింపు	28,230	27,500	27,900	28,150	28,250
వెండి (కిలో)	39,900	40,200	40,000	---	42,000
క్రితం ముగింపు	39,950	38500	39800	39,800	42,100

రిటైల్ (ఒక గుడ్డు) ధర రూ. 4.60 — నెక్ (100 గుడ్లు)

హైదరాబాద్	402.00	చిత్తూరు	398.00
వరంగల్	404.00	చెన్నై	405.00
విజయవాడ	400.00	నమక్కల్	395.00
గోదావరి	400.00	బెంగళూరు	405.00
విశాఖపట్నం	400.00	ముంబై	444.00

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. — వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్

హైదరాబాద్	86.00	విజయవాడ	86.00
కరీంనగర్	88.00	గుంటూరు	86.00
వరంగల్	86.00	ఒంగోలు	88.00
మహబూబ్‌నగర్	86.00	చిత్తూరు	77.00
కర్నూలు	86.00	నెల్లూరు	85.00
విశాఖపట్నం	82.00	అనంతపురం	83.00
గోదావరి	84.00		

జోరుగా హుషారుగా..

సరికొత్త శిఖరాలకు స్టాక్ సూచీలు.. సెన్సెక్స్ 34352, నిఫ్టీ 10623 పాయింట్లకు చేరిక.. అన్ని కౌంటర్లలో కొనుగోళ్ల దూకుడు

దేశీయ స్టాక్ మార్కెట్ సోమవారం మరో నూతన గరిష్ఠ స్థాయిలో ముగిసింది. బీఎస్ఇ సూచీ సెన్సెక్స్ 198.94 పాయింట్ల లాభంతో 34352 వద్ద, ఎన్ఎస్ఇ నిఫ్టీ 64.75 పాయింట్ల లాభంతో 10623 వద్ద క్లోజయ్యాయి. ఒక దశలో సెన్సెక్స్ 34385.67 పాయింట్లు, నిఫ్టీ 10,631.20 పాయింట్ల గరిష్ఠ స్థాయిని తాకాయి. ఐటీ, క్యాపిటల్ గూడ్స్, హెల్త్‌కేర్, మెటల్ కౌంటర్లలో కొనుగోళ్లు ఎక్కువగా కనిపించాయి.

సోమవారం నాటి మార్కెట్ ర్యాలీకి కింది అంశాలు కారణమని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

అంతర్జాతీయ మార్కెట్

ఆసియాతోపాటు అమెరికా స్టాక్ మార్కెట్ లాభాల్లో ట్రేడవడం భారత మార్కెట్‌కు కలిసొచ్చింది. వాల్‌స్ట్రీట్ ఇప్పటికే పదేళ్ల గరిష్ఠ స్థాయిలో ట్రేడవుతోంది. ఈ సంవత్సరం కంపెనీల రాబడులు బాగుంటాయనే అంచనాతో ఆసియా మార్కెట్లు లాభాల్లో ట్రేడవడమూ భారత మార్కెట్‌కు కలిసొచ్చింది.

క్యూ3 ఫలితాలకోసం ఎదురుచూపు

ఈ వారం నుంచి టిసిఎస్, ఇన్ఫోసిస్, బజాజ్ కార్పొరేషన్, ఇండస్‌ఇండ్ బ్యాంక్ వంటి హేమాహేమీ కంపెనీలు తమ మూడో త్రైమాసిక ఆర్థిక ఫలితాలు ప్రకటించబోతున్నాయి. జీఎస్‌టీతో నీరసించిన కంపెనీల రాబడులు క్యూ3 నుంచి పుంజుకుంటాయని మార్కెట్ వర్గాలు కొండంత ఆశతో ఎదురు చూస్తున్నాయి. దీనికి తోడు ఈ వారం ద్రవ్యోల్బణ వివరాలతో పాటు, దేశ స్థూల ఆర్థిక పరిస్థితికి సంబంధించిన గణాంకాలు వెలువడబోతున్నాయి. ఇవన్నీ సానుకూలంగానే ఉంటాయనే అంచనాతో ఇన్వెస్టర్లు మళ్లీ చురుగ్గా కొనుగోళ్లు ప్రారంభించారని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

ఎఫ్‌పిఐల కొనుగోళ్లు

వివిధ కారణాలతో విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్లు(ఎఫ్‌పిఐ) గత ఏడాది ఆగస్టు నుంచి డిసెంబరు వరకు భారత మార్కెట్‌ను పెద్దగా పట్టించుకోలేదు. భారత ఆర్థిక వ్యవస్థ గాడిలో పడుతోందన్న సంకేతాలతో ఈ సంస్థలు మళ్లీ చురుగ్గా కొనుగోళ్లు చేస్తున్నాయి. గత శుక్రవారం ఈ సంస్థలు రూ.581.43 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేసినట్లు అంచనా. ఎన్ని ఆటుపోట్లున్నా డాలర్‌తో రూపాయి మారకం రేటు స్థిరంగా ఉండడమూ ఎఫ్‌పిఐలను ఆకర్షిస్తోంది. ఇవన్నీ ఇండెక్స్‌లు మరింత పైకి పోయేందుకు దోహదం చేస్తున్నాయి.

కేంద్ర బడ్జెట్‌పై ఆశలు

వచ్చే కేంద్ర బడ్జెట్ ఆశాజనకంగానే ఉంటుందనే అంచనాలూ మార్కెట్‌ను నడిపిస్తున్నాయి. ఈ సంవత్సరం మధ్యప్రదేశ్, రాజస్థాన్, కర్ణాటకతోపాటు ఎనిమిది రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. 2019 ప్రారంభంలోనే లోక్‌సభకు ఎన్నికలు జరుగబోతున్నాయి. దీంతో వచ్చే కేంద్ర బడ్జెట్ ప్రజారంజకంగానే ఉంటుందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. మధ్య తరగతి కోసం మరిన్ని పన్ను రాయితీలు ఉంటాయనే వార్తలూ సెంటిమెంట్‌ను పెంచాయి.

వాల్యూ బయింగ్

సానుకూల వార్తలతో ఇన్ఫోసిస్, హెచ్‌డిఎఫ్‌సి, ఐటిసి, రిలయన్స్ ఇండస్ట్రీస్, కోల్ ఇండియా, సన్ ఫార్మా, టిసిఎస్, ఇండస్‌ఇండ్, ఐసిఐసిఐ బ్యాంకు షేర్లలో వాల్యూ బయింగ్ జరిగింది.

ఏపి నుంచి ఎల్ అండ్ టికి రూ.2,265 కోట్ల ఆర్డరు


ఆంధ్రప్రదేశ్ రాజధాని అభివృద్ధి సంస్థ (ఎపిసిఆర్‌డిఎ) నుంచి ఎల్ అండ్ టి కంపెనీకి రూ.2,265 కోట్ల ఆర్డర్ లభించింది. దీంతో బిఎస్ఇలో ఈ కంపెనీ షేరు 1.8 శాతం లాభంతో రూ.1,338.10 వద్ద ముగిశాయి.

ఎస్‌బిఐ రూ.12,600 కోట్ల రుణ సేకరణ

డాలర్ లేదా ఇతర కరెన్సీల్లో రుణ పత్రాలు (బాండ్స్) జారీ చేయడం ద్వారా 200 కోట్ల డాలర్లు (సుమారు రూ.12,600 కోట్లు) సేకరించాలని ఎస్‌బిఐ భావిస్తోంది. విదేశాల్లో తన కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు వచ్చే రెండు క్వార్టర్లలో ఈ నిధులు సేకరించనున్నట్టు తెలిపింది. పబ్లిక్ ఆఫర్ లేదా ప్రైవేట్ ప్లేస్‌మెంట్ పద్ధతిలో (అనిశ్చ్యాల్లో) ఈ రుణ పత్రాలు జారీ చేయనున్నట్టు బ్యాంకు రెగ్యులేటరీ సంస్థలకు తెలిపింది.

నేటి నుంచి ఎన్ఎండిసి డిజిన్వెస్ట్‌మెంట్

నేటి నుంచి రెండు రోజులపాటు ఎన్ఎండిసిలో 1.5 శాతం వాటాను విక్రయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్కో షేరు అమ్మకం ధరను రూ.153.5గా నిర్ణయించారు. సోమవారం నాటి ముగింపు ధరతో పోలిస్తే ఇది 5 శాతం తక్కువ. ఈ అమ్మకం ద్వారా రూ.750 కోట్లు సమకూరతాయని అంచనా. మంగళవారం సంస్థాగత ఇన్వెస్టర్లు, బుధవారం రిటైల్ ఇన్వెస్టర్లు ఈ షేర్ల కోసం బిడ్స్ వేయవచ్చు. ఇన్వెస్టర్ల నుంచి మంచి ఆదరణ లభిస్తే ఈక్విటీలో మూడు శాతం వరకు వాటా విక్రయించాలని కంపెనీ నిర్ణయించింది.



వెయ్యికి చేరువలో లిస్టెడ్ ఎస్ఎంఇలు

వచ్చే రెండేళ్లలో స్టాక్ ఎక్స్ఛేంజీల్లో నమోదయ్యే చిన్న, మధ్య తరహా కంపెనీల(ఎస్ఎంఇ) సంఖ్య 1,000కు చేరనుంది. గిరిష్ కార్పొరేట్ అడ్వైజరీ సర్వీసెస్ (జిసిఎస్) అనే మర్చంట్ బ్యాంకింగ్ సేవల సంస్థ ఒక నివేదికలో ఈ విషయం పేర్కొంది. ప్రస్తుతం స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్టయిన ఇలాంటి కంపెనీలు 350 వరకు ఉన్నాయి. వ్యాపార విస్తరణ, వర్కింగ్ క్యాపిటల్, ఇతర అవసరాల కోసం మరిన్ని ఎస్ఎంఇలు ఐపిఒ బాట పడతాయని ఈ సంస్థ అంచనా. గత ఏడాది (2017) 132 ఎస్ఎంఇలు ఐపిఒల ద్వారా ప్రైమరీ మార్కెట్ నుంచి రూ.1,785 కోట్లు సమీకరించాయి. అంతకు ముందు ఐదు సంవత్సరాల్లో సమీకరించిన మొత్తం కంటే ఇది ఎక్కువ. ఈ రెండేళ్లలో మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్, ఈవెంట్స్, టెక్స్‌టైల్స్, ఇంజినీరింగ్, ఫైనాన్స్, కెమికల్స్, వ్యవసాయం, ఆహార శుద్ధి, నిర్మాణ రంగాలకు చెందిన ఎస్ఎంఇలు నిధుల సేకరణ కోసం ఎక్కువగా ప్రైమరీ మార్కెట్‌కు వచ్చే అవకాశం ఉందని జిసిఎస్ తెలిపింది.

రూ.1.12 లక్షల కోట్లు పెరిగిన ఇన్వెస్టర్ల సంపద

స్టాక్ మార్కెట్‌లో బుల్ ఆపరేటర్ల హవాతో ఇన్వెస్టర్ల పెట్టుబడుల విలువా పెరిగి పోతోంది. సెన్సెక్స్ బుల్ ట్రెండ్ దగ్గర ముగియడంతో సోమవారం ఒక్క రోజే బిఎస్ఇ షేర్లలో పెట్టుబడి పెట్టిన ఇన్వెస్టర్ల సంపద విలువ రూ.1.12 లక్షల కోట్లు పెరిగింది. దీంతో బిఎస్ఇలో నమోదైన కంపెనీల షేర్ల మార్కెట్ విలువ (మార్కెట్ క్యాప్) రూ154.89 లక్షల కోట్లకు చేరింది. ప్రస్తుతం మార్కెట్లో కనిపిస్తున్న బుల్స్ జోరు, బడ్జెట్ వరకు కొనసాగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాల అంచనా.

టాప్ గెయినర్స్ — 8 జనవరి

34,352.79 బిఎస్ఇ సెన్సెక్స్

POINTS	▲198.94	%
287.85	కోల్ ఇండియా	3.26%
1035.65	ఇన్ఫోసిస్	2.33%
591.95	సన్‌ఫార్మా	2.28%
1338.10	ఎల్ అండ్ టి	1.80%
3790.35	హీరో మోటో	1.37%
1717.55	ఇండస్ ఇండ్	1.12%
265.35	ఐటిసి	0.93%
2707.75	టిసిఎస్	0.87%
1367.00	హెచ్‌యుఎల్	0.77%
1738.90	హెచ్‌డిఎఫ్‌సి	0.75%

నిలకడ ముగింపు

టెక్ వ్యూ

నిఫ్టీ ప్రారంభంలోనే అప్‌ట్రెండ్ కనబరిచి తదుపరి మానసిక అవధి స్థాయిలైన 10600 ఎగువకు చేరింది. సుదీర్ఘ కన్సాలిడేషన్ అనంతరం ప్రధాన స్థాయిలకు ఎగువన క్లోజయి సానుకూల ట్రెండ్‌ను సూచించింది. టెక్నికల్‌గా మార్కెట్ కొద్ది రోజులుగా పాజిటివ్ ట్రెండ్‌ను కనబరుస్తూ కొత్త గరిష్ఠ స్థాయిలను తాకింది. బ్యాంక్ నిఫ్టీ కూడా తదుపరి నిరోధ స్థాయిలైన 25800 స్థాయిలకు వెళ్లి చివరకు మద్దతు స్థాయిలకు ఎగువన క్లోజైంది.

మంగళవారం స్థాయిలివే...

నిరోధం : 10640
మద్దతు : 10570

- మరింత అప్‌ట్రెండ్ కోసం 10640 ఎగువన నిలదొక్కుకోవాల్సి ఉంటుంది.
- తదుపరి ప్రధాన నిరోధ స్థాయిలు 10700,10800
- ఒకవేళ ఇంట్రాడే మద్దతు స్థాయిలైన 10570 కన్నా దిగువకు చేరితే మైనర్ బలహీనతను సూచిస్తుంది.
- తదుపరి మద్దతు స్థాయి 10500. ఇక్కడ కూడా నిలదొక్కుకోలేకపోతే స్వల్పకాలిక కరెక్షన్‌ను సూచిస్తుంది. రికవరీ బాట పడితే ఇంట్రాడే నిరోధం 10540 కన్నా పైన నిలదొక్కుకోవాలి. ప్రధాన నిరోధం 10600.
- బ్యాంక్ నిఫ్టీ 25600 దిగువకు చేరితే అప్రమత్త ట్రెండ్‌ను సూచిస్తుంది.

■ వి.సుందర్ రాజా

ద్వితీయార్థం బలహీనం

ఆస్ట్రో వ్యూ

తిథి : పుష్య బహుళ అష్టమి **నక్షత్రం :** చిత్త
పుష్యమి, అనూరాధ, ఉత్తరాభాద్ర నక్షత్ర జాతకులు, తుల, కుంభ రాశుల వారు అప్రమత్తంగా ఉండాలి.
నిఫ్టీ : 10623.60 (+64.75)
టెండ్ మార్పు వేళలు : మధ్యాహ్నం 2.18
ధోరణి : గ్రహగతులను బట్టి నిలకడ/స్తబ్దుగా ప్రారంభమై 11.45 వరకు అదే ధోరణిని ప్రదర్శిస్తూ ఆ తర్వాత బలహీనంగా మారి 3.10 వరకు అదే ధోరణిలో సాగుతూ చివరలో బెటర్ ట్రేడయ్యే ఆస్కారం ఉంది.

ట్రేడింగ్ వ్యూహం...

నిఫ్టీ ఫ్యూచర్స్ 11.45 సమయానికి ప్రారంభ స్థాయి/సగటు (ఎటిపి) కన్నా దిగువన ట్రేడవుతుంటే తగు స్టాప్‌లాస్‌తో షార్ట్ పొజిషన్లు తీసుకుని 3 గంటల కల్లా వాటిని క్లోజ్ చేసుకోవాలి.

ఇంట్రాడే ట్రేడింగ్‌కు ప్రారంభ స్థాయి కీలకం. అంత కన్నా దిగువన మాత్రమే షార్ట్ పొజిషన్లు శ్రేయస్కరం.
నిరోధ స్థాయిలు : 10665, 10700
మద్దతు స్థాయిలు : 10585, 10550
గమనిక : ఇది పూర్తిగా ఆస్ట్రోటెక్నికల్ అంశాల ఆధారంగా ఇచ్చిన సూచన. మార్కెట్ వాస్తవిక కదలికల ఆధారంగా నిర్ణయాలు తీసుకోవాలి.

■ డా.భువనగిరి అమరనాథశాస్త్రి
www.thefinanciala strologer.blogspot.in

ఎర్లీసాలరీ రూ.100 కోట్ల సమీకరణ

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్) : ఎయిట్ రోడ్స్ వెంచర్స్, ప్రస్తుత ఇన్వెస్టర్ల నుంచి సిరీస్ బి ఫండింగ్ రూపంలో 100 కోట్ల రూపాయలు సమీకరించినట్లు ఫిన్‌టెక్ స్టార్టప్ ఎర్లీసాలరీ డాట్‌కామ్ వెల్లడించింది. ప్రస్తుత ఇన్వెస్టర్లయిన ఐడిజి వెంచర్స్ ఇండియా, దివాన్ హౌజింగ్ ఫైనాన్స్ కార్ప్ లిమిటెడ్ (డిహెచ్‌ఎఫ్‌ఎల్), సీడ్ ఇన్వెస్టర్ అశోక్ అగర్వాల్ నిధులు సమకూర్చిన వారిలో ఉన్నారని ఎర్లీసాలరీ తెలిపింది. ఈ ఏడాది చివరి నాటికి ప్రతి నెలా లక్ష మందికి రుణాలను పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సంస్థ కో ఫౌండర్, సిఇఒ అక్షయ్ మెహరోత్రా తెలిపారు. ఏడు రోజుల నుంచి 30 రోజుల కాలపరిమితితో 8,000 రూపాయల నుంచి 2 లక్షల రూపాయల వరకు రుణాలను ఎర్లీసాలరీ ఆఫర్ చేస్తోంది.

హైదరాబాద్‌లో పేటీఎం షాపింగ్ ఫెస్టివల్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): హైదరాబాద్‌లో ఈ నెల 5వ తేదీ నుంచి 17తేదీ వరకు పదమూడు రోజుల పాటు షాపింగ్ ఫెస్టివల్‌ను నిర్వహిస్తున్నట్లు పేటీఎం మాల్ ప్రకటించింది. ఫెస్టివల్ షాపింగ్‌లో భాగంగా స్థానిక దుకాణాలు, అధీకృత బ్రాండ్ షోరూమ్‌లు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంటాయని తెలిపింది. హైదరాబాద్‌లోని ప్రముఖ బ్రాండ్ స్టోర్లయిన లెనోవో, సుజుకీ, హోండా, బ్యాగిట్, ఫాసిల్, పీటర్ ఇంగ్లాండ్, బిగ్ బజార్ సహా స్థానిక స్టోర్లయిన బజాజ్ ఎలక్ట్రానిక్స్, సెంట్రో, కళామందిర్, చందనా బ్రదర్స్, నీరూస్ ఇందులో ఉన్నాయని తెలిపింది. ఆన్‌లైన్ టు ఆఫ్‌లైన్ విధానంలో వినియోగదారులు ఈ ఉత్పత్తులను కొనుగోలు చేయవచ్చని పేర్కొంది. ఫెస్టివల్‌లో భాగంగా పేటీఎం మాల్.. మార్కెటింగ్, క్యాష్‌బ్యాక్, ప్రమోషనల్ ఆఫర్ల కోసం 50 కోట్ల రూపాయలు కేటాయించింది.

వైజాగ్ టెర్మినల్ విస్తరణ పూర్తి : ఎస్సార్ పోర్ట్స్

న్యూఢిల్లీ : గుజరాత్‌లోని సలాయ, ఆంధ్రప్రదేశ్‌లోని వైజాగ్ రేవుల్లోని తమ టెర్మినల్స్ విస్తరణ పూర్తయినట్టు ఎస్సార్ పోర్ట్స్ లిమిటెడ్ (ఇపిఎల్) ప్రకటించింది. దీంతో ఈ రెండు టెర్మినళ్ల వార్షిక సరుకుల ఎగుమతి, దిగుమతి సామర్థ్యం 8.2 కోట్ల టన్నుల నుంచి తొమ్మిది కోట్ల టన్నులకు పెరిగింది. కంపెనీ ఇందుకోసం 2,800 కోట్ల రూపాయలు ఖర్చు చేసింది. ఇందులో సలాయ టెర్మినల్ సామర్థ్యం విస్తరణ కోసం రూ.2,000 కోట్లు, మిగతా రూ.800 కోట్లు వైజాగ్ టెర్మినల్ విస్తరణ కోసం ఖర్చు చేసింది. ఈ విస్తరణతో వైజాగ్ టెర్మిన్ వార్షిక సరుకుల ఎగుమతి, దిగుమతి సామర్థ్యం 1.25 కోట్ల టన్నుల నుంచి 2.4 కోట్ల టన్నులకు పెరిగింది. ఈ విస్తరణతో ఇపిఎల్ ఆదాయం 30 శాతం వరకు పెరుగుతుందని కంపెనీ భావిస్తోంది.

BSE — బిఎస్ఇలో తెలుగు రాష్ట్రాల కంపెనీల షేర్లు

ADITYA SPIN. 8.56(8.31)800
AGRO TECH FO 742.5(747.95)2257
AISHWARYA TE 11.1(9.25)298000
ALPHAGEO (I) 936.8(931.9)4285
ALU FLUORIDE 143.4(140.7)12949
AMAR RAJA BA 865.55(862.3)36795
ANDHRA BANK 58.55(58.65)120109
ANDHRA CEMEN 15.26(14.54)349428
ANDHRA PETRO 67.45(64.25)534720
ANJANI PORTL 261.65(266.05)5324
ASTRA MICRO 120.35(121.3)68432
AUROB.PHARMA 677.95(671.1)142658
AVANTEL LTD 547.8(530)14092
AVANTI FEEDS 2678.7(2694.1)11811
B.N.RATHI SE 52.05(53)10969
BALAJI AMINE 752.8(660.45)170062
BAMBINO AGRO 327.55(321.5)8668
BARTRONICSIN 16.68(16.71)130036
BHAGIRA.CHEM 362.3(357.85)2437
BHAGYA INL 50.85(50.7)6803
BHARATFIN 1049.65(1034.35)33671
BNR UDYOG 28.85(30.2)262
CAMBRIDGE 88(86.3)1475
CAT TECHN. 1.26(1.24)30571
CCHHL 18.15(19.05)189719
CCL PRODUCTS 303.9(302.75)20729
CELESTIAL 21.7(21.5)44134
CIL SECURITS 38.15(39.45)2283
COROM INTER 578.35(568)16131
CUBEX TUBING 29.15(28.8)9778
CYBERMATE 3.56(3.62)141279
CYIENT 582.05(576.4)5329
DANLAW TECH. 88.85(84.65)108747
DECAN CEMENT 645.65(644.45)5029
DHAN ROTO SP 42.2(44.4)2818
DIAMONPOWER 22.55(21.1)279891
DIVI'S LAB. 1114.15(1105.15)33796
DIVYA.GRANIT 117(111.45)2935
DQ ENT 19.75(19.8)72325
DR.REDDY'S 2465.8(2467.35)46145
EMPEE SUGARS 5.33(5.4)25348
EVEREST ORG. 153.6(149.1)9356
FACOR ALLOYS 4.09(4.28)748620
FIRSTOBJ 15.3(15.35)5664
FOURTH GEN. 1.71(1.7)300
GATI LTD. 141.45(138.85)432034
GAYATRI PROJ 213.55(214.95)38262
GENNEX LAB 6.16(6.1)462239
GMR INFRASTR 22(21.25)5308357
GODAVARI DRU 42.95(43.4)5416
GOLDST INFRA 229.95(209.05)230603
GOLDSTONE EN 14.8(14.1)6808
GRANULES (I) 140.15(139.35)191865
GVK POWERINF 21.1(20.1)1355419
HBL P SYS 73.45(73.5)158421
HERITGFOOD 836.6(830.95)2697
HIND.FLUROCA 12.76(12.16)700
I.C.S.A. IND 5.22(4.98)132929
INCAP LTD. 122.55(128.95)14445
IPAPPM 351.1(346.55)19555
IVRCL LTD 6.45(6.19)489142
KAKATIYA CEM 409.05(413.25)16382
KALLAM SPG. 25.4(26.15)38486
KAVERI SEED 538.45(538.85)104997
KCP LTD 156.65(157.95)60563
KERNEX MICRO 47.05(46)31960
KNR CONST 315.15(313.3)21405
KREBS BIOCHM 162.75(157)5277
LANCO INFRA 1.78(1.7)1901903
LOKESH MACH 78.15(78.7)80349
LOTUS CHOC 22.05(21)3112
MADHUCON PRJ 38.45(36.85)267118
MOLD-TEK TEC 75.8(76.65)6951
MOSCHIP SEMI 44.15(42.2)347151
MSR INDIA 36.95(35.2)18875
N C L IND. 269.8(278)23145
NACLIND 67.1(63.9)205155
NATCO PHARM 1003.4(998.9)25856
NCC 134.3(131.9)465067
NEHA INTER. 10.28(10.56)89362
NETTLINX LTD 89.2(88.55)74018
NEULAND LAB. 851.7(845.4)5367
NIHAR INFO 14.01(13.6)1750
NILE LTD. 923.75(927.95)4544
NTL 5.6(5.37)36299
OIL COUNTRY 61.45(62.25)25156
PADMALAYA TE 5.89(5.8)19051
PALRED 93(91.5)3686
PANYAM CEMEN 66.55(65.6)68962
PENNAR STEEL 76.3(76.7)483366
PFL INFOTECH 9.71(9.25)5343
PHYTOCHEM I. 73.75(73.75)10143
PITTI LAMIN. 103.1(103.75)23141
POKARNA LTD 258.2(247.6)58943
PRAJAY ENGS. 18.46(17.59)154555
PREMIER EXPL 511.6(446.9)76319
PRISM CEMENT 135.7(135.4)156315
RAIN 461.35(421.2)1235974
RAJ PACKAGIN 38.75(39)11149
RAJVIR IND 42.4(40.4)50
REG.CERAMIC 8.5(8.93)5365
RESTILE CER. 10.3(10.4)16378
SAGAR CEM. 1108.25(1095.8)15066
SAMKRG PIST. 350.9(354.1)5567
SAMPRE NUTRI 88.95(87.6)17209
SANGHI IND. 140.5(138.75)63729
SATVAH.ISPAT 37.7(37.25)41316
SAVEN TECHNO 24.95(24)5888
SMPL 1.69(1.69)89657
SMS PHARMACE 107.6(100.2)115040
SREE RAYALA 236.3(227.15)12429
STEEL EXCH 42.15(43.95)205410
SUJANA INDUS .97(.93)37536
SURANATP 6.75(6.43)73699
SURYACHAKRA 1.56(1.49)35824
SURYAMBA SP 73.65(75.05)1760
SURYAVA SPIN 9.31(8.91)4299
SURYLAK.COTT 103.7(107.5)21837
SUVEN LIFE S 218.15(215.1)77053
TAJ GVK HOTL 186.9(181.35)59963
TANLA 40.25(41.2)128227
TCI INDUS. 1040(1043.15)28
TRANSCORP IN 53.85(56.65)13548
TRANSGENE BI 2.41(2.44)19909
TRANSPORT CO 297.85(294.55)7925
USHER AGRO 8.69(8.75)19207
VICEROY HOTE 21.35(20.4)322198
VIJAY TEXTIL 43.7(44.8)15474
VIMTA LABS 170.95(173.25)7273
VIRAT CRANE 47.95(47.4)16015
VIRINCHI 146.2(139.25)359140
VISAKA IND. 770.05(755.7)83877
VISTA PHARMA 47.95(45.7)171965
VIVIMED LABS 108.25(105.95)442632
VST INDUS. 3157.55(3177.55)925
WATERBASE 380.1(386.35)200770
XLENERGY 3.82(3.81)44763
YBRANTDIGI 6.68(5.99)3203425
ZEN TECH 151.45(153.6)46473
ZENOTECH 49(51.25)26837

NSE — ఎన్ఎస్ఇ-500 షేర్ల ప్రస్తుత, క్రితం ముగింపు ధరలు, వాణిజ్య పరిమాణం వరుసగా

AARTIDRUGS 732.15(737.55)60512
AARTIIND 1149.8(1170.6)46035
ABAN 220.05(215.55)4586419
ABB 1437.6(1435.1)130805
ABFRL 179(177.5)654342
ABGSHIP 13.6(13.6)17792
ACC 1825(1809.95)189168
ADANIENT 196.45(193.15)8253904
ADANIPORTS 422.9(423.8)3447843
ADANIPOWER 46.95(46.4)14597285
ADANITRANS 210.95(209.65)981657
AEGISCHEM 293.2(294.85)214411
AHLUCONT 384.7(387.05)17750
AIAENG 1576.6(1597.75)20027
AJANTPHARM 1512.35(1523.15)120700
AKZOINDIA 1896.2(1864.85)12050
ALBK 73.2(73.05)1273547
ALLCARGO 224.6(215.55)2369110
ALOKTEXT 4(3.9)10640754
AMARAJABAT 864.9(862)555183
AMBUJACEM 274.6(273.9)1215089
AMTEKAUTO 29.15(28.65)450443
ANANTRAJ 79.85(78.95)4681299
ANDHRABANK 58.55(58.7)1633175
APARINDS 845.6(839.55)28128
APLLTD 539.55(526.85)71856
APOLLOHOSP 1180.7(1196.3)505510
APOLLOTYRE 283.7(280.6)2827715
ARVIND 446.75(447.55)650471
ASHIANA 192.05(191.05)361598
ASHOKA 249.7(251.9)345927
ASHOKLEY 128.45(127.45)8807108
ASIANPAINT 1182(1185.25)928875
ASTRAL 820.9(824.45)34411
ASTRAZEN 1215.75(1247.9)6066
ATUL 2816.75(2809.1)18322
AUROPHARMA 677.35(671.15)2104715
AVANTIFEED 2683.55(2695)68834
AXISBANK 565.45(563.25)3770339
BAJAJ-AUTO 3275.75(3279.85)120330
BAJAJCORP 493.9(491.2)34818
BAJAJELEC 560.7(567.65)510670
BAJAJFINSV 5221.25(5127.2)181068
BAJAJHIND 17.65(17.3)6999362
BAJAJHLDNG 2864.9(2829.8)9820
BALKRISIND 1202.8(1210.7)333029
BALLARPUR 18.3(18.3)2437832
BALMLAWRIE 277.2(279.3)122762
BALRAMCHIN 141.55(139.9)2095622
BANKBARODA 161.65(161.8)6316362
BANKINDIA 170.4(172.25)1859110
BASF 2350.35(2132.15)124009
BATAINDIA 761.55(764.8)461682
BBTC 1701.45(1610.4)579502
BEML 1572.45(1550)517799
BERGEPAINT 263.55(266.35)1024907
BFUTILITIE 555.75(521.25)2924396
BGRENERGY 141.6(140.4)139940
BHARATFIN 1050.6(1034.9)960765
BHARATFORG 742.4(738.85)1218813
BHARTIARTL 516.35(540)11074508
BHEL 101.95(102.35)5822499
BHUSANSTL 70.1(68.95)1918144
BIOCON 555.35(540.95)2156482
BIRLACORPN 1238.85(1244.25)43019
BLISSGVS 209.1(210.95)305724
BLUEDART 4677.1(4728)27761
BLUESTARCO 816.5(819.75)17671
BOMDYEING 295.5(277.9)13020834
BOSCHLTD 19998.35(19693.15)19162
BPCL 497.2(487.7)4990626
BRFL 100.7(95.95)11497211
BRIGADE 313.5(308.25)113510
BRITANNIA 4693.75(4644.1)88415
CADILAHC 452(440.2)1665935
CANBK 364.75(364.85)1215250
CAPF 771.55(727)2692789
CARERATING 1349.45(1328.35)441007
CASTEXTECH 7(7.05)850359
CASTROLIND 192.85(195)1778089
CCL 301.3(302)252993
CEATLTD 1958.1(1977.5)332955
CENTRALBK 75.45(76.05)1113674
CENTURYPLY 348.55(344.3)272649
CENTURYTEX 1435.95(1435)278811
CERA 3719.4(3793.6)11049
CESC 1130.25(1087.25)753478
CHAMBLFERT 156.75(159.15)404128
CHENNPETRO 425.85(422.85)318959
CHOLAFIN 1321.9(1308.1)381883
CIPLA 615.05(615.15)1061612
CLNINDIA 603.9(608.3)35312
COALINDIA 287.45(278.75)4891781
COLPAL 1117.7(1100.7)284048
CONCOR 1379.95(1379.3)260286
COROMANDEL 577.9(569.85)139886
CORPBANK 40.85(41.15)246094
COX&KINGS 274.15(272.6)301115
CRISIL 1923.35(1919.25)21919
CUB 175.65(176)244565
CUMMINSIND 957.55(957.2)270149
CYIENT 580.3(578.05)141965
DABUR 361.35(358.2)1129672
DALMIABHA 3106.65(3103.55)95931
DBCORP 365.85(360.55)71905
DBREALTY 78.45(74.75)285036
DCBBANK 196.35(196.75)874182
DCMSHRIRAM 567.95(563.4)96091
DEEPAKFERT 428.1(431.45)161547
DELTACORP 305.9(303.4)1225009
DEN 110.8(110.3)697658
DENABANK 26.7(26.7)2321462
DHANUKA 795.85(791.9)23907
DHFL 620.95(611.5)3800324
DISHTV 85.45(84.65)3518553
DIVISLAB 1116.2(1107.65)468360
DLF 260.25(259.95)3945670
DREDGECORP 888.5(872.05)1174571
DRREDDY 2476.6(2473.4)585871
DYNAMATECH 2295.55(2307)4121
ECLERX 1524.7(1537.75)60540
EDELWEISS 288.15(292.7)1751146
EICHERMOT 29197.4(29237)32924
EIDPARRY 383.6(382.8)70201
EIHOTEL 184.1(154)1960957
ELECTCAST 41.25(42.35)1078539
ELGIEQUIP 304.5(311)39568
EMAMILTD 1336.25(1327.95)130495
ENGINERSIN 199.7(200.2)1117028
EROSMEDIA 252.3(241.7)2502639
ESCORTS 778.75(795.1)1484623
ESSDEE 68.65(65.4)25347
ESSELPACK 298.25(291)29326
EVEREADY 443.45(445)113989
EXIDEIND 225.7(227.1)1134128
FCONSUMER 74.5(75.15)2670771
FDC 242.85(243.15)53987
FEDERALBNK 115.55(112.1)14341872
FINCABLES 741.5(713.6)89554
FINPIPE 660.15(664.15)47446
FLFL 396.25(384.4)458095
FORTIS 163.5(163.3)11714532
FSL 41.5(41.4)4936358
GAIL 497.4(494.4)2279620
GATI 141.5(139.25)2675175
GDL 243.15(239.5)481365
GEPIL 827.35(781.05)106336
GESHIP 410.15(411.65)36370
GET&D 451(460.5)45402
GILLETTE 6730.05(6725)12612
GLAXO 2509.55(2488.2)14079
GLENMARK 600.4(591.6)2203458
GLOBOFFS 39.75(40.9)19666
GMDCLTD 169.45(172.25)416367
GMRINFRA 22(21.2)78370420
GODFRYPHLP 1018.9(1019.25)187691
GODREJCP 994.7(990.05)250604
GODREJIND 609.95(616.3)612348
GODREJPROP 736.95(725.25)189946
GPPL 136.4(137.3)2001018
GRANULES 140.05(139.45)2112691
GREAVESCOT 145.8(141.45)3532735
GREENPLY 380.65(371.25)486869
GRINDWELL 550.25(556.75)64520
GRUH 502(500.4)147829
GSFC 153.75(154.3)1181652
GSKCONS 6358.8(6398.45)30084
GSPL 222.15(223)233903
GUJFLUORO 899.7(885.65)73283
GUJGASLTD 885.5(870.9)37277
GULFOILLUB 986.2(973.25)17107
GVKPIL 21.05(20.05)3760536
HATHWAY 39.8(40)117145
HAVELLS 563.1(566.05)893255
HCC 43.35(41.95)23655626
HCL-INSYS 63(59.8)9711081
HCLTECH 900.5(900.05)1176584
HDFC 1740.95(1725.2)2997037
HDFCBANK 1860.6(1863.6)1142577
HDFCBANK 1866(1865)110000
HDIL 64.55(63.95)17343331
HEIDELBERG 167.8(168.65)574491
HEROMOTOCO 3786.75(3744.65)249549
HEXAWARE 363.85(358.7)1218446
HFCL 33.25(33.1)11846025
HIMATSEIDE 407.7(398.45)180216
HINDALCO 276.15(276.4)4157464
HINDCOPPER 97.45(99.5)4986645
HINDPETRO 421.15(415)2147719
HINDUNILVR 1368.4(1356.55)801796
HINDZINC 318(313.8)1061554
HMT 42.6(41.95)12415
HMVL 258.3(250.7)55478
HONAUT 19045.8(18772.45)925
HOTELEELA 24.15(22.55)3221871
HSIL 488.2(493.8)89667
HTMEDIA 109.15(108.1)2632088
IBREALEST 229.25(221.25)13018484
IBULHSGFIN 1225.3(1198.95)971947
ICICIBANK 314.15(312.9)7329648
ICRA 3932.4(3932.05)745
IDBI 63.2(63.8)2418363
IDEA 109.05(115.8)37244129
IDFC 66.65(64.45)18626347
IFBIND 1420.75(1432.65)29743
IFCI 31.1(30.6)22585293
IGARASHI 840.5(847.2)15742
IIFL 705.35(694.1)123828
IL&FSTRANS 91.95(94.35)766800
INDHOTEL 140.6(132.8)4818014
INDIACEM 196.15(199.05)3693968
INDIANB 380.7(379.25)772552
INDOCO 279.25(276.7)113698
INDUSINDBK 1719.9(1698.2)1489032
INEOSSTYRO 1108.45(1078.3)29194
INFRATEL 374.4(372.6)1754188
INFY 1036.05(1012)2797345
INGERRAND 886.8(888.6)17735
INOXLEISUR 290.8(287.85)67977
INOXWIND 144.65(144.5)196127
INTELLECT 181.95(172.25)1165501
IOB 23.95(24.15)2183857
IOC 388.55(383.85)3732287
IPAPPM 350.95(347.3)146443
IPCALAB 586.35(583.55)122742
IRB 245.05(243.6)1008807
ITC 265.6(262.9)14433239
J&KBANK 81.5(81.65)481227
JAGRAN 183.8(180.5)298755
JAICORPLTD 209.6(205.2)5617823
JBCHEPHARM 332.2(329.1)44291
JBFIND 226.9(228.55)85325
JCHAC 2694.15(2691.15)5160
JETAIRWAYS 866.05(870.55)2125441
JINDALPOLY 415.9(414.35)85650
JINDALSTEL 256.45(239.05)38180155
JISLJALEQS 134.2(134.85)8982376
JKCEMENT 1145.45(1134.65)29626
JKIL 318.15(317.95)74648
JKLAKSHMI 450.6(447.6)34937
JKTYRE 158.15(154.9)1892114
JMFINANCIL 160.15(157.35)1075682
JPASSOCIAT 25.35(25.1)69122045
JPINFRATEC 24.7(23.25)11500734
JPPOWER 8.4(8.25)10524397
JSWENERGY 91.45(91.6)3562661
JSWHL 1786.1(1784.35)5428
JUBILANT 777.8(770.3)352837
JUBLFOOD 1931(1904.35)719531
JUSTDIAL 569.55(551.25)4649095
JYOTHYLAB 384.6(385.15)82819
KALPATPOWR 494.2(488.95)66816
KANSAINER 565.05(566.95)50800
KEC 379.05(373.5)377249
KESORAMIND 157.75(158.7)1991147
KIRLOSENG 385.95(387.55)23037
KITEX 318.5(312.95)264059
KOLTEPATIL 373.2(372.7)704993
KOTAKBANK 1006.1(1003.05)1780412
KPIT 199.1(202.25)2269171
KRBL 634.15(623.55)314186
KSCL 538.05(538.8)831328
KSK 17.05(16.25)929602
KTKBANK 159(157.7)2554836
KWALITY 115.25(116.8)1585392
L&TFH 183.8(175.15)8704092
LAKSHVILAS 147.6(148.6)491329
LAOPALA 624.3(630.15)11671
LAXMIMACH 6492(6508.25)12656
LICHSGFIN 583.9(571.25)3167043
LITL 1.65(1.6)809722
LT 1338.25(1314.9)3513256
LUPIN 923.3(900.15)3798830
M&M 759.9(756.35)2309604
M&MFIN 491.65(484.3)1580169
MAGMA 167.2(172.25)122676
MAHINDCIE 255.2(253.85)339624
MAHLIFE 458.3(459.6)34936
MANAPPURAM 123.9(120)10939386
MANPASAND 484(485.75)76374
MARICO 323.15(326.95)1294585
MARKSANS 44.2(41.75)12625773
MARUTI 9448.95(9433.85)294549
MAYURUNIQ 536.6(525.35)87517
MCDOWELL-N 3923.5(3953.25)327714
MCLEODRUSS 197.2(191.2)668012
MERCK 1348.9(1346.45)11265
MHRIL 372.6(359.05)206868
MINDACORP 215.4(213.85)351926
MINDTREE 632.65(602.3)1802300
MMTC 70.55(70.85)2151961
MOIL 256.1(245.4)1451698
MONSANTO 2589.15(2499.85)38864
MOTHERSUMI 383.75(381)1731940
MOTILALOFS 1558.05(1576.15)93122
MPHASIS 715.6(714)170912
MRF 72610.5(72905.9)6757
MRPL 133.65(128.55)3131974
MTNL 29.55(28.95)4782108
MUTHOOTFIN 470.35(471.65)980342
NATCOPHARM 1005(998.8)410121
NATIONALUM 86.05(87.35)6648086
NAUKRI 1394.8(1414.5)48519
NAVKARCORP 213.6(205.35)1302612
NCC 134.1(132.05)4263815
NETWORK18 61(60.6)2009593
NHPC 33.15(33.55)7970259
NIITTECH 704.05(669.5)909477
NITINFIRE 9.5(9.05)208929
NLCINDIA 111.95(111.55)934015
NMDC 161.85(158.55)5149595
NTPC 177.65(177.5)6075105
OBEROIRLTY 493.45(489.7)424011
OFSS 4110.3(4101.65)45766
OIL 379.75(380.5)659707
OMAXE 229.8(228.8)644131
ONGC 197.4(198.45)4858711
ORIENTBANK 125.35(124.3)1596161
ORIENTCEM 175.3(175.65)165072
ORISSAMINE 2046.85(2044.5)5884
PAGEIND 24477.4(24454.85)11835
PARSVNATH 28.8(29)379959
PCJEWELLER 501.85(492)2107299
PEL 2909.55(2853.5)211623
PERSISTENT 718.6(719.6)252901
PETRONET 254.7(252.15)4201024
PFC 126.7(125.05)3575815
PFIZER 2045.9(2049.5)17320
PFS 37.75(38.15)2098723
PGHH 9299.5(9326.25)3432
PHOENIXLTD 585.65(575.1)413504
PIDILITIND 912.15(910.2)211898
PIIND 985.5(981.3)110079
PNB 175.7(176)7302294
POLARIS 402.1(394.85)239170
POWERGRID 200.55(201.25)6636300
PRAJIND 124.4(122.85)4363328
PRESTIGE 332.4(335.05)405343
PRISMCEM 135.05(134.9)2135097
PTC 120.95(119.75)1739264
PUNJLLOYD 26.65(26.5)2722144
PURVA 168.25(163.05)486474
PVR 1460.2(1419)311868
RADICO 316.8(319.1)1959929
RAIN 461.2(421.1)8530278
RAJESHEXPO 820.35(820.55)613479
RALLIS 272.5(274.65)508315
RAMCOCEM 794.7(800.25)129940
RAMCOSYS 543.6(541)50625
RATNAMANI 1093.45(1088.2)74523
RAYMOND 1088.7(1109.5)490039
RCF 110.25(103.45)18124827
RCOM 33.9(34)145445206
RECLTD 163.95(161.45)3690235
REDINGTON 182.95(183)298516
RELAXO 673.75(679.55)15155
RELCAPITAL 614.65(600.8)9551655
RELIANCE 928.55(923.25)4035417
RELINFRA 582.5(578.15)3847016
RENUKA 16.9(16.9)4391356
REPCOHOME 724.55(715.2)294843
RIIL 636.9(638.15)1050684
RKFORGE 867.8(864.35)17476
RNAVAL 59.2(57.2)28929933
ROLTA 80(78.9)6343607
RPOWER 61.3(58.7)58204783
RTNPOWER 7.65(7.6)15295870
RUCHISOYA 19.1(18.9)1785961
SADBHAV 412.9(413.8)161707
SADBHIN 147.45(140.4)448585
SAIL 98.8(97.4)15714606
SANOFI 4695.8(4648.35)68671
SBIN 305.8(306.35)13557197
SCHAEFFLER 5750.05(5799.45)11325
SCHNEIDER 130.05(129.35)266807
SCI 95.7(96.25)1035000
SHARDACROP 469.65(467.3)15532
SHILPAMED 605.7(606.8)19438
SHK 293.55(291.55)72971
SHOPERSTOP 536(536.8)105692
SHREECEM 19374.35(18964.5)12610
SHRIRAMCIT 2154.8(2124.6)56157
SIEMENS 1293.45(1286.7)353682
SIMPLEXINF 591.85(585.25)23334
SINTEX 27.55(27)11332916
SITINET 25.5(25.45)138346
SJVN 37.9(38.15)4777208
SKFINDIA 1868.9(1884.15)6221
SMLISUZU 920.15(927.95)24088
SNOWMAN 65(60.15)15607488
SOBHA 599.8(605.55)6182003
SOMANYCERA 934.2(942.3)11128
SONATSOFTW 271.95(277.75)179398
SOUTHBANK 33.9(32.9)25819494
SPARC 513.35(508.15)504217
SREINFRA 102.7(98)4489805
SRF 1953.25(1954.65)161829
SRTRANSFIN 1509.9(1480.05)558312
STAR 828.1(819.35)286870
STCINDIA 179.45(179.1)17929
SUNDARMFIN 1892.3(1868.55)93182
SUNDRMFAST 577.75(566.05)95188
SUNPHARMA 591.6(578.75)10475190
SUNTV 1044.45(1037.95)812859
SUPREMEIND 1340.9(1351.45)24238
SUVEN 218.1(216)629565
SUZLON 15.65(15.55)19319440
SWANENERGY 192.05(193.55)1030507
SYMPHONY 1979.1(1960.5)63416
SYNDIBANK 79.4(79.5)1843890
SYNGENE 582.5(573.2)1042063
TAKE 170.25(169.8)539315
TATACHEM 767.1(757.6)1412638
TATACOFFEE 167.55(167.7)679041
TATACOMM 678.05(672.2)390232
TATAELXSI 1009(1005.85)317396
TATAGLOBAL 317.6(312.95)2171903
TATAMOTORS 433.55(431.6)4635214
TATAMTRDVR 255.2(253.7)2819737
TATAPOWER 99.85(99.55)5874354
TATASPONGE 1057.85(1015.2)570344
TATASTEEL 768.75(770.7)2584335
TBZ 126.35(122.95)874063
TCS 2714.4(2689.2)621110
TECHM 536.3(525.45)2795379
TECHNO 418.5(420.15)48250
TEXRAIL 119.5(114.1)2446772
THERMAX 1249.25(1236.75)52958
THOMASCOOK 249.85(249.5)695079
TIDEWATER 7648.5(7545.35)7151
TIMKEN 919.35(923.55)44144
TITAN 926.1(909.7)2112170
TNPL 487.1(480)348816
TORNTPHARM 1433.85(1420.75)209934
TORNTPOWER 283.75(280.45)1634150
TREEHOUSE 15.35(15.05)58184
TRIDENT 89.85(90.25)739847
TRITURBINE 134.05(132.4)296731
TTKPRESTIG 7962.1(8042.4)3993
TTML 7.05(7)798047
TV18BRDCST 64.25(63.6)9496860
TVSMOTOR 767.05(766.95)506381
TVSSRICHAK 3773.55(3824.9)4445
TVTODAY 442.35(429.55)307430
UBL 1155.55(1151.35)542395
UCOBANK 32.6(32.8)861259
UFLEX 488(488.65)139117
ULTRACEMCO 4425.3(4395.8)176265
UNICHEMLAB 369.6(351.3)4354731
UNIONBANK 145.65(145.3)2094620
UNITECH 9.95(9.95)62953598
UPL 784.35(774.2)1327482
VAIBHAVGBL 704.9(708.95)32804
VAKRANGEE 419.05(404.55)2925434
VEDL 340.25(339.55)5023286
VIDEOIND 26.05(24.85)2563116
VIJAYABANK 67.9(68)1420915
VINATIORGA 991.2(998.75)31225
VIPIND 356.55(352.05)241424
VOLTAS 638.65(646.35)899786
VRLLOG 429.4(428.85)72478
VSTIND 3192.55(3205.2)867
VTL 1405.75(1426.7)78763
WABAG 626.65(630.75)47141
WABCOINDIA 7415.85(7485.45)2767
WELCORP 154.6(152.2)1024843
WELSPUNIND 71.8(71.15)3204504
WHIRLPOOL 1561.25(1569.75)36136
WIPRO 311.15(309.55)1785248
WOCKPHARMA 992.85(937)5392335
WONDERLA 410.95(391.55)373600
ZEEL 593.9(586.85)2621722
ZEELEARN 44.7(45.15)517940
ZENSARTECH 881.45(868.4)14284
ZYDUSWELL 1040.15(1033.95)23511



సహనానికి, జ్ఞానానికి చిహ్నం శక్తి

సహనానికి, జ్ఞానానికి చిహ్నం శక్తి. యజ్ఞ, యాగాదుల ద్వారా శక్తి లభిస్తుంది. ప్రజా సంక్షేమానికి యజ్ఞ, యాగాదులు చేయాల్సిన అవసరం ఉంది. సూర్యుడు మానవాళి మనుగడకు, ప్రకృతి పరిరక్షణకు దోహదం చేస్తున్నాడు. అందుకే రాష్ట్రంలో సూర్య ఆరాధన కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నాం. రాజధాని అమరావతిలో గాయత్రి పరివార్ కేంద్రాన్ని ఏర్పాటు చేసుకునేందుకు స్థలాన్ని కేటాయిస్తాం.

- మంగళగిరిలో నిర్వహిస్తున్న అశ్వమేధ గాయత్రి మహాయజ్ఞం కార్యక్రమంలో సీఎం చంద్రబాబు



పోలవరం, జనవరి 8: ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం ప్రారంభించిన అగ్రిటెక్ కూలింగ్ ప్లాంట్‌తో పోలవరం ప్రాజెక్టు కాంక్రీట్ పనుల్లో వేగం పుంజుకోనుంది. ఇప్పటి వరకు రోజుకు 3 వేల క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ వేస్తుండగా.. సోమవారం నుండి 5 వేల క్యూబిక్ మీటర్లకు పెరగనుంది. ప్రధాన కాంట్రాక్టు సంస్థ రూ.25 కోట్లతో దుబాయి కేటీఐ కంపెనీకి చెందిన అగ్రిటెక్ కూలింగ్ ప్లాంట్ విడి భాగాలను తీసుకొచ్చి ప్రాజెక్టు క్షేత్రంలో బిగించారు.

కాంక్రీట్‌ను చల్లార్చుతుంది

అత్యాధునిక టెక్నాలజీతో కూలింగ్ ప్లాంట్.. ఇక పోలవరం పనుల జోరు

ఇప్పటి వరకు ఐస్ ముక్కలు ఉపయోగించి కాంక్రీట్‌ను 12 డిగ్రీల ఉష్ణోగ్రత వద్ద తయారుచేసేవారు. దీనిని టెలీబెల్ట్ ద్వారా స్పిల్ వేకు 300 మీటర్ల దూరంలో ఉన్న ప్రాంతానికి పంపేవారు. ఆ తర్వాత ఆ టెలీబెల్ట్‌ను అక్కడి నుంచి తొలగించి.. 300 మీటర్ల దూరం నుంచి మళ్లీ స్పిల్ వే వరకు అమర్చి కాంక్రీటును పోసేవారు. టెలీబెల్ట్‌ను తొలగించి వేరే చోట బిగించేందుకు రెండు గంటల సమయం పట్టేది. పైగా ఈ కాంక్రీటును అరమీటర మందాన మాత్రమే పోసేవారు. అది చల్లారాక మళ్లీ 72 గంటలు పూర్తయ్యాక మాత్రమే దానిపై మరో అరమీటరు మందాన కాంక్రీటు వేసేందుకు ఇంతవరకు అవకాశం ఉంది. ఇప్పుడు అగ్రిటెక్ కూలింగ్ ప్లాంట్ గంటకు 600 టన్నుల మెటల్‌ను కూలింగ్ చేసి.. కాంక్రీట్ తయారు చేసే రెండు బ్లాచింగ్ ప్లాంట్లలోకి 300 టన్నుల చొప్పున నేరుగా సరఫరా చేస్తుంది. దీనిద్వారా తయారైన కాంక్రీట్ 10 డిగ్రీల ఉష్ణోగ్రతలో ఉంటుంది. అందుచేత ఒకేసారి మీటరు నుంచి మీటరున్నర మందంతో కాంక్రీట్ వేయవచ్చు. టెలీబెల్ట్‌ను తరచూ మార్చాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ఇందులో రెండు టెలీబెల్టులు ఉంటాయి.

పోల'వరం'.. సాకారం!

- అడ్డంకులు తొలగుతున్నాయి
- శరవేగంగా పనులు పూర్తి చేస్తాం
- నిధుల కొరత రాదని ఆశిస్తున్నాం
- ప్రాజెక్టులకు 50 వేల కోట్లు ఖర్చు పెట్టాం
- వాటన్నింటినీ జూన్ కల్లా పూర్తి చేస్తాం
- రాష్ట్రంలో నదుల మహా సంగమం: సీఎం
- ఎగువ కాఫర్ డ్యాం పనులు ప్రారంభం

ఏలూరు, జనవరి 8 (ఆంధ్రజ్యోతి): 'పోలవరం ప్రాజెక్టుకు ఉన్న అడ్డంకులు ఒక్కొక్కటిగా తొలగుతున్నాయి. ఎగువ కాఫర్ డ్యాం పనులకు అనుమతి వచ్చింది. మిగతా పనులన్నింటిలో పురోగతి ఉంది. సాధ్యమైనంత త్వరగా ప్రాజెక్టు పనులను పూర్తి చేసేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకెళుతున్నాం.' అని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పోలవరానికి నిధుల కొరత రాదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టు వద్ద ఎగువ కాఫర్ డ్యాం జెట్ గ్రౌటింగ్ పనులను సోమవారం చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించారు. అక్కడే అగ్రిటెక్ కూలింగ్ ప్లాంట్, మోడల్ స్పిల్‌వే గేటుకు శ్రీకారం చుట్టారు. ప్రాజెక్టు పనులను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ ఏడాది కాఫర్ డ్యాం పనులను పూర్తి చేసి, గ్రావిటీ ద్వారా నీటిని ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, తమ లక్ష్యం నెరవేరుతుందన్న ఆశాభావాన్ని సీఎం వ్యక్తం చేశారు. 'ఎగువ కాఫర్ డ్యాం అవసరమా.. కాదా.. అన్న అంశంపై చర్చోపచర్చలు జరిగాయి. సాంకేతిక పరిమైన అంశాల్లో జోక్యం చేసుకోనని ముందు నుంచీ చెబుతున్నా. కాఫర్ డ్యాం అంశం కూడా నిపుణుల అభిప్రాయాల మేరకే జరగాలన్నది నా నిర్ణయం. చివరకు నిపుణులు ఎగుర కాఫర్ డ్యాం ఉండాలని తేల్చారు. అనుమతి ఇవ్వగానే ఒక్క రోజు ఆలస్యం కాకుండా ఎగువ కాఫర్ డ్యాం జెట్ గ్రౌటింగ్ పనులను ప్రారంభించాం' అని సీఎం వివరించారు. డయాఫ్రమ్ వాల్ నిర్మాణం శరవేగంగా జరుగుతోంది, రాక్‌ఫిల్ డ్యాం నిర్మాణ పనులను త్వరలో ప్రారంభిస్తామని చెప్పారు. స్పిల్‌వే 34వ గేటు వద్ద వీలైతే ఈనెలలోనే ఉక్కు గేటును అమర్చాలని ఆదేశించామని చెప్పారు. నదుల అనుసంధానం ద్వారా రాష్ట్రంలో అతి పెద్ద మహా సంగమం ఏర్పాటయ్యేలా సమగ్ర ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈ మేరకు పెన్నా-గోదావరి అనుసంధానానికి ప్రణాళిక రూపొందించినట్టు చెప్పారు. నదుల అనుసంధానంతో తొమ్మిది జిల్లాల్లో సాగునీటి అవసరాలను పూర్తిగా తీర్చవచ్చని అన్నారు. పెన్నా-గోదావరితో సహా మిగతా నదుల అనుసంధానం పూర్తయితే రాష్ట్రమే ఒక మహా సంగమంగా మారుతుందని, నీటి భద్రత ఏర్పడుతుందని అన్నారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు ఇప్పటిదాకా 50 వేల కోట్లు ఖర్చు పెట్టినట్టు సీఎం ప్రకటించారు. ఇంత పెద్ద మొత్తంలో సాగునీటి పనులకు ఖర్చు చేసిన ఏకైక ప్రభుత్వం తమదేనని చెప్పారు. ఈ ఏడాది మార్చి నాటికి లేదా జూన్ నాటికి ప్రాజెక్టులు పూర్తి చేస్తామన్నారు.



గ్రౌటింగ్ యంత్రాన్ని ప్రారంభిస్తున్న సీఎం చంద్రబాబు

త్వరలో ప్రధానిని కలుస్తా

'ప్రధానమంత్రిని త్వరలో కలుస్తా. ఆయన ఇంకా అపాయింట్‌మెంట్ ఇవ్వలేదు.' అని సీఎం తెలిపారు. కేంద్ర మంత్రి గడ్కరీ గతంలో పోలవరానికి ఓసారి వచ్చారని, మరోసారి వస్తానని చెప్పారని, అది పండగకు ముందా, తర్వాతా అనేది తేలాల్సి ఉందని అన్నారు. ప్రాజెక్టుకు నిధుల కొరత రానివ్వబోమని గడ్కరీ స్వయంగా చెప్పారని, ప్రాజెక్టు పనులు చకచకా జరిగేందుకు సిమెంటు, స్టీలు విషయంలో కొంత క్రెడిట్ ఇవ్వాలని స్వయంగా కేంద్ర మంత్రి ఆయా కంపెనీలను ఇంతకుముందే కోరారని సీఎం తెలిపారు.

అమరావతి అడుగులపై ప్రధానికి 'ప్రజెంటేషన్'

- సమర్పించనున్న చంద్రబాబు.. డ్రాఫ్టు సిద్ధం..త్వరలోనే ఖరారు

అమరావతి, జనవరి 8 (ఆంధ్రజ్యోతి) : కొద్ది రోజుల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలవనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ప్రస్థానంపై ఆయనకు ఛాయాచిత్రాలతో కూడిన చక్కటి ప్రజెంటేషన్‌ను ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 12 లేదా 17 తేదీల్లో మోదీ, చంద్రబాబుల భేటీ జరగనుంది. ఈ సందర్భంగా అమరావతిని ఐదు ప్రపంచస్థాయి నగరాల్లో ఒకటిగా రూపొందించాలన్న సంకల్పంతో గత మూడున్నరేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం జరిపిన కృషికి అద్దం పట్టేలా ఈ ప్రజెంటేషన్ ఉండనుంది. ఈ మేరకు ఉన్నతాధికారులు తీవ్ర కసరత్తు చేస్తున్నారు. ఈ బృహత్తర యజ్ఞంలో భాగంగా భారీ జనసందోహంతో నిర్వహించిన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు వంటి ప్రధాన ఘట్టాలు, అధిగమించిన మైలురాళ్లు, సాధించిన విజయాలు ఇత్యాది అంశాలను కళ్లకు కట్టే ఫొటోలు, వాటికి సంబంధించిన సంక్షిప్త వివరణలతో ఆకర్షణీయంగా ఈ ప్రజెంటేషన్‌ను తీర్చిదిద్దుతున్నారు. వివిధ ప్రభుత్వ శాఖలు, ఏపీసీఆర్డీయే ఆధ్వర్యంలో ఈ ప్రయత్నాలు జరుగుతున్నాయి. దీని ద్వారా అమరావతి ప్రస్థానాన్ని ప్రధాని ముందుంచి, ఈ భావి నగర నిర్మాణానికి కేంద్రం తరపున ఇతోధిక సహాయ సహకారాలు అందించాల్సిందిగా చంద్రబాబు కోరతారంటున్నారు.

ప్రాజెక్టులు కడుతున్నామని ఏడుపు!

- విపక్షాలపై మంత్రి అయ్యన్న ధ్వజం

అమరావతి, జనవరి 8(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని టీడీపీ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాన్ని వేగవంతం చేయడాన్ని భరించలేకే తల్లి, పిల్ల కాంగ్రెస్ నేతలు అడ్డగోలు విమర్శలు చేస్తున్నారని మంత్రి అయ్యన్నపాత్రుడు విమర్శించారు. జలయజ్ఞాన్ని ధన యజ్ఞంగా మార్చి దోచుకున్న నేతలకు ఇప్పుడు రైతుల పొలాలకు నీరందడం మింగుడు పడటం లేదని మండిపడ్డారు. 'ఈ మూడున్నరేళ్లలో టీడీపీ ప్రభుత్వం సాగునీటి రంగంపై రూ.47 వేల కోట్లు ఖర్చు చేసింది. పట్టిసీమ నీటితో రూ.30 వేల కోట్ల పంట, మత్స్య సంపద వచ్చింది. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రాయలసీమకు 120 టీఎంసీల నీటిని ఇచ్చాం. తండ్రి అధికారాన్ని అడ్డు పెట్టుకొని జగన్ రూ.లక్ష కోట్లు దోచేశారు' అని మంత్రి ఆరోపించారు. పదవి పిచ్చితోనే జగన్ పాదయాత్ర చేస్తున్నారని విమర్శించారు.

పనిలేకే రఘువీరా పాదయాత్ర

- ప్రాజెక్టులను అడ్డుకుంటున్న వైసీపీ: సీఎం

పీసీసీ చీఫ్ రఘువీరారెడ్డి చేస్తున్న పాదయాత్రను పనిలేక చేస్తున్న పాదయాత్రగా ముఖ్యమంత్రి అభివర్ణించారు. అవన్నీ రాజకీయ వేషాలన్నారు. రాష్ట్రంలో ప్రాజెక్టులను అడ్డుకునేందుకు వైసీపీ తిరగని ప్రాంతం లేదన్నారు. పట్టిసీమ వస్తే రాయలసీమ సస్యశ్యామలం అవుతుందని, తమ పునాదులు కదిలిపోతాయన్న ఉద్దేశంతో దాన్ని అడ్డుకునేందుకు చూశారని విమర్శించారు. వారు ఎన్ని అడ్డంకులు సృష్టించినా పట్టిసీమను పూర్తి చేసి దాని ద్వారా కృష్ణా డెల్టాకు 105 టీఎంసీల నీటిని తరలించామని చెప్పారు. తద్వారా మిగిలిన కృష్ణా జలాలను శ్రీశైలం నుంచి మళ్లించి రాయలసీమకు ఇచ్చామని వివరించారు. కాంగ్రెస్‌ది రాజకీయ దివాళా కోరుతనమని, వైసీపీకి అధికారమే ముఖ్యమని విమర్శించారు.

స్పిల్ వే, చానల్ టెండర్లకు.. ముహూర్తం కుదిరింది!

- 11న పోలవరం అథారిటీ భేటీ

అమరావతి, జనవరి 8(ఆంధ్రజ్యోతి): స్పిల్‌వే, స్పిల్ చానల్ కాంక్రీట్ పనుల్లో కొంత భాగాన్ని కొత్త కాంట్రాక్టు సంస్థకు అప్పగించేందుకు పిలిచిన టెండర్ల ఖరారుకు ముహూర్తం కుదిరింది. ఈ నెల 11న విజయవాడలోని రాష్ట్ర జల వనరులశాఖ కార్యాలయంలో పోలవరం ప్రాజెక్టు అథారిటీ చైర్మన్ హల్దర్ అధ్యక్షతన సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో స్పిల్‌వే, స్పిల్ చానల్ కాంక్రీట్ పనులకు రాష్ట్ర జలవనరుల శాఖ పిలిచిన టెండర్లను తెరిచేందుకు ఆమోదం లభించనుంది.

పెళ్లికానుక ఎవరికివ్వాలి?

సీఎం టెలీకాన్ఫరెన్స్‌లో ఆసక్తికర చర్చ

అమరావతి, జనవరి 8(ఆంధ్రజ్యోతి): పేదింటి వర్గాలకు చెందిన వారి కుటుంబాల్లో వివాహం జరిగే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే పెళ్లికానుక ఎవరికివ్వాలన్న అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఆసక్తికర చర్చ జరిగింది. ముస్లిం మైనారిటీలకు దుల్హన్ పేరుతో, హిందువుల్లోని పేద వర్గాలకు పెళ్లి కానుక పేరుతో ఈ పథకం అమలవుతోంది. గుంటూరు జిల్లా బాపట్లకు చెందిన ఎమ్మెల్సీ అన్నం సతీశ్ ఈ అంశం లేవనెత్తారు. 'దుల్హన్ కానుక మాకు చెందాలంటే మాకు చెందాలని కొన్ని కుటుంబాల్లో తగాదాలు జరుగుతున్నాయి. పెళ్లి ఖర్చుల కింద ఇస్తున్నారు కాబట్టి తాము తీసుకుంటున్నామని అమ్మాయి పుట్టింటివారు చెబుతున్నారు. అమ్మాయి కోసం ఇస్తున్నారు గనుక మాకు చెందాలని అత్తింటి వారు పట్టుబడుతున్నారు. ఈ తగాదా తీర్చాలని మా వద్దకు వస్తున్నారు. ఏం చెప్పాలో పాలు పోవడం లేదు. ఈ సమస్యను మీరే పరిష్కరించండి' అని ఆయన కోరారు. టెలికాన్ఫరెన్స్‌లో పాల్గొన్నవారు దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఇచ్చేది పెళ్లిఖర్చుల కోసం కాబట్టి వధువు పుట్టింటివారికే ఆ డబ్బు చెందుతుందని కొందరు... అమ్మాయికి ఇస్తున్నాం కాబట్టి ఆ అమ్మాయితో పాటు అత్తవారింటికే వెళ్తుందని కొందరు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఏ అభిప్రాయం వ్యక్తం చేయలేదు. సీనియర్లు కూర్చుని చర్చించి పరిష్కారం కనుక్కోవాలని సూచించారు. పంచాయతీరాజ్ కమిషనర్ రామాంజనేయులు మరో సమస్య చెప్పారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న కుటుంబాల్లో కోడలు వచ్చాక రేషన్ కోటా పెంచాలని, కానీ పెరగడం లేదని తెలిపారు. పెళ్లయిన తర్వాత ఆరు నెలలపాటు తల్లి ఇంటి వద్ద ఆ అమ్మాయి రేషన్ కోటా ఇచ్చి.. ఆ తర్వాత అత్తగారింటి వద్ద ఇచ్చేలా ఉత్తర్వులు ఇవ్వాలని ఆయన కోరారు. దీనిని పరిశీలించాలని సంబంధిత అధికారులను సీఎం తెలిపారు. దేశవ్యాప్తంగా ఉల్లిగడ్డ ధర పెరుగుతోందని, దీనిపై ముందే దృష్టి సారించాలని ఇరవై సూత్రాల ఆర్థిక కార్యక్రమం మాజీ చైర్మన్ సాయిబాబా సూచించారు. నిత్యావసరాల ధరలపై సమీక్ష జరిపి అవసరమైన చర్యలు తీసుకోవాలని సీఎస్‌ను చంద్రబాబు ఆదేశించారు. రుణ మాఫీ మూడో విడత వాయిదా రైతుల ఖాతాల్లో జమ కావడంలో ఎందుకు ఆలస్యం జరుగుతోందని సీఎం ప్రశ్నించారు. బ్యాంకుల నుంచి అప్పు అందడంలో జాప్యం వల్ల కొంత ఆలస్యమైందని.. ఒక ట్రెండు రోజుల్లో రైతులకు అందేలా చూస్తామని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు కుటుంబరావు చెప్పారు.



జోలాలీ.. పాడాలి!

ఊయలలో ఊపుతూ జోలపాడితేగాని ఆ చిన్నారికి నిద్ర పట్టదు. వారేమో తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చారు. అక్కడ వారికి ఊయల ఎక్కడి నుంచి వస్తుంది? చివరికో ఉపాయం తట్టింది వారికి. బెడ్‌షీట్‌ను చెరోవైపు చేతులతో పట్టుకుని.. దానిలో చిన్నారిని పడుకోబెట్టి.. ఇలా ఊయల ఊపి నిద్రపుచ్చారు.

-తిరుమల



ఊరికి సర్పంచ్.. కూలికి వలస!

ఈ లారీలోని మహిళ పేరు నాడిగేని ఈరమ్మ. ఒక ఊరి సర్పంచ్. తన ఊరి జనం, కుటుంబ సభ్యులతో కలిసి కూలి పనుల కోసం గుంటూరుకు ఈరమ్మ వలసబాట పట్టారు. గ్రామాల్లో 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమాలు జరుగుతుండగా, సర్పంచ్‌గా ఉన్న తాను ఊరు దాటిపోవాల్సిన పరిస్థితి ఈరమ్మది! ఆమెది కర్నూలు జిల్లా కోసిగి మండలం వందగళ్ల గ్రామం. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ తరపున సర్పంచ్‌గా గెలిచారు. ఊరికోసం ఏదో చేద్దామని తపించినా, అధికారుల సహకారం లేకపోవడంతో ఏ పనులు చేయించలేకపోయారు. ఇంతలో వ్యక్తిగత సమస్యలు చుట్టుముట్టాయి. ఈ ఏడాది రెండు ఎకరాల్లో పత్తి వేయగా, పంట చేతికి వచ్చే దశలో పడిన ఆకాల వర్షాలతో తీవ్రనష్టం వాటిల్లింది. ఈ పరిస్థితుల్లో గ్రామస్థులతో కలిసి తాను కూడా బతుకుతెరువు కోసం సుగ్గిబాట పట్టింది.

- కోసిగి రూరల్

వచ్చేది 'జన్మభూమి' బడ్జెట్!

- జన్మభూమిలో వినతులే ఆధారం
- శాఖలవారీగా బడ్జెట్ కేటాయింపు: సీఎం

అమరావతి, జనవరి 8 (ఆంధ్రజ్యోతి): జన్మభూమి ఫిర్యాదులను శాఖలవారీగా విశ్లేషించాలని, వాటిని బట్టే ఆయా శాఖలకు రాబోయే బడ్జెట్‌లో కేటాయింపులు ఉంటాయని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. సంపద ఎంత ముఖ్యమో సమాజంలో సఖ్యత కూడా అంతే ముఖ్యమని అన్నారు. జన్మభూమి-మా ఊరు, నీరు-ప్రగతిపై సోమవారం సీఎం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉమ్మడి కుటుంబాల ప్రాధాన్యం గురించి ప్రజలను చైతన్యపరచాలని అధికారులను కోరారు. మూడోవిడత రుణమాఫీ నిధులను 3 రోజుల్లో రైతులకు అందించాలని అధికారులను ఆదేశించారు. రైతు సాధికార సంస్థకు వచ్చిన ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలన్నారు. మన రాష్ట్రానికి సన్‌రైజ్ స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అని పేరని, దాన్ని సార్థకం చేసేందుకే సోలార్ విద్యుత్తును పెద్ద ఎత్తున ఉత్పత్తి చేస్తున్నామన్నారు. ఉన్న జలవనరులను సద్వినియోగం చేసుకోవాలని, తక్కువ నీటితో ఎక్కువ వ్యవసాయం జరగాలని, అంతర్జాతీయ స్థాయిలో అత్యధిక ఉత్పాదకత సాధించాలని సీఎం ఆకాంక్షించారు. రబీ సీజన్‌లో పంటరుణాల పంపిణీ 50 శాతం మాత్రమే జరిగిందని, కర్నూలు, శ్రీకాకుళం, విజయనగరంలో పంటరుణాల పంపిణీని మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. అనంతపురంలో కౌలురైతులకు మరిన్ని రుణాలు ఇవ్వాలని కోరారు. పాడి పరిశ్రమ ద్వారా ప్రస్తుతం వస్తున్న రాబడిని రూ.60 వేలకోట్ల నుంచి 2022 నాటికి రూ. లక్ష కోట్లకు పెంచాలని సూచించారు. ఉల్లి, నిత్యావసరాల ధరలకు కళ్లెం వేసి, దళారుల బెడదను అడ్డుకోవాలని ఆదేశించారు. ధరల పెరుగుదలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేశ్ కుమార్ వెంటనే సమీక్ష నిర్వహించి తనకు వివరాలు అందజేయాలని కోరారు. సంక్రాంతిని దృష్టిలో ఉంచుకుని రైతు బజార్లలో అన్ని సరుకులు చౌకధరలకు లభించేలా చూడాలన్నారు. జన్మభూమిలో ఉత్తమ పనితీరు కనబరిచిన వారికి 19న రాష్ట్రస్థాయిలో సత్కరిస్తామని, 11, 12 తేదీల్లో మండల, జిల్లా స్థాయిలో సత్కారాలు జరుగుతాయన్నారు.

56 వేల సభలు.. 36 లక్షల మంది హాజరు

- సమారు 7 లక్షల వినతులు
- 65 వేల పింఛన్ల పంపిణీ
- రేషన్ కార్డులు.. 1,14,098
- చంద్రన్న బీమాపై అత్యధిక సంతృప్తి
- ఆరు రోజులుగా జన్మభూమి తీరు

అమరావతి, జనవరి 8 (ఆంధ్రజ్యోతి): 'జన్మభూమి-మా ఊరు' మొదలై సోమవారానికి ఆరు రోజులు పూర్తయింది. ఈ ఆరు రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా జరిగిన 56,473 గ్రామ సభలకు 36,18,754 మంది హాజరయ్యారు. సుమారు 7 లక్షల (6,96,656) ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజల సంతృప్తి స్థాయిపై రాష్ట్రప్రభుత్వం ప్రతిరోజూ అభిప్రాయాలు సేకరిస్తోంది. రియల్ టైమ్ గవర్నెన్స్ ఆధ్వర్యంలో 1100 ద్వారా ఆ పని చేస్తోంది. నిత్యం 15 లక్షల మందికి ఫోన్ చేసి పలు అంశాలపై వారి అభిప్రాయాలను సర్వే రూపంలో అడుగుతున్నారు. చంద్రన్న బీమా పథకంపై ప్రజల్లో ఎక్కువ శాతం సంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ పథకం ప్రయోజనాలు సక్రమంగా, సకాలంలో అందుతున్నాయని 71 శాతం మంది సానుకూలంగా జవాబిచ్చారు. తర్వాత పింఛన్లు, రేషన్ కార్డుల పంపిణీపై అత్యధిక సంతృప్తి వ్యక్తమైంది. కాగా.. ఆరోరోజు జన్మభూమిలో అన్ని జిల్లాలకు సీ గ్రేడ్ మాత్రమే వచ్చింది. మండలాల వారీ చూస్తే ఏ గ్రేడ్‌లో ఉన్నవి రోజుకు 40కి మించడం లేదు. తొలిరోజు నుంచి ఆరోరోజు వరకు తీసుకుంటే ఒక్క కృష్ణా జిల్లా మాత్రమే రెండ్రోజుల పాటు బీ గ్రేడ్‌లో నిలిచింది. మిగతా అన్ని జిల్లాలు అన్ని రోజుల్లో సీ గ్రేడ్‌లోనే ఉన్నాయి. కొత్త రేషన్‌కార్డులు, ఫింఛన్లు, ఇళ్ల స్థలాల పంపిణీలో కృష్ణా జిల్లానే ముందంజలో ఉంది. సమస్యల పరిష్కారంలో కూడా ఆ జిల్లానే ముందంజలో ఉంది. గ్రామసభల్లో అత్యధిక జనం పాల్గొన్న జిల్లా తూర్పుగోదావరి కాగా.. అత్యల్పంగా పాల్గొన్న జిల్లా శ్రీకాకుళం. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల్లో సమస్యల పరిష్కారం సంతృప్తికరంగా ఉంది. ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేసిన సమస్యలను మళ్లీ సంబంధిత అధికారులకు పంపిస్తున్నారు.

వినతుల వెల్లువ: పరకాల

జన్మభూమికి జనం నుంచి పెద్దఎత్తున వినతులు వస్తున్నాయని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పరకాల ప్రభాకర్ సచివాలయంలో విలేకరులకు తెలిపారు. '6 రోజుల్లో 11,060 వైద్య శిబిరాలను నిర్వహించగా.. 8,41,858 మంది వైద్యసేవలు పొందారు. 29,346 వేల మందికి కళ్ల జోళ్లు పంపిణీ చేశాం. సాంస్కృతిక కార్యక్రమాల్లో 1,32,867 మంది బహుమతులు అందుకున్నారు. సోమవారం 32,005 వినతులు అందాయి. 1,64,139 మంది ప్రజలు సభలకు హాజరయ్యారు. ఈ ఒక్క రోజే 5724 రేషన్ కార్డులు, 3438 పెన్షన్లు, 1252 కళ్లజోళ్లు, 1686 ఇళ్ల పట్టాలు, 2660 పనిముట్లు పంపిణీ చేశాం. గ్రామ సభల్లో సమస్యల పరిష్కారం ఎలా ఉందో ఐవీఆర్ఎస్ ద్వారా ప్రజాభిప్రాయం తెలుసుకుంటాం' అని చెప్పారు. 50 శాతం కన్నా తక్కువ మార్కులున్న జిల్లాలకు సీ గ్రేడ్.. 50-70 మార్కుల కన్నా ఎక్కువ ఉన్నవాటికి బీ గ్రేడ్ ఇస్తున్నట్లు తెలిపారు. 70-100 మార్కులు ఉన్న వారికి ఏ గ్రేడ్ ఇస్తున్నట్లు చెప్పారు. ఏ సమస్యను ఎప్పటిలోగా పరిష్కరించాలో కార్యాచరణ సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారని వెల్లడించారు.

బాబు తలెక్కడ పెట్టుకుంటారు?

- ప్రధాని అపాయింట్‌మెంట్ కోసం సాగిలపడ్డారు: రఘువీరా



పాదయాత్రలో రఘువీరారెడ్డి తదితరులు

కొవ్వూరు, జనవరి 8: ప్రధాని మోదీ ఏడాదిపాటు సీఎం చంద్రబాబుకు నాయుడికి అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడంపై తల ఎక్కడ పెట్టుకుంటారని పీసీసీ అధ్యక్షుడు ఎన్.రఘువీరారెడ్డి ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టు కోసం కాంగ్రెస్ ఉద్యమం చేపట్టడంతో ముఖ్యమంత్రి తన పార్టీ నాయకులను పంపి.. ఢిల్లీలో ప్రధాని అపాయింట్‌మెంట్ కోసం సాగిలపడుతున్నారని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతూ చేపట్టిన మహా పాదయాత్ర సోమవారం రెండో రోజు కొవ్వూరులో ప్రారంభమైంది. ఈ సందర్భంగా రఘువీరారెడ్డి మాట్లాడుతూ.. చంద్రబాబు పోలవరం ప్రాజెక్టుపై పెట్టిన సభకు.. పాఠశాలలకు సెలవులిచ్చి పశ్చిమగోదావరివ్యాప్తంగా బస్సుల్లో మహిళలను తరలించడం సిగ్గుచేటన్నారు. ఈ ప్రాజెక్టు తన గుండెకాయని చంద్రబాబు అనడాన్ని ఆక్షేపించారు. ఈ ప్రాజెక్టు కాంగ్రెస్ పార్టీ మానస పుత్రికని చెప్పారు.

ఒక్క హామీ అమలు చేయలేదు

- ఈ దఫా కిలో బంగారం ఇస్తానంటాడు.. బెంజి కారు ఇస్తాననీ హామీ ఇస్తాడు
- పాదయాత్రలో బాబుపై జగన్ ధ్వజం



పూతలపట్టు సభలో ప్రసంగిస్తున్న జగన్

చిత్తూరు, జనవరి 8: గత ఎన్నికలప్పుడు చంద్రబాబు ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో ఇంటికి కిలో బంగారం, ఒక బెంజికారు కొనిస్తానని కూడా హామీ ఇస్తాడని ఎద్దేవా చేశారు. పాదయాత్రలోభాగంగా చిత్తూరు జిల్లా పూతలపట్టులో జరిగిన సభలో జగన్ మాట్లాడారు. 'సీఎం సింగపూర్‌కు పోతే ఏపీని సింగ్‌పూర్ చేస్తానంటాడు.. జపాన్‌పోతే జపాన్‌లా చేస్తానంటాడు.. కింది స్థాయిలో జన్మభూమి కమిటీలు దోచుకుంటుంటే.. పైస్థాయిలో మంత్రుల నుంచి సీఎం వరకు కాంట్రాక్టు పనులిచ్చి కమీషన్లు తీసుకుంటున్నారు' అని ఆరోపించారు. చిత్తూరు జిల్లా మొరవపాటూరు నుంచి సోమవారం 56వ రోజు పాదయాత్ర మొదలుపెట్టారు. కొండారెడ్డిపల్లి, తలుపులపల్లి మీదుగా పూతలపట్టు చేరుకున్నారు. అక్కడ సభ అనంతరం సమనత్తం మీదుగా అనంతాపురం చేరుకున్నారు. మొత్తం 12.2 కిలోమీటర్లు నడిచారు.

ఆర్థిక క్రమశిక్షణ ఇదేనా?

- 270 రోజులు ఓవర్ డ్రాఫ్ట్‌కు వెళతారా ?
- ఆర్థిక శాఖపై పీఏసీ చైర్మన్ రాజేంద్రనాథ్‌రెడ్డి ఆగ్రహం

అమరావతి, జనవరి 8 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఆర్థిక క్రమశిక్షణ ఎక్కడా కన్పించడం లేదని, 365 రోజుల్లో 270 రోజులు ఓవర్ డ్రాఫ్ట్‌లో ఉన్నారని, ప్రతి రోజూ రూ.2000 కోట్ల నగదు నిల్వలు ఉండాలని రిజర్వు బ్యాంకు మార్గదర్శకాల్లో ఉన్నా.. ఏ మాత్రం పట్టించుకోవడం లేదంటూ ఆర్థిక శాఖపై ప్రజా పద్దుల కమిటీ (పీఏసీ) చైర్మన్ బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ కమిటీ హాల్‌లో ఆర్థిక శాఖకు సంబంధించి ఆడిట్ అభ్యంతరాలపై సోమవారం పీఏసీ సమీక్ష జరిపింది. ఆర్థిక శాఖ కార్యదర్శి రవిచంద్ర ఈ సమావేశానికి హాజరు కాలేదు. తమకు ఇతర సమావేశాలు ఉన్నందున రాలేకపోతున్నానని సమాచారం అందించారు. దీనిపై చైర్మన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 2015-16లో 30,000 కోట్ల ఓవర్ డ్రాఫ్ట్ ఉందని.. 365 రోజుల్లో 270 రోజులు ఓవర్ డ్రాఫ్ట్‌లో ఎందుకు ఉంటున్నారని అధికారులను ప్రశ్నించారు. ఆర్థిక శాఖ అధికారుల తీరుపట్ల అకౌంటెంట్ జనరల్ అధికారులూ అసంతృప్తి వ్యక్తం చేశారు. దీన్ని కాగ్ నివేదికలో పొందుపరుస్తామని హెచ్చరించారు. కాగా.. మంగళవారం కూడా పీఏసీ సమావేశం జరగనున్నది.

ఆంధ్రజ్యోతి

స్పోర్ట్స్

15

విజయవాడ • మంగళవారం 9 జనవరి 2018

రాహుల్ ఇక ఇంటర్నేషనల్ మాస్టర్



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): తెలంగాణకు చెందిన పెద్ది రాహుల్ శ్రీవాత్సవ్ ఇంటర్నేషన్ మాస్టర్ అయ్యాడు. ఇటలీలోని వెనిస్‌లో వెర్గానీ కప్ సందర్భంగా అతడు మూడో ఇంటర్నేషనల్ మాస్టర్ (ఐఎం) నార్మ్ దక్కించుకున్నాడు. అంతకుముందు.. తొలి ఐఎం నార్మ్‌ను లాత్వియాలో జరిగిన టోర్నీలో, రెండో నార్మ్‌ను నెదర్లాండ్స్‌లో గ్రోనిన్జన్ టోర్నీలో అందుకున్నాడు. ఇటలీ టోర్నీలో రాహుల్ 2400 ఎలో రేటింగ్ పాయింట్లనూ దాటాడు. తద్వారా ప్రతిష్ఠాత్మక ఇంటర్నేషనల్ మాస్టర్ నార్మ్‌కు అర్హుడయ్యాడు. మేడ్చల్ జిల్లా కొంపల్లికి చెందిన శ్రీవాత్సవ్ 15 ఏళ్ల 9 రోజులకు ఐఎం అయ్యాడు. తద్వారా రాహుల్ తెలంగాణలో అతిపిన్న ఐఎంగా ఖ్యాతి గడించాడు. దేశంలో మూడో, ప్రపంచంలో తొమ్మిదో పిన్న వయస్కుడైన ఐఎంగా నిలిచాడు.

ఢిల్లీ క్రికెట్ పెద్దల నిర్వాకం

టాప్ స్కోరర్‌ను తప్పించి..
పప్పు కుమారుడిని ఎంపిక చేసి..



సర్తాక్ రంజన్



పప్పూ యాదవ్

న్యూఢిల్లీ: పప్పు యాదవ్.. బిహార్‌కు చెందిన వివాదాస్పద రాజకీయ నేత, లోక్‌సభ సభ్యుడు. ప్రస్తుతం ఆయన పేరు ఢిల్లీ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ (డీడీసీఏ) వర్గాల్లో మార్మోగుతోంది. కారణం.. పప్పుయాదవ్ కుమారుడు సర్తాక్ రంజన్‌ను ఢిల్లీ టీ20 జట్టుకు ఎంపిక చేయడమే. ఈ సీజన్‌లో ఒక్క మ్యాచూ ఆడని సర్తాక్‌ను అతుల్‌వాసన్, హరి గిద్వానీ, రాబిన్‌సింగ్ జూనియర్‌లతో కూడిన డీడీసీఏ సెలెక్షన్ కమిటీ టీ20 జట్టుకు ఎంపిక చేయడం దుమారం రేపుతోంది. అంతేకాదు..అండర్-23 జట్టులో టాప్ స్కోరర్ అయిన హితేన్ దలాల్‌ను ఆ టీమ్ రిజర్వ్‌గా ఎంపిక చేయడంపైనా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ రంజీ సీజన్‌కు ప్రకటించిన ఢిల్లీ ప్రాబబుల్స్‌లోనూ సర్తాక్‌కు స్థానం కల్పించారు. కానీ అతడేమో హఠాత్తుగా ప్రాబబుల్స్ నుంచి వైదొలిగాడు. సర్తాక్‌కు క్రికెట్‌పై ఆసక్తిలేదని, బాడీబిల్డర్‌గా మారేందుకే ప్రాబబుల్స్ నుంచి తప్పుకొన్నాడని అప్పట్లో వార్తలు వచ్చాయి. అలాగే..సర్తాక్ మానసిక సమస్యలతోనూ బాధపడ్డాడు. తమ ఎంపికను సెలెక్టర్ అతుల్ వాసన్ సమర్థించుకోవడం గమనార్హం. మానసిక సమస్యలనుంచి సర్తాక్ బయటపడడంతో ఢిల్లీ అండర్-23 జట్టుకు స్టాండ్‌బైగా ఎంపిక చేశామన్నాడు. రెండు నెలలపాటు అతడిని పరిశీలించిన తర్వాతే జట్టులోకి తీసుకున్నామన్నాడు.



దక్షిణాఫ్రికా ఆటగాళ్ల విజయానందం


బౌన్స్‌పై బొక్కబోర్లా

భారత్ ఎదుట 208 పరుగుల లక్ష్యం.. పైగా ఈ స్వల్ప ఛేదనకు ఒకటిన్నర రోజుల సమయం.. ఆహా.. ఇంకేముంది.. చారిత్రక సిరీస్ విజయానికి తొలి అడుగు అద్భుతంగా పడినట్టే..! అని భారత అభిమానులు ఆశలపల్లకిలో తేలిపోయారు. ఇందుకు తగ్గట్టే కోహ్లీ సేన కూడా తెగ తొందరపడింది.. అయితే పరుగులు తీసేందుకు కాదు, పెవిలియన్ చేరుకునేందుకు..!!

సఫారీ పేస్ త్రయం ఫిలాండర్, రబాడ, మోర్కెల్ నిప్పులు చెరిగే బంతులకు మనోళ్ల దగ్గర సమాధానమే లేకుండా పోయింది. ప్రపంచ నెంబర్‌వన్ జట్టు ఆటగాళ్లకు కాస్త నిలదొక్కుకోవాలనే ఓపిక లేకుండా పోయింది.

టపటపా వికెట్లు పడుతున్న దశలో తొలి ఇన్నింగ్స్ హీరో పాండ్యా అయినా ఆదుకుంటాడేమో అనుకున్నా, అతడూ ఒక్క పరుగుకే వెనుదిరిగాడు. దీంతో బౌన్సీ పిచ్ అంటే మాకు బెరుకే అంటూ మనోళ్లు తొలి టెస్టును నాలుగు రోజుల్లోనే ముగించాల్సి వచ్చింది. అంతకుముందు భారత బౌలర్ల అద్భుత ప్రదర్శనకు సఫారీ బ్యాట్స్‌మెన్ కూడా విలవిల్లాడారు. తమ ఓవర్‌నైట్ స్కోరుకు మరో 65 రన్స్ మాత్రమే జోడించి మిగతా 8 వికెట్లను కోల్పోయారు.

కానీ, చివరకు భారత్‌కు నిరాశ తప్పలేదు. అయితే సీమింగ్ పిచ్‌పై రాజ్యమేలిన ఇరు జట్ల పేసర్లు ఒక్కరోజే 18 వికెట్లను పడగొట్టడం విశేషం.



కోహ్లీ (28)

1 — రెండు ఇన్నింగ్స్‌లో నలుగురు భారత పేసర్లు కనీసం ఓ వికెట్ చొప్పున సాధించడం ఇదే తొలిసారి.

- భారత బ్యాట్స్‌మెన్ ఘోర వైఫల్యం ● బౌలర్ల శ్రమ వృథా ● తొలి టెస్టులో ఓటమి
- ఫిలాండర్ విజృంభణ ● దక్షిణాఫ్రికా రెండో ఇన్నింగ్స్ 130 ● భారత్ 135

కేప్‌టౌన్: తొలి ఇన్నింగ్స్‌లో భారత్ చేసిన స్కోరు 209. దక్షిణాఫ్రికాపై తొలి టెస్టు విజయానికి రెండో ఇన్నింగ్స్‌లో చేయాల్సిన పరుగులు 208. అప్పుడు పాండ్యా ఆడినట్టుగా ఒక్క బ్యాట్స్‌మన్ కుదురుకున్నా ఈ స్వల్ప లక్ష్యాన్ని అందుకునేదేమో! చివర్లో భువనేశ్వర్ అండతో అశ్విన్ (53 బంతుల్లో 5 ఫోర్లతో 37) పోరాటం చిన్నఆశ కలిగించినా అది అత్యాశే అయింది. దీంతో 42.4 ఓవర్లలో తమ రెండో ఇన్నింగ్స్‌లో 135 పరుగులు మాత్రమే చేసిన భారత్.. 72 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. అంతకుముందు ప్రొటీస్ తమ రెండో ఇన్నింగ్స్‌లో 41.2 ఓవర్లలో 130 పరుగులకు ఆలౌటైంది. డివిల్లీర్స్ (50బంతుల్లో 35) టాప్‌స్కోరర్. బుమ్రా, షమిలకు మూడేసి వికెట్లు.. భువీ, పాండ్యాలకు రెండేసి వికెట్లు దక్కాయి. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ ఫిలాండర్‌కు దక్కింది.

దెబ్బతీసిన బ్యాటింగ్: స్వల్ప లక్ష్యం ముందున్నా భారత బ్యాట్స్‌మెన్ దారుణంగా తడబడ్డారు. క్రీజులో కాసేపైనా నిలవలేకపోయారు. ఆఖర్లో అశ్విన్ కాస్త వికెట్ల పతనాన్ని ఆపాడు.. లేదంటే ఓటమి మరింత దారుణంగా ఉండేది. సీమ్‌తో పాటు బంతి బౌన్స్ కూడా అవుతుండడంతో సఫారీ పేసర్లు రెచ్చిపోయారు. ఆరంభంలో ధవన్ (16) ధాటిగా ఆడినా విజయ్ (13) ఫిలాండర్ బంతులను ఎదుర్కొనేందుకు ఇబ్బందిపడ్డాడు. రెండుసార్లు డీఆర్ఎస్ ద్వారా లైఫ్ లభించినా వినియోగించుకోలేకపోయాడు. 8వ ఓవర్‌లో ఫిలాండర్‌కే దొరికిపోయాడు. కొద్దిసేపటికే ధవన్‌ను మోర్కెల్ అవుట్ చేశాడు. నాలుగు ఓవర్ల తర్వాత పుజారా(4) కూడా నిరాశపరచగా, కోహ్లీ (28), రోహిత్ (10) కొద్దిసేపు పోరాడారు. అయితే డ్రింక్స్ విరామం తర్వాత మరోసారి ఫిలాండర్ తన సీమ్ దెబ్బ రుచి చూపించడంతో కోహ్లీ ఎల్బీగా వెనుదిరిగాడు. ఆ తర్వాత వరుస విరామాల్లో వికెట్లను కోల్పోవడానికి తోడు పాండ్యా కూడా విఫలమవడంతో భారత్ 82 రన్స్‌కే 7వికెట్లు కోల్పోయింది. టీ బ్రేక్ అనంతరం అశ్విన్, భువనేశ్వర్ (13) బౌలర్ల సహనాన్ని పరీక్షించారు. కానీ ఫిలాండర్ ఫినిషింగ్ టచ్ ఇస్తూ నాలుగు బంతుల వ్యవధిలో చివరి మూడు వికెట్లను పడగొట్టాడు.

బౌలర్లు భళా..: తొలిసెషన్‌లో షమి, బుమ్రా సీమ్‌ను సద్వినియోగం చేసుకుంటూ రెచ్చిపోయారు. వీరితో పాటు భువీ చెలరేగడంతో 65/2 ఓవర్‌నైట్‌స్కోరుతో నాలుగోరోజు రెండోఇన్నింగ్స్ కొనసాగించిన సఫారీ జట్టు.. తొలిసెషన్ ముగిసేలోపే మరో 65 రన్స్‌కు మిగతా 8వికెట్లను కోల్పోయింది. రెండో ఓవర్‌లోనే ఆమ్లా (4) వికెట్ తీసిన షమీ.. నాలుగు ఓవర్ల తర్వాత రబాడ (5)ను కూడా అవుట్ చేశాడు. ఇక కెప్టెన్ డు ప్లెసిస్ (0), డి కాక్ (8)లను బుమ్రా వెనక్కిపంపడంతో ఆ జట్టు 92 రన్స్‌కే 6వికెట్లు కోల్పోయింది. మరోవైపు డివిల్లీర్స్ ఒంటరి పోరాటం చేస్తూ స్కోరును పెంచేందుకు ప్రయత్నించినా సహకారం కరువైంది. చివర్లో భువీ.. కేశవ్ (15), మోర్నీ మోర్కెల్ (2)లను సాగనంపగా ఆఖరి వికెట్‌గా డివిల్లీర్స్‌ను బుమ్రా అవుట్ చేయడంతో వారి ఇన్నింగ్స్ ముగిసింది. అయితే గాయం కారణంగా సిరీస్‌కు దూరమైనట్టుగా ప్రకటించిన స్టెయిన్ (0)ను కూడా చివరి బ్యాట్స్‌మన్‌గా బరిలోకి దించడం ఆశ్చర్యపరిచింది.



ధోనీని దాటేసిన సాహా

విదేశీ గడ్డపై ఓ టెస్టులో అత్యధిక క్యాచ్‌లు అందుకున్న భారత వికెట్ కీపర్‌గా వృద్ధిమాన్ సాహా సరికొత్త చరిత్ర సృష్టించాడు. ప్రస్తుత తొలి టెస్టులో సాహా ఏకంగా పది క్యాచ్‌లు అందుకోవడం విశేషం. తొలి ఇన్నింగ్స్‌లో ఐదు క్యాచ్‌లు తీసుకున్న తను రెండో ఇన్నింగ్స్‌లోనూ విశేషంగా రాణించి మరో ఐదు క్యాచ్‌లు పట్టేశాడు. అయితే ఈక్రమంలో అతడు ఎంఎస్ ధోనీ రికార్డును అధిగమించాడు. 2014లో ఆస్ట్రేలియాతో జరిగిన మెల్‌బోర్న్ టెస్టులో తను తొమ్మిది క్యాచ్‌లు తీసుకున్నాడు. ధోనీ టెస్టు కెరీర్‌లో అదే చివరి టెస్టు.

స్కోరు బోర్డు

దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్: 286
భారత్ తొలి ఇన్నింగ్స్: 209

దక్షిణాఫ్రికా రెండో ఇన్నింగ్స్: మర్‌క్రామ్ (సి) భువనేశ్వర్ (బి) పాండ్యా 34; ఎల్గర్ (సి) సాహా (బి) పాండ్యా 25; రబాడ (సి) కోహ్లీ (బి) షమి 5; ఆమ్లా (సి) రోహిత్ (బి) షమి 4; డివిల్లీర్స్ (సి) భువనేశ్వర్ (బి) బుమ్రా 35; డు ప్లెసిస్ (సి) సాహా (బి) బుమ్రా 0; డి కాక్ (సి) సాహా (బి) బుమ్రా 8; ఫిలాండర్ (ఎల్బీ) షమి 0; కేశవ్ (సి) సాహా (బి) భువనేశ్వర్ 15; మోర్కెల్ (సి) సాహా (బి) భువనేశ్వర్ 2; స్టెయిన్ నాటౌట్ 0; **ఎక్స్‌ట్రాలు 2; మొత్తం: 41.2 ఓవర్లలో 130 ఆలౌట్. వికెట్ల పతనం:** 1-52, 2-59, 3-66, 4-73, 5-82, 6-92, 7-95, 8-122, 9-130, 10-130. **బౌలింగ్:** భువనేశ్వర్ 11-5-33-2; బుమ్రా 11.2-1-39-3; షమి 12-3-28-3; పాండ్యా 6-0-27-2; అశ్విన్ 1-0-3-0.

భారత్ రెండో ఇన్నింగ్స్: విజయ్ (సి) డివిల్లీర్స్ (బి) ఫిలాండర్ 13; ధవన్ (సి-సబ్) మోరిస్ (బి) మోర్కెల్ 16; పుజారా (సి) డికాక్ (బి) మోర్కెల్ 4; కోహ్లీ (ఎల్బీ) ఫిలాండర్ 28; రోహిత్ (బి) ఫిలాండర్ 10; సాహా (ఎల్బీ) రబాడ 8; పాండ్యా (సి) డివిల్లీర్స్ (బి) రబాడ 1; అశ్విన్ (సి) డి కాక్ (బి) ఫిలాండర్ 37; భువనేశ్వర్ నాటౌట్ 13; షమి (సి) డు ప్లెసిస్ (బి) ఫిలాండర్ 4; బుమ్రా (సి) డు ప్లెసిస్ (బి) ఫిలాండర్ 0; **ఎక్స్‌ట్రాలు 1; మొత్తం: 42.4 ఓవర్లలో 135 ఆలౌట్. వికెట్ల పతనం:** 1-30, 2-30, 3-39, 4-71, 5-76, 6-77, 7-82, 8-131, 9-135, 10-135. **బౌలింగ్:** ఫిలాండర్ 15.4-42-6; మోర్కెల్ 11-1-39-2; రబాడ 12-2-41-2; కేశవ్ 4-1-12-0.

భారత్-ఆసీస్ మ్యాచ్ రద్దు

● అంధుల ప్రపంచకప్

దుబాయ్: భారత్-ఆస్ట్రేలియా జట్ల మధ్య సోమవారం ఇక్కడ జరగాల్సిన అంధుల ప్రపంచకప్ క్రికెట్ మ్యాచ్ భారీ వర్షం కారణంగా రద్దయింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న ఆసీస్ మూడు ఓవర్లలో 3 వికెట్లకు 26 పరుగులతో ఉన్న దశలో వర్షం ముంచెత్తింది. దాంతో మ్యాచ్‌ను రద్దు చేసి రెండు జట్లకు చెరో పాయింట్ కేటాయించారు. లాహోర్‌లో జరిగిన మరో మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌పై పాకిస్థాన్ నెగ్గింది. 208 పరుగుల లక్ష్యాన్ని 40 ఓవర్లకుగాను పాక్ 17 ఓవర్లలోనే ఛేదించింది. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ బదార్ మునీర్ 145 పరుగులు చేశాడు.

ఫుట్‌బాలర్‌గా బోల్ట్!



పారిస్: అథ్లెటిక్స్‌కు గుడ్‌బై చెప్పిన స్ప్రింట్ దిగ్గజం ఉస్సేన్ బోల్ట్ ఇక సాకర్‌లో తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నాడు. ఎప్పటికైనా ప్రొఫెషనల్ ఫుట్‌బాలర్‌గా ఎదగాలన్న తన కలను సాకారం చేసుకునే క్రమంలో భాగంగా బోల్ట్.. జర్మనీలో టాప్ ఫుట్‌బాల్ క్లబ్ అయిన బోరుస్యా డార్ట్‌మండ్ జట్టు ఎంపిక కోసం ట్రయల్స్‌కు హాజరవుతున్నాడు. 'మార్చిలో నేను డార్ట్‌మండ్ జట్టు ట్రయల్స్‌కు వెళుతున్నాను. ఆ ట్రయల్స్‌లో ప్రదర్శనతో నా సాకర్ కెరీర్ ఎలాంటి మలుపులు తిరుగుతుందన్నది తెలిసిపోతుంది' అని 31ఏళ్ల బోల్ట్ చెప్పుకొచ్చాడు. తన ఫేవరెట్ సాకర్ జట్టు మాంచెస్టర్ యునైటెడ్ తరపున ఆడాలన్నది కోరికని బోల్ట్ వెల్లడించాడు.



ప్రొ రెజ్లింగ్ లీగ్ నేటినుంచే

న్యూఢిల్లీ: ప్రొ రెజ్లింగ్ లీగ్ మూడో సీజన్ వచ్చేసింది. మంగళవారం నుంచి జరిగే ఈ కుస్తీ లీగ్‌లో 'పట్టు' పట్టేందుకు రెజ్లర్లంతా సిద్ధంగా ఉన్నారు. మొత్తం 18 రోజుల పాటు జరిగే లీగ్‌లో ఆరుజట్లు పోటీపడుతున్నాయి. ఒలింపిక్ స్టయిల్ గ్రీకో రోమన్ ఫార్మాట్‌లో జరిగే ఈ మెగా లీగ్‌లో ఒలింపిక్ పతక విజేతలు సుశీల్ కుమార్, సాక్షి మాలిక్ సహా వినేశ్ ఫోగట్‌లాంటి భారత స్టార్లు బరిలోకి దిగుతున్నారు. వీరికి తోడు హెలెన్ మారోలిస్ (అమెరికా), రోస్లాన్ రొమనోవ్ (రష్యా)లాంటి విదేశీస్టార్లు పోటీలో ఉండడం లీగ్‌కు స్పెషల్ అట్రాక్షన్ కానుంది. మంగళవారం జరిగే తొలి పోరులో ఢిల్లీ సుల్తాన్స్, ముంబై మహారథి జట్లు అమీతుమీ తేల్చుకోనున్నాయి. మ్యాచ్‌లన్నీ న్యూఢిల్లీలోని సిరిఫోర్ట్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరగనున్నాయి.

సుశీల్ రెచ్చగొట్టి కొట్టించాడు



న్యూఢిల్లీ: ఇటీవల కామన్వెల్త్ క్రీడల సెలెక్షన్ ట్రయల్స్ సందర్భంగా స్టార్ రెజ్లర్ సుశీల్ కుమార్ మద్దతుదారులు తనపై చేయిచేసుకోవడంపై సహచర రెజ్లర్ ప్రవీణ్ రాణా తీవ్రంగా స్పందించాడు. సుశీలే స్వయంగా అతని మద్దతుదారులను రెచ్చగొట్టి తనపై దాడి చేయించాడని రాణా ఆరోపించాడు. 'సెమీస్ బౌట్ ముగిసిన వెంటనే సుశీల్.. తన మద్దతుదారులను నాపైకి ఉసిగొల్పాడు. అతను (రాణా) ఇక్కడే ఉన్నాడు చూసుకోండి అని చెప్పి గదిలోకి వెళ్లిపోయాడు. దగ్గరుండి మరీ ఇలా చేయించడం దారుణం. ఆ రోజు దాడిలో నా సోదరుని తలపై కుర్చీతో దాడి చేశారు. అతనిప్పుడు హాస్పిటల్‌లో చికిత్స తీసుకుంటున్నాడు' అని రాణా తెలిపాడు.

ఆంధ్ర పరాజయం

● ముస్తాక్ అలీ ట్రోఫీ టీ 20



దినేష్ కార్తీక్ (57)

విశాఖపట్నం (స్పోర్ట్స్): సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ టీ-20 టోర్నీ (సౌత్‌జోన్)లో ఆతిథ్య ఆంధ్ర జట్టు తొలి మ్యాచ్‌లో పరాజయం చవిచూసింది. ఇక్కడ సోమవారం జరిగిన ఈ మ్యాచ్‌లో తమిళనాడు ఏడు వికెట్లతో ఆంధ్రను ఓడించింది. దినేష్ కార్తీక్ ధాటిగా ఆడి హాఫ్ సెంచరీ (57) చేయడంతో 120 పరుగుల లక్ష్యాన్ని మరో 32 బంతులు మిగిలి ఉండగానే చేరుకుంది. అంతకుముందు టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న ఆంధ్ర జట్టులో రికీ భుయ్ 25 పరుగులు చేయగా, అశ్విన్ (0), కెప్టెన్ హనుమ విహారి (5) విఫలమయ్యారు. అయితే మహ్మద్ ఖాన్ వేగంగా ఆడి 20 బంతుల్లో 20 పరుగులు చేయడంతో ఆంధ్ర 119 పరుగుల గౌరవప్రద స్కోరు చేయగలిగింది. విజయనగరంలో జరిగిన మరో మ్యాచ్‌లో హైదరాబాద్ (168/5) 10 పరుగులతో కేరళ (158/7)పై గెలుపొందింది. విశాఖలో జరిగిన ఇంకో మ్యాచ్‌లో కర్ణాటక..గోవాపై నెగ్గింది.

భారత హాకీ జట్టులో శ్రీజేష్

న్యూఢిల్లీ: న్యూజిలాండ్‌లో జరిగే నాలుగు దేశాల హాకీ టోర్నమెంట్‌లో పాల్గొనే భారత జట్టులో గోల్‌కీపర్ శ్రీజేష్‌కు చోటు దక్కింది. ఈనెల 17నుంచి న్యూజిలాండ్‌లోని టౌరంగ, హామిల్టన్ నగరాలలో జరిగే ఈ టోర్నీలో భారత జట్టు బెల్జియం, జపాన్, న్యూజిలాండ్‌లతో తలపడనున్నది. భారత జట్టుకు 25 ఏళ్ల మన్‌ప్రీత్ సింగ్ నాయకత్వం వహించనున్నాడు. మోకాలి గాయం కారణంగా గత ఎనిమిది నెలలుగా శ్రీజేష్ ఆటకు దూరంగా ఉన్నాడు. తిరిగి జట్టులో స్థానం పొందడం ఆనందంగా ఉందని శ్రీజేష్ తెలిపాడు. అనుభవజ్ఞులు, యువ ఆటగాళ్లతో జట్టు సమతుల్యంగా ఉందన్నాడు. మెరుగైన జట్లను ఓడించగల సామర్థ్యం భారత్‌కు ఉందని కోచ్ జోర్డ్ మారిన్ తెలిపాడు. న్యూజిలాండ్ పర్యటనను కామన్వెల్త్ క్రీడలకు సన్నాహకంగా ఉపయోగించుకుంటామన్నాడు.

సెమీస్ చేరువలో సింధు బృందం



చెన్నై: పీవీ సింధు సారథ్యంలోని చెన్నై స్మాషర్స్ ప్రీమియర్ లీగ్ బ్యాడ్మింటన్‌లో సెమీఫైనల్‌కు చేరువైంది. సోమవారం సొంతగడ్డపై చివరి మ్యాచ్ ఆడిన చెన్నై 3-2 ఆధిక్యంతో బెంగళూరు బ్లాస్టర్స్‌ను ఓడించింది. తమ ట్రంప్ మ్యాచ్‌తోపాటు ప్రత్యర్థి ట్రంప్ మ్యాచ్‌ను కూడా నెగ్గడం చెన్నై విజయావకాశాలను రెట్టింపు చేసింది. తొలుత బెంగళూరు ట్రంప్ మ్యాచైన పురుషుల డబుల్స్‌లో యాంగ్ లీ-సుమిత్ రెడ్డి జోడీ 8-15, 15-14, 15-13తో బెంగళూరు జంట బే-రంగ్‌ను ఓడించింది. ఆ తర్వాత చెన్నై ట్రంప్ మ్యాచైన మహిళల సింగిల్స్‌లో సింధు 15-9, 15-14తో గ్లిమోర్‌ను చిత్తుచేసి తన జట్టుకు ఆధిక్యాన్ని అందించింది. ఆ తర్వాత పురుషుల సింగిల్స్‌లో బెంగళూరు షట్లర్ అక్సెల్‌సన్...సేన్సాబున్సాక్‌పై, ఇంకో సింగిల్స్‌లో శుభాంకర్...లెవెర్డెజ్‌పై, మిక్స్‌డ్ డబుల్స్‌లో సిక్కిరెడ్డి, రంగ్ 15-14, 15-11 తేడాతో అడ్‌కాక్, సింధుపై నెగ్గినా బెంగళూరుకు ఫలితం లేకపోయింది.

ఆఖరి టెస్టు ఆసీస్‌దే


4-0తో యాషెస్ కైవసం



సిడ్నీ: ఆస్ట్రేలియా లాంఛనం పూర్తి చేసింది. చివరి టెస్ట్‌లో ఇన్నింగ్స్ 123 పరుగులతో ఇంగ్లండ్‌పై ఘన విజయం సాధించింది. తద్వారా ఐదు మ్యాచ్‌ల యాషెస్ సిరీస్‌ను 4-0తో కైవసం చేసుకుంది. ఓవర్‌నైట్ స్కోరు 93/4తో చివరిరోజైన సోమవారం రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ఇంగ్లండ్ 180 పరుగులకు ఆలౌటైంది. కిందటి రోజు క్రీజులో ఉన్న ఇంగ్లండ్ కెప్టెన్ జో రూట్ కడుపునొప్పితో లంచ్ తర్వాత బ్యాటింగ్ చేయలేకపోయాడు. 58 పరుగులకు అతడు రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరగగా..నాలుగో రోజు రూట్‌కు తోడుగా ఉన్న కీపర్ బెయిర్‌స్టో 38 పరుగులకు అవుటయ్యాడు. ఇక ఇంగ్లండ్ వైస్‌కెప్టెన్ ఆండర్సన్‌ను హాజెల్‌వుడ్ పెవిలియన్‌కు చేర్చడంతో కంగారూలు ఆనందోత్సాహాల్లో మునిగిపోయారు. కమిన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా, ఐదు టెస్ట్‌ల్లో 687 పరుగులు చేసిన ఆసీస్ సారథి స్మిత్ మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌గా ఎంపికయ్యారు. మెల్‌బోర్న్‌లో జరిగిన నాలుగో టెస్ట్‌ను ఇంగ్లండ్ డ్రా చేసుకోగా..మిగిలిన నాలిగింటిలో ఆస్ట్రేలియా గెలుపొందింది. అన్ని టెస్ట్‌లూ ఐదు రోజులపాటు కొనసాగడం ఈ సిరీస్ విశేషం.

200% సురక్షిత ఆపరేషన్ విఫలం!

- వాల్వ్ గుండెలోకి జారి మహిళ మృతి
- 43 లక్షలు పిండేసిన ముంబై ఆస్పత్రి
- లక్షన్నర వాల్వ్‌కు 11 లక్షల వసూలు



ముంబై, జనవరి 8: కార్పొరేట్ ఆస్పత్రుల కాసుల వ్యాపారం మరోసారి బట్టబయలైంది. 'మీ భార్యకు మేం చేసే ఆపరేషన్ 200% సురక్షితం. ఆపరేషన్ అయిన తర్వాత ఐదు రోజుల్లో ఇంటికి వెళ్లిపోవచ్చు.' అన్న వైద్యుల హామీలు నీటి మీద రాతలయ్యాయి. ఐదు రోజులు అన్న వైద్యులు రెండు నెలలపాటు రోగిని ఆస్పత్రిలో ఉంచుకుని, రూ.43 లక్షలు వసూలు చేసి చివరికి విగతజీవిని కుటుంబసభ్యులకు అప్పగించారు. ముంబైలో పేరొందిన హిందుజా ఆస్పత్రిలో ఈ ఘటన చోటుచేసుకుంది. థానేకు చెందిన మిదులాల్ బప్నా తన 56 ఏళ్ల భార్య మంజు గుండె ఆపరేషన్ కోసం గత ఏడాది అక్టోబరులో హిందుజా ఆస్పత్రికి వచ్చారు. ఓ ప్రైవేటు సంస్థలో పనిచేస్తున్న బప్నా అప్పులు చేసి మరీ భార్య ఆపరేషన్ కోసం రూ.43 లక్షలు చెల్లించారు. మంజుకు గత ఏడాది అక్టోబరు 25న ట్రాన్స్ కేథటర్ మిట్రల్ వాల్వ్ ఆపరేషన్ చేశారు. అయితే గుండెకు అమర్చిన వాల్వ్ గుండె లోపలికి జారిపోవడంతో ఆపరేషన్ విఫలమై ఆమె కోమాలోకి వెళ్లిపోయారు. 60 రోజులపాటు ఆస్పత్రిలో మృత్యువుతో పోరాడి డిసెంబరు 19న కన్నుమూశారు. మంజు మృతికి వైద్యుల నిర్లక్ష్యమే కారణమని బప్నా కుటుంబ సభ్యులు డిసెంబరు 28న మహారాష్ట్ర మెడికల్ కౌన్సిల్‌కు ఫిర్యాదు చేశారు. మంజుకు పెట్టిన వాల్వ్‌ను విదేశాల నుంచి రూ.1.5 లక్షలకు దిగుమతి చేసుకొని తమ వద్ద రూ.11 లక్షలు వసూలు చేశారని, ఆపరేషన్ కోసం రూ.20 లక్షలు ఖర్చవుతాయని తొలుత చెప్పిన వైద్యులు రూ.43 లక్షలు చార్జి చేశారని బప్నా ఆరోపించారు. కాగా, మంజు ఆపరేషన్ విషయంలో వైద్యుల నిర్లక్ష్యం లేదని ఆస్పత్రి యాజమాన్యం ప్రకటించింది. మంజుకు ఆర్థిక భ్రంశం ఓసారి గుండె ఆపరేషన్ చేశామని, తీవ్ర అనారోగ్యంతో ఉన్నారని, ఆపరేషన్ విజయవంతమైనా 6నెలలకు మించి బతికే పరిస్థితి లేదన్నారు. మంజు కుటుంబ సభ్యులకు ఆస్పత్రి రూ.12.47 లక్షలను తిరిగి ఇచ్చివేయగా, వైద్య బీమా సంస్థ రూ.11 లక్షలు చెల్లించింది.

బహ్రెయిన్ యువరాజుతో రాహుల్‌గాంధీ భేటీ

ఆంధ్రజ్యోతి గల్ఫ్ ప్రతినిధి



కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టాక మొదటి విదేశీ యాత్రలో భాగంగా బహ్రెయిన్ చేరుకున్న రాహుల్ గాంధీ సోమవారం ఆ దేశ యువరాజు షేక్ సల్మాన్ బిన్ హమద్ అల్ ఖలీఫాతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వీరిద్దరూ ద్వైపాక్షిక అంశాలపై చర్చించారు. దాదాపు యాభై దేశాల ఎన్నారైలు పాల్గొనున్న సదస్సుకు హాజరయ్యేందుకు వచ్చిన రాహుల్‌గాంధీని, బహ్రెయిన్ తమ దేశ అతిథిగా గుర్తించి, అధికార లాంఛనాలతో స్వాగతం పలికింది. ఈ సందర్భంగా రాహుల్ తన తాత జవహర్‌లాల్ నెహ్రూ రాసిన 'డిస్కవరీ ఆఫ్ ఇండియా'తో పాటు, పలు పుస్తకాలను బహ్రెయిన్ విదేశాంగ మంత్రి ఖాలెద్‌కు అందజేశారు. ఈ భేటీలో బహ్రెయిన్ ప్రధాని సల్మాన్ బిన్ ఈసా అల్ ఖలీఫా తదితరులున్నారు. రాహుల్ వెంట నిజామాబాద్ మాజీ ఎంపీ మధుయాష్కీ కూడా ఉన్నారు.



చప్పల్ చోర్ పాకిస్థాన్..

- జాదవ్‌కు మద్దతుగా అమెరికాలో ఆందోళన

వాషింగ్టన్, జనవరి 8: చెప్పుల దొంగ పాకిస్థాన్(చప్పల్ చోర్.. పాకిస్థాన్)కు మహిళల ఆత్మగౌరవం పట్ల పట్టింపులేదని భారత్, అఫ్ఘానిస్థాన్, బలూచిస్థాన్‌లకు చెందిన అమెరికన్లు ఆరోపించారు. సోమవారం అమెరికాలోని పాకిస్థాన్ రాయబార కార్యాలయం వద్ద కుల్‌భూషణ్ జాదవ్‌కు మద్దతుగా, ఆయన తల్లి, భార్య పట్ల పాక్ అధికారుల అమర్యాదకు వ్యతిరేకంగా 'చప్పల్ చోర్ పాకిస్థాన్' పేరుతో ఆందోళన చేపట్టారు. పాక్ రాయబార కార్యాలయ అధికారులకు బహూకరించేందుకు చెప్పులు వెంటబెట్టుకొచ్చారు.

క్యాట్‌లో రాణించిన మహిళలు

న్యూఢిల్లీ, జనవరి 8: కామన్ అడ్మిషన్ టెస్ట్ (క్యాట్)- 2017 ఫలితాల్లో మహిళలు రాణించారు. 100 శాతం మార్కులు సాధించిన 20 మందిలో ..గతమెన్నడు లేని విధంగా ఈసారి ఇద్దరు మహిళలు, ముగ్గురు నాన్ ఇంజనీర్లు ఉన్నారు. సోమవారం క్యాట్ ఫలితాలు విడుదలయ్యాయి. ముంబైకి చెందిన టీచర్ పాట్రిక్ డిసౌజా నాలుగోసారి 100% మార్కులు సాధించారు. క్యాట్ రాసే విద్యార్థులకు ఆయన కోచింగ్ ఇస్తుంటారు. ఐఐటీ ఢిల్లీకి చెందిన ఛావి గుప్తా టాపర్లలో ఒకరిగా నిలిచారు. గత ఏడాది టాప్- 20లో అందరూ ఇంజినీర్లే ఉన్నారు.

సాంకేతికతతో సైబర్ నేరాలను అడ్డుకోండి: మోదీ

న్యూఢిల్లీ, జనవరి 8: 'సామాజిక మాధ్యమాలు, సైబర్ నేరాలతో ఎదురవుతున్న సమస్యలపై దృష్టి సారించండి. ఈ తరహా సమస్యలను తొలి ప్రాధాన్యంగా తీసుకోండి. ఆన్‌లైన్‌లో జరిగే చట్టవ్యతిరేక ఆర్థిక లావాదేవీలను తక్షణం నివారించండి' అని ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారు. మూడు రోజులపాటు మధ్యప్రదేశ్‌లోని తెకన్పూర్‌లో జరిగిన డీజీపీలు, ఐజీపీల సదస్సు ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

'ఆధార్' జర్నలిస్టుపై ఎఫ్ఐఆర్ ఉపసంహరించాలి

- పత్రికా సంస్థల ఉద్యోగుల సమాఖ్య డిమాండ్

న్యూఢిల్లీ/హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి), జనవరి 8: ఆధార్ కార్డుల డేటా భద్రతలోని డొల్లతనాన్ని బయటపెట్టిన జర్నలిస్టుపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయడాన్ని పత్రికా ఉద్యోగులు తీవ్రంగా ఖండించారు. ఇది మీడియా స్వేచ్ఛపై దాడేనని పత్రికలు, వార్తాసంస్థల ఉద్యోగుల సంఘాల సమాఖ్య సోమవారం ధ్వజమెత్తింది. ఈ ఎఫ్ఐఆర్‌ను తక్షణమే ఉపసంహరించాలని డిమాండ్ చేసింది. అయితే, మీడియా, పత్రికా స్వేచ్ఛకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి రవిశంకర్ ప్రసాద్ తెలిపారు.

సినిమా హాళ్లలో జాతీయగీతం అనవసరం

- సుప్రీంలో కేంద్రం అఫిడవిట్

న్యూఢిల్లీ, జనవరి 8: సినిమా హాళ్లలో ఆట మొదలవడానికి ముందు జాతీయ గీతాలాపన అనవసరమని తాము భావిస్తున్నట్లు కేంద్రం సుప్రీం కోర్టుకు తెలియపర్చింది. ఈ మేరకు సోమవారం నాడు ఓ అఫిడవిట్ సమర్పించింది. జాతీయ గీతాన్ని ఎప్పుడు, ఎలాంటి సందర్భాల్లో ఆలపించాలి, దాని ఔన్నత్యాన్ని కాపాడగలిగే వేదికలేంటేంటి, ఎక్కడ ఉండకూడదు.. మొదలైన అంశాలపై అధ్యయనానికి ఓ అంతర-మంత్రిత్వ శాఖ బృందాన్ని ఏర్పాటుచేశామని, ఆరు నెలల్లో ఆ కమిటీ నివేదిక ఇస్తుందని, అప్పటి దాకా - నవంబరు 16, 2016న ఇచ్చిన తీర్పు ముందునాటి స్థితిని యథాతథంగా పునరుద్ధరించాలని, ఆ ఆదేశాలను పునఃపరిశీలించాలని అభ్యర్థించింది.

నేడు ఢిల్లీకి గవర్నర్ నరసింహన్

న్యూఢిల్లీ, హైదరాబాద్, జనవరి 8(ఆంధ్రజ్యోతి): రెండు రోజుల పర్యటన నిమిత్తం తెలుగు రాష్ట్రాల గవర్నర్ నరసింహన్ సోమవారం సాయంత్రం ఢిల్లీ చేరుకున్నారు. మంగళవారం రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆధ్వర్యంలో జరిగే న్యూ ఇండియా-2022 గవర్నర్ల సదస్సులో ఆయన పాల్గొననున్నారు. ఉదయం తొలుత రాష్ట్రపతిని కలిసి 'సర్వ శ్రేష్ఠ భారత్' అంశంపై నివేదిక అందించనున్నారు. నవభారతాన్ని సృష్టించడానికి, పరిపాలనలో సంస్కరణలకు వీలుగా రాష్ట్రాల్లో ఎలాంటి చర్యలు తీసుకోవాలనే విషయంలో సిఫారసుల కోసం గవర్నర్ నరసింహన్ చైర్మన్‌గా, ఐదు రాష్ట్రాల గవర్నర్లు సభ్యులుగా కమిటీ వేసిన విషయం తెలిసిందే.

'బీజేపీ'ని కూలదోయడమే కర్తవ్యం

- సీపీఐ జాతీయ సమితి సమావేశాల్లో సురవరం

అమరావతి, జనవరి 8(ఆంధ్రజ్యోతి): కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీని అధికారం నుంచి తప్పించడమే తక్షణ రాజకీయ కర్తవ్యమని సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకరరెడ్డి చెప్పారు. విజయవాడలోని దాసరిభవన్‌లో సీపీఐ జాతీయ సమితి సమావేశాలను పురస్కరించుకుని ఆయన ప్రారంభోపన్యాసం చేశారు. దేశంలో హిందుత్వశక్తుల దాడులపై పోరాటాలు చేయడం చాలా అవసరమని, దేశంలో ప్రజాస్వామ్యం, లౌకిక వాదాన్ని కాపాడాలనుకునే రాజకీయ, రాజకీయేతర శక్తులతో కలిసి విశాల ఐక్య వేదికను ఏర్పాటు చేయాలని కోరారు.

కర్ణాటకలో ఐదుగురు సజీవదహనం

బెంగళూరు, జనవరి 8(ఆంధ్రజ్యోతి): కర్ణాటకలో ఘోర విషాదం చోటు చేసుకుంది. బెంగళూరులోని ఓ బార్ అండ్ రెస్టారెంటులో సోమవారం తెల్లవారుజామున జరిగిన అగ్నిప్రమాదంలో ఐదుగురు యువకులు మృతి చెందారు. పోలీసుల కథనం ప్రకారం 2:30 గంటల సమయంలో కలాసిపాళ్యలోని ఓ కుల సంఘం భవనంలో మొదటి అంతస్తులో నిర్వహిస్తున్న కైలాశ్ బార్‌లో విద్యుత్ షార్క్ సర్క్యూట్ జరిగి నిప్పులు చెలరేగాయి. నిమిషాల వ్యవధిలోనే మొత్తం భవనానికీ మంటలు విస్తరించాయి. ఈ రెస్టారెంటులో నిద్రిస్తున్న ఐదుగురు కూలీలు అప్పటికే ప్రాణాలు కోల్పోయారు.

బతికుండగానే మార్చురీకి..

బెంగళూరు, జనవరి 8 (ఆంధ్రజ్యోతి): ప్రాణాలతో ఉండగానే ఓ యువకుడిని దాదాపు 7 గంటలపాటు మార్చురీలో పడేసిన దారుణ సంఘటన కర్ణాటక హుబ్బళ్లి కిమ్స్ ఆసుపత్రిలో చేటుచేసుకుంది. తర్వాత వేరే ఆస్పత్రికి తరలించిన కొద్దిసేపటికే అతడు కన్నుమూశాడు. స్థానికంగా ఈ ఘటన తీవ్ర కలకలం రేపింది. హుబ్బళ్లి పట్టణానికి చెందిన ప్రవీణ్ (23) బంకాపుర వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా కిమ్స్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అపస్మారక స్థితికి చేరుకున్న ప్రవీణ్ మృతి చెందాడని వైద్యులు భావించి మార్చురీకి తరలించారు. సోమవారం తెల్లవారుజామున ప్రవీణ్ మృతదేహాన్ని తీసుకెళ్లేందుకు వచ్చిన కుటుంబ సభ్యులు అతడు ఇంకా కొన ఊపిరితో ఉండడాన్ని గమనించి లబోదిబోమన్నారు. వైద్యుల నిర్లక్ష్యాన్ని తిట్టిపోస్తూ ప్రవీణ్‌ను మరో ఆసుపత్రికి తీసుకెళ్లారు. అయితే కొద్ది సేపటికి ప్రవీణ్ కన్నుమూశాడు.

'గే' సెక్షన్‌పై పునరాలోచన



377 ను విస్తృత ధర్మాసనానికి పంపిన సుప్రీంకోర్టు

హోమోలకు కూడా సమానత్వపు హక్కుంది.. వారు భయంతో జీవించరాదన్న సీజే

న్యూఢిల్లీ, జనవరి 8: స్వలింగ సంపర్కం నేరమని స్పష్టం చేస్తున్న- రాజ్యాంగంలోని సెక్షన్ 377పై వెలువరించిన తీర్పును పునఃపరిశీలించడానికి సుప్రీంకోర్టు అంగీకరించింది. ఈ సెక్షన్ రాజ్యాంగబద్ధమైనదేనని, ఇందులో లోపాలు ఏవీ లేవని 2013లో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఆ తీర్పును మళ్ళీ పరిశీలించేందుకు అంగీకరిస్తూ- దీనిని సోమవారం నాడు విస్తృత ధర్మాసనానికి నివేదించింది ఛీఫ్ జస్టిస్ దీపక్ మిశ్రా, జస్టిస్ ఏఎం ఖాన్విల్కర్, జస్టిస్ డీవై చంద్రచూడ్‌లతో కూడిన బెంచ్.

సెక్షన్ 377 చెప్పేదేంటి?

ప్రకృతి విరుద్ధంగా జరిగే లైంగిక సంపర్కం నేరం. స్వచ్ఛందంగా ఏ వ్యక్తి అయినా -ప్రకృతి నియమాలకు విరుద్ధంగా- లైంగిక చర్యల్లో పాల్గొంటే ఆ వ్యక్తి శిక్షార్హుడు.. జీవితఖైదుగానీ, పదేళ్ళ శిక్ష దాకా ఎంతైనా విధించవచ్చు.. జరిమానా కూడా విధించవచ్చు. మగవాళ్ళు మగవారితో లేదా మహిళలు మహిళలతో శృంగారంలో పాల్గొనడం అనైతిక చర్య

కోర్టు కేసులు

ఈ సెక్షన్ తమ హక్కులకు భంగం కలిగించేదని, గే సెక్స్ అనేది ప్రస్తుత సమాజంలో ఒక భాగమని, చాలా దేశాల్లో దీన్ని అంగీకరించారని పేర్కొంటూ ఢిల్లీకి చెందిన నాజ్ ఫౌండేషన్ అనే ప్రభుత్వేతర సంస్థ 2008లో ఢిల్లీ హైకోర్టులో ఓ ప్రజాహిత దావా వేసింది. సెక్షన్ 377- రాజ్యాంగంలోని ప్రాథమిక కాలరాస్తోందని పేర్కొంది. ఈ వాదనతో ఏకీభవించిన హైకోర్టు ఆ సెక్షన్ కొట్టేస్తూ సంచలనాత్మక తీర్పు ఇచ్చింది. "ఆర్టికల్ 21 (జీవన హక్కు, స్వేచ్ఛ హక్కు), ఆర్టికల్ 14 (సమానత్వపు హక్కు), ఆర్టికల్ 15(కుల, మత, జాతి ప్రాతిపదికన వివక్షను నిరోధించే హక్కు) లను కాలరాసే సెక్షన్ 377కు ప్రస్తుత ఆధునిక జీవనంలో చోటు లేదని జస్టిస్ ఏపీ షా, జస్టిస్ ఎస్ మురళీధర్‌లతోకూడిన డివిజన్ బెంచ్ తన 105-పేజీల తీర్పులో పేర్కొంది. ఈ సెక్షన్ మనిషి వ్యాన మర్యాదలకి, పరువుకి, గౌరవానికి భంగం కలిగిస్తోందని అభిప్రాయపడింది. తర్వాత ఈ కేసు సుప్రీంకోర్టుకు వెళ్ళింది. హైకోర్టు తీర్పు న్యాయపరంగా చెల్లదని, సమాజంలో అతి తక్కువ సంఖ్యలో ఉన్న ఓ సమూహాన్ని (గే లు) దృష్టిలో ఉంచుకుని ఈ తీర్పు ఇచ్చారని, నిజానికి గడచిన 150ఏళ్లలో ఈ సెక్షన్ కింద శిక్ష పడిన వారి సంఖ్య 200 కూడా లేదని పేర్కొంటూ- జస్టిస్ జీఎస్ సింఘ్వి, జస్టిస్ ఎంఎస్ ముఖోపాధ్యాయలతో కూడిన బెంచ్ ఆ తీర్పును కొట్టేసింది.

గోప్యత హక్కు తీర్పుతో మళ్ళీ ఆశలు

సుప్రీంకోర్టు తీర్పుతో వేలమంది స్వలింగ సంపర్కుల ఆశలు ఆవిరైపోయాయి. అయితే నిరుడు ఆగస్టులో సుప్రీంకోర్టు ఇచ్చిన ఇంకొక చరిత్రాత్మక తీర్పు - ఈ ఎల్‌జిబిటి (లెస్బియన్, గే, బయోసెక్సువల్, ట్రాన్స్‌జెండర్) వర్గానికి చెందిన వారికి ఓ వరంలా మారింది. అది గోప్యత పరిరక్షణ హక్కు. ఇది కూడా ప్రాథమిక హక్కుల్లో ఒకటని, ఈ గోప్యత కిందకు వచ్చే అంశాల్లో వ్యక్తిగత సాన్నిహిత్యం, లైంగిక చర్యలు కూడా ఉంటాయని పేర్కొంది. "ఒక మనిషి లైంగిక చర్య ఆధారంగా అతని లేక ఆమె పట్ల వివక్ష ప్రదర్శించడం నేరం. సమాజంలోని ప్రతీ వ్యక్తి తాలూకు లైంగిక ఇష్టాయిష్టాలను పరిరక్షించడం, వాటిని సమానంగా చూడడం సమానత్వపు హక్కులో ఓ భాగం.. ప్రాథమిక హక్కులైన 14, 15, 21 అధికరణాలు ఇదే విషయాన్ని విశదం చేస్తున్నాయి" అని గోప్యత పరిరక్షణ తీర్పులో సుప్రీంకోర్టు వివరించింది. ఈ వివరణ హోమోసెక్సువాలిటీ అనుకూల వాదనలకు బలాన్నిచ్చాయి. "వీటన్నింటినీ కలిపి పరిశీలించాల్సి ఉంది. సమాజంలో తమకు నచ్చినట్లు ఉండాలనుకునే ఓ వర్గ ప్రజలు నిరంతరం భయంతో జీవితం కొనసాగించకూడదు. ఛాయిస్ అనేది చట్టానికి అతీతంగా ఉండరాదు. రాజ్యాంగంలోని 21వ అధికరణంలో పేర్కొన్న హక్కులను దెబ్బతీసేట్లుగా ఏదీ ఉండరాదు.. అంచేత ఆర్టికల్ 377ను మరోసారి పరిశీలించాలి" అని దీపక్ మిశ్రా సారథ్యంలోని బెంచ్ అభిప్రాయపడింది.

> **26 దేశాల్లో గే సెక్స్‌కు గేట్లు ఓపెన్**
>
> అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ న్యూజిలాండ్, ఆస్ట్రేలియా సహా 26 దేశాలు గే సెక్స్‌ను సమ్మతిస్తూ చట్టాలు చేశాయి. ఇస్లామిక్ దేశాలేవీ చేయలేదు. చైనాలో స్వలింగసంపర్కం నేరం కాదు, కానీ స్వలింగ సంపర్కుల పెళ్ళికి మాత్రం అక్కడ చట్టబద్ధత లేదు. దాన్ని కమ్యూనిస్టు ప్రభుత్వాలు సమర్థించడం లేదు.



న్యాయనిపుణుల హర్షం

విస్తృత ధర్మాసనానికి నివేదించాలన్న నిర్ణయాన్ని అనేకమంది న్యాయనిపుణులు స్వాగతించారు. రాజీవ్ ధావన్, కొలిన్ గోన్సాల్వెస్, ఆనంద్ గ్రోవర్, దుష్యంత్ దవే, కామినీ జైస్వాల్ లాంటి ప్రముఖులు దీనిపై హర్షం ప్రకటిస్తూ సామాజిక, న్యాయపరమైన అంశాలు ఇందులో ఇమిడిఉన్నాయి కాబట్టి దీనిని విస్తృత కోణంలో చూడాలని వారు అభిప్రాయపడ్డారు. సెక్షన్ 377 అనేది రాజ్యాంగవిరుద్ధమని, ఎవరైనా ఇదే మాట అంటారని, దీన్ని తిరిగితోడాల్సిన అవసరముందని దుష్యంత దవే అన్నారు. అయితే బీజేపీ నేత, న్యాయనిపుణుడు సుబ్రమణ్య స్వామి మాత్రం సెక్షన్ 377 కొనసాగాల్సిందేనని వాదిస్తున్నారు.

గాంధీజీ హంతకుడు గాడ్సేయే..

- అజ్ఞాతవ్యక్తి కాల్పులు జరిపాడన్నది వట్టిమాట
- విదేశీ హస్తం లేదు: సుప్రీంకు న్యాయసహాయకుడి నివేదిక





న్యూఢిల్లీ, జనవరి 8: నాథూరామ్ గాడ్సేయే మహాత్మాగాంధీని హత్య చేశాడని, గుర్తుతెలీని వేరే వ్యక్తి ఎవరూ కాల్పులు జరపలేదని అంచేత నాటి ఈ హత్యకేసును మళ్ళీ దర్యాప్తు చేయాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు నియమించిన అమికస్ క్యూరీ (న్యాయ సహాయకుడు), సీనియర్ న్యాయవాది అమరేంద్ర శరణ్ తెలియపర్చారు. ఈ మేరకు ఆయన ఓ నివేదికను సోమవారం నాడు జస్టిస్ ఎస్ ఏ బాబ్డే సారథ్యంలోని బెంచ్‌కు సమర్పించారు. గాంధీ హత్యలో విదేశీహస్తం ఉందన్న ఆరోపణలకు ఆధారాల్లేవని ఆయన అందులో పేర్కొన్నారు. 1948 జనవరి 30న అంటే 70 ఏళ్ళ కిందట మహాత్ముడి హత్య జరిగింది. గాంధీ హత్యలో ఓ గుర్తుతెలీని నాలుగోవ్యక్తి హస్తముందని, మహాత్ముడి శరీరంలోకి దూసుకెళ్ళినవి మూడే బుల్లెట్లని గతంలోని దర్యాప్తు నివేదికలు చెప్పినా- వేరొక వ్యక్తి నాలుగో బులెట్ పేల్చాడని, అది గాంధీకి తగిలిందని- అంచేత- కేసు దర్యాప్తును రీఓపెన్ చేయాలని కోరుతూ ముంబైకి చెందిన అభినవ్ భారత్ అనేసంస్థ కన్వీనర్ పంకజ్ ఫాడ్నిస్ ఓ కేసు వేశారు. దీంతో గాంధీ హత్యకు సంబంధించిన దాదాపు 4000 పేజీల దర్యాప్తు నివేదికలను పరిశీలించి- ఆనాటి ఘటనలకు సంబంధించిన ఇతర ఆధారాలను పరిశీలించి నివేదిక ఇవ్వాల్సిందిగా అమరేంద్ర శరణ్‌ను సుప్రీంకోర్టు కోరింది. సంచిత్ గురు, సమర్థ్ ఖన్నా అనే మరో ఇద్దరు లాయర్లు శరణ్‌కు తోడ్పడ్డారు. వీరు అన్నీ శోధించి- గాంధీ హత్యలో విదేశీయుల పాత్ర లేదని నిర్ద్వంద్వంగా తేల్చారు. 1969లో నియమించిన జీవన్‌లాల్ కపూర్ కమిషన్ నివేదికను కూడా ఈ బృందం పరిశీలించింది. గాంధీ హత్య కేసుకు సంబంధించి మొత్తం 12 మందిపై ఛార్జ్‌షీట్ దాఖలైంది. ఇందులో ఒకరు అప్రూవర్‌గా మారారు. ఐదుగురికి జీవితఖైదు విధించారు. ముగ్గురు తప్పించుకొని పోయారు. ఇద్దరు వ్యక్తులు- నాథూరామ్ గాడ్సే, నారాయణ్ దత్తాత్రేయ ఆప్టేలకు మరణశిక్ష విధించి 1949 నవంబరు 15న అంబాలా జైలులో ఉరితీశారు. న్యూఢిల్లీలోని బిర్లా హౌస్‌లో సాయంత్రం వేళ ప్రార్థనకు వస్తున్న గాంధీజీ ఛాతీపై ముమ్మారు పిస్టల్‌తో కాల్చినది గాడ్సేయేనని పలు విచారణల్లో తేలింది, గాడ్సే కూడా నేరం అంగీకరించారు. దేశ విభజనలో ముస్లింల రాజకీయ డిమాండ్లకు గాంధీజీ తలొగ్గారని, ఇందుకు ఆయన మూల్యం చెల్లించారని విచారణ సమయంలో గాడ్సే అన్నట్లు తేలింది. గాడ్సేతో పాటు నారాయణ్ ఆప్టే, మరో ఆరు గురు కుట్రదారులు కూడా ఆ సాయంత్రం బిర్లా హౌస్‌కు వచ్చారు. అని సుప్రీంకోర్టు నియమించిన అమికస్ క్యూరీ తెలిపింది.



ఇదిగో 3 లక్షలు

- ఓ నెలపాటు మా మందులే రాయండి!
- ముందే డబ్బులిచ్చే స్థాయికి ఫార్మా కంపెనీలు

గుంటూరు (సంగడిగుంట), జనవరి 8: ఫార్మా కంపెనీలు వైద్యులకు అనేక రకాల ఆఫర్లు ఇవ్వడం, మందులు రాశాక కమీషన్లు ఇవ్వడం, గిఫ్టులు, ఖరీదైన కార్లు కొనివ్వడం.. వాటికి ఇన్‌స్టాల్‌మెంట్లు కట్టడం, విదేశీ పర్యటనలకు తీసుకెళ్లడం తరచూ వింటూనే ఉంటాం. ఈ పోటీ మార్కెట్‌లో నెగ్గుకురావాలంటే ఇంకా ఏదో చేయాలనుకుందో ఏమో ఓ ఫార్మా కంపెనీ.. గుంటూరు నాజ్ సెంటర్ సమీపంలోని ఓ ఆసుపత్రికి చెందిన డయాబెటాలజిస్టుకి ముందుగానే రూ. 3 లక్షలిచ్చి, ఓ నెల తమ కంపెనీ మందులే రాయాలంటూ షరతు విధించడం విస్మయానికి గురిచేసింది. సోమవారం ఉదయం నేరుగా వైద్యుని ఇంటికే వెళ్లిన ఆ సంస్థ ప్రతినిధి ముందుగానే చెక్ అందించారనే వార్త మధ్యాహ్నానికే అందరికీ చేరడంతో ఫార్మా కంపెనీ ప్రతినిధుల్లో పెద్ద చర్చనీయాంశమైంది. ఇలాగైతే తమ కంపెనీలకు మార్కెటింగ్ చేయలేమని, తాము కూడా ముందుగానే డబ్బులు చెల్లిస్తే తప్ప డాక్టర్ల వద్ద ఆర్డర్లు తీసుకోలేమని కొందరు వాపోతున్నారు. ఈ అవలక్షణం అన్ని కంపెనీలకూ పాకితే ఫార్మా కంపెనీలు నష్టపోవడమే కాకుండా రోగులపై కూడా అధిక భారం పడుతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

ఈపీఎస్ పెన్షన్ రూ.7500?

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యోగులకు కేవలం వెయ్యి రూపాయల పెన్షన్ వస్తోంది. ఈపీఎస్-95 పథకాన్ని ఈపీఎఫ్‌వో సంస్థ నిర్వహిస్తోంది. పెన్షన్ రాని అన్ని వర్గాల ఉద్యోగుల పీఎఫ్ నుంచి నిర్ణీత మొత్తాన్ని ఈపీఎస్-95కు మళ్లిస్తూ 1995లో పీవీ నరసింహారావు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అప్పటి కార్మిక మంత్రి వెంకటస్వామి ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. అప్పట్లో బ్రహ్మాండంగా అనిపించినా, 22 ఏళ్లుగా పెన్షన్ మొత్తాన్ని పెంచకపోవడంతో ప్రస్తుతం పెన్షన్‌గా అందుతున్న రూ.వెయ్యి హాస్యాస్పదంగా మారింది. నగరాలకు వలసవచ్చి జీవితకాలం పరిశ్రమల్లో శ్రమించిన వారికి అందుతున్న పెన్షన్ మొత్తం ఊళ్లో ఉంటున్న తోటి మిత్రుల వృద్ధాప్య పెన్షన్‌తో సమానంగా ఉంటోంది. అసలు ఈపీఎస్ చందా ఎందుకు కట్టించుకున్నట్లు? అనే ప్రశ్న ప్రతి ఒక్కరి మదిలో తలెత్తుతోంది. ఈ నేపథ్యంలోనే ప్రైవేటు రిటైర్డ్ ఉద్యోగులు సంఘర్షణ సమితిగా ఏర్పడి ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచుతున్నారు. గత డిసెంబరు 6న సమితి ప్రతినిధులు కార్మిక మంత్రితో సమావేశమయ్యారు. ఆయన రూ.7500 పెన్షన్ అంశాన్ని ప్రధాని, ఆర్థిక మంత్రి దగ్గరకు తీసుకెళ్తానని హామీ ఇచ్చారని సమితి ప్రతినిధులు తెలిపారు. ఈపీఎస్-95 పథకం కింద 60 లక్షల మంది పెన్షనర్లు ఉన్నారని వెల్లడించారు. వారందరికీ రూ.7500 చొప్పున పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. తక్షణ ఉపశమనంగా 5000 ఇవ్వాలని కోరారు. జనవరి 5న కార్మిక శాఖ స్థాయీ సంఘం సమావేశంలో కూడా ఇదే అంశాన్ని ప్రధానంగా చర్చించినట్లు వెల్లడించారు. 60 లక్షల మంది పెన్షనర్లలో 40 లక్షల మందికి రూ.1500 లోపే పెన్షన్ వస్తోందని తెలిపారు. ప్రభుత్వం దగ్గర ఈ పెన్షనర్లు జీవితకాలం నెల వాయిదాల రూపంలో చెల్లించిన మూడు లక్షల కోట్లు మూలుగుతున్నాయని వివరించారు.

Printed and Published by Koganti Venkata Seshagiri Rao on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and Published at Aamoda Press, Andhra Jyothi Buildings, Survey No: 70/1 & 2, Vedurupavuluru Village, Mustabad Gramapanchayathi, Gannavaram Mandal, Krishna District, PIN : 521 107
Editor : K. Srinivas, RNI No:3470/1960, Managing Director : Vemuri Radha Krishna, Founder : K.L.N. Prasad.